# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

Fourth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 20th August, 1969.

The House met at Half Past Eight of the Clock.

*( Mr. Speaker in the Chair )*

## ORAL ANSWERS TO QUESTIONS

### WIDENING OF NATIONAL HIGHWAY AT PALAMANER

93—

* 359 (1312) Q.—Sri T. C. Rajan (Palamaner) :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government propose to widen the National Highway road near the Zilla Parishad House and taluq sub-jail at Palamaner, Chittoor district, as the road is very narrow at the above places and causing hindrance to the traffic ; and

(b) if so, the steps proposed to be taken in this regard ?

(The Minister for Irrigation deputised by the Deputy Chief Minister answered the question)

Sri S. Sidda Reddy (a) No. Sir. The road has a carriageway of 22' width which is as per National Highway standards.

(b) Does not arise.

శ్రీ టి. సి. రాజన్ :—ఈ రోడ్డు మంత్రిగారు చూసే వుంటారనుకుంటాను. ఒక ప్రక్కన రెవిన్యూబోర్డు తాలూకా ఆఫీసు రెండవప్రక్కన టి. బి. మధ్య యిది చాల యిరుగ్గావున్నది. అందువలన యాక్సిడెంట్సు ఎక్కువగా జరుగుతున్నవి, ఇదివరకు శాసనసభా వేదికపై యీ విషయాన్ని తీసుకురావడం, శాసనసభలో దానిని వెడల్పు చేస్తామని ఒప్పుకోవడం జరిగింది. ఇప్పుడు 'లేదు' అంటున్నారు మంత్రిగారు, మంత్రిగారు అక్కడ వ్రాసివున్న సమాధానాన్ని చదవడంకంటే, స్వయంగా పరిశీలించడం మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. సిద్దారెడ్డి :—ఇదివరకు ఏదయినా వ్రాసివుంటే. దానిని గౌరవసభ్యులు నాకు వ్రాసి యిస్తే పరిశీలన చేయిస్తాను.

STEEL WIRE FOR MANJIRA WATER SUPPLY SCHEME

94 -

* 256 (6719) Q.—Sri R. Mahananda (Darsi).— Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that 13 tender offers are received in November, 1960 for the supply of 762 tons of high tensile steel wire for Manjira Water Supply Scheme ;

(b) whether they have been finalised or rejected ;

(c) whether the Chief Engineer (Buildings) on 6-1-1962 requested the Director, Central Stores Purchase Department to accept the offer of a Calcutta Company for the supply of the above said wire at Rs 1,401.30 per ton ,

(d) whether the Director accepted this offer, or did he accept the offer of the Bombay Company, at Rs. 1,710 per ton ;

(e) if so, the reasons therefore ; and

(f) whether the Bombay Co· fully supplied the required material and if not, the reasons therefor ?

Sri S. Sidda Reddy :—(a) Yes, Sir.

(b) Rejected·

(c) Yes, Sir.

(d) The Director accepted the offer of the Bombay company at Rs. 1,710 per ton:

(e) The Calcutta Company withdrew its offer even before it was accepted.

(f) No, Sir. The offer of the Bombay Company was also cancelled after issuing a notice as the samples sent by the Company were not according to the specification.

శ్రీ ఆర్. మహానంద :—లోయెస్టు టెండర్ గాకుండా, దానిపైపు వున్న రు. 1,710 పర్ టన్, బొంబాయి కంపెనీది యాక్సెప్టు చేశామన్నారు. మొదట, తరువాత దానిని రద్దు చేశామన్నారు. దానికి కారణమేమిటి? మొట్ట మొదటనే ఆ స్పెసిఫికేషన్ను తెప్పించి చూడలేదా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—అది క్వాలిటీని బట్టి వుంటుంది. ఆ ప్రకారంగా పరిశీలించి చివరకు దానిని కూడా ఒప్పుకొనలేదు

RASTRA RYTU SANGHAM

95—

* 965 (6532-T) Q·—Sarvasri P· Subbaiah (Yerragondipalem) and G. Sivaiah (Puttur) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Rastra Rytu Sangham served a notice of Satyagraha on the Government on 1-6-1968 :

(b) what are the demands set forth in the memorandum ; and

(c) what is the immediate action taken thereon ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) : (a) The Rastra Rytu Sangam presented to the Government a memorandum containing a list of demands·

(b) A statement showing the main demands set forhth in the memorandum is placed on the Table of the House.

(c) The various demands put forth were discussed on 20-6-68 with the Members of the Action Committee along with some other Members of this House. In view of these discussions, the Kisan Satygraha was suspended.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[VIDE ANSWER TO CLAUSE (b) OF L. A. Q. No. 6538-T(STARRED) 1*95]

Demands setforth in the memorandum of the Rastra Rytu Sangam.

(1) Land Revenue collections should proceed by serving form No. 1 and 6 to all pattadars as was clearly provided in the land revenue enhancement Act, 1967 and the rules issued under it.

(2) Under whatever name a particular irrigation source was recorded in the Settlement or Sethwa and wherever the peasants have to offer manual labour to get water to the fields all such sources should be brought under the purview of section (4) of the Act and only dry assessment should be collected on lands irrigated under such sources.

(3) All the irrigation sources in Telangana except the recently constructed projects should be treated as precarious sources and 25% reduction in land revenue and enhanced rates should be given to them under section 15 of the Act;

(4) Only ryotwari rates obtaining in the adjoining villages should be taken as basis for enhancing the land revenue as per 1967 Act in all these ex-Jagir, paiga, maktha, Sarfekhas, Zamindari etc., villages where survey settlements were not completed and new ryotwari rates have not come into operation:

(5) Splitting of joint pattas should be expedited and necessary staff should be appointed. Meanwhile separate revenue accounts should be prepared with respect to all Hissadars of Joint pattas if Hissadars file a joint statement before the Tahsildar for the purpose and that the concession in dry assessment for all those who pay Rs. 10 and less should be extended to all share holders of the joint pattas;

(6) Distribution of waste land should be completed by 1968 year and necessary staff should be appointed for this purpose;

(7) That in case assessment rates under the present Act exceed rates levied under 1962 Act such enhancement should be reduced and enforced for 1967 and subsequent years also.

(8) Muttadari, Malgujari etc., feudal systems, should be immediately abolished, in the agency area. Survey and Settlement operation should be completed within a short time. All those lands illegally grabbed by the usurious money lenders in violation of 1917 regulations, should be restored to the Girijans.

(9) No betterment levy should be collected under those irrigation schemes, taken up in the famine striken areas of the State. Betterment levy collection should be cancelled under the K. C. Canal. The ayacut under the K. C. Canal should be immediately relocalised so as to remove the existing defects and irregularities.

(10) A development Board for Rayalaseema area should be constituted and necessary funds should be placed at the disposal of this Board. A comprehensive scheme for the eradication of famine in this area should be prepared and implemented.

(11) Government should take immediate steps to see that STC buys all the accumulated stocks of country tobacco, low grade virgine, Chillies, groundnuts etc., at remunerative prices.

శ్రీ పి. సుబ్బయ్య :—ఈ మెమొరాండంలో డిమాండు నెం. 9 ను గమనించండి. బెటర్ మెంటు లెవీ అండర్ కె. సి. కెనాల్ కు సంబంధించిన విషయమది. దానినిగూర్చి ప్రభుత్వం ఏమి ఆలోచించినది ? మంత్రిగారిని యీ డిమాండుకు సంబంధించి ఏమి చర్య యింతవరకూ తీసుకున్నారో తెలుపవలసినదిగా కోరుతున్నాను. ఇది చాలా కరువు ప్రాంతం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది కె. సి. కెనాల్ కు సంబంధించినది. అక్కడ నీళు తప్పకుండావుంటాయి. కరువుప్రాంతం అయితేను, వర్షం లేక, యితర్రా పంటలు దెబ్బతింటేనూ ఆ విషయాలు ఆలోచనలో వుంటాయి. కాని కె సి. కెనాల్ లో నీళ్ళు వుంటాయి ఎక్కడయినా పూర్తి నష్టం వచ్చినదంటే అది తప్పకుండా యోచనచేయవలసిన విషయం అవుతుంది. అందువలన, ఆ డిమాండు మరొకసారి యోచన చేస్తాం.

శ్రీ ఆర్. మహానంద :—డిమాండు నం. 5 లో యీ జాయింట్ పట్టాస్ కు సంబంధించి, పదిరూపాయిలు లోపల శిస్తుకట్టేవారికి మినహాయించే విషయం వుంది. దీనిలో ముఖ్యంగా దృష్టిలోకి తీసుకోవలసినదేమంటే జాయింటు పట్టాస్ లో అయిదారుగురు వుంటారు. అంతకంటే ఎక్కువమంది కూడా వుంటువుంటారు. వారు వివిధ ప్రాంతాలలో వుంటారు. వారందరూ కలిసి తహాసిల్దారుకు ఒప్పుదల స్టేట్ మెంటు వ్రాసియిస్తేనేగాని ఆ పదిరూపాయిల మినహాయింపు వారు పొందడానికి వీలులేదనే ప్రతిబంధకం వున్నది. దీనిని గురించి ఎన్నోసార్లు మనవిజేశాము. అలాగాకుండా, ఒప్పుదలలు అన్నీ కూడా కరణం వ్రాసి పంపిస్తేనే ఎట్ ది విలేజ్ లెవెల్ అది తహాసిల్దారు విధిగా పది రూపాయిలు మినహాయించడానికి ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇదిచాలా ముఖ్యమైన సూచన. ఈ రెవిన్యూ కన్సల్ టేటివ్ కమిటీని త్వరలోనే పిలుస్తున్నాం. ఇంకా, సభ్యులు, సూచనలు, యివ్వగలిగినవారు. Let it not be felt that only those members who meet for discussion. Others also may come and give me all their considered suggestions

శ్రీ సి. వి. కె రావు (కాకినాడ) :—others అంటే కాంగ్రెసు వారనా? ఈ మెమొరాండం, యింకా....ఎక్కువ పేచీలకు ఎందరను ఆహ్వానిస్తారు? డిమాండు నెం. 6 లో డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వేస్ట్ లాండ్స్ షుడ్ బి కంప్లీటెడ్ బై 1968 అని వున్నది. దీనికి సంబంధించి హౌస్ లో కూడా ప్రామిస్ చేశారు— గత రెవిన్యూమంత్రిగారు. అది ఏ దశలో వుందో చెప్పగలరా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఆ మంత్రిగారు ప్రామిస్ చేశారు, యీ మంత్రిగారు ఏమి చెయ్యాలో పరిశీలన చెయ్యాలి. అదర్స్ అంటే కాంగ్రెసు మెంబర్స్ అని కాదు.

శ్రీ టి. పాపారావు (నగరికటకం):—బెటర్ మెంటు లెవీఅనేది ప్రాజెక్టు ఏరియాస్ లో రెండేసిసార్లు వేస్తున్నారు. ఒకసారి పదున్నర, మరొకసారి పదున్నరచొప్పున వేశారు. అదిగాక, 70 రూపాయలనుండి 100 రూపాయల

వరకూకూడా వేస్తున్నారు. ఈ విధంగా ఒక భూమిపై రెండుసార్లు బెటర్ మెంటు టాక్సు వెయ్యడానికి అవకాశం వుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—నాకు స్పెసిఫిక్ గా ఆ కేసేమిటో చెబితే నేను పరిశీలన చేయిస్తాను.

Sri G. Siviah:—There is a demand No.5 to arrange splittingup of pattas and meanwhile to make temporary arrangement for separate accounts. Does the Government feel it as urgent and what steps will be taken;

Sri P. Thimma Reddy:—I cannot straightaway give full details of some of those things. On the discussion and decisions arrived at necessary instructions seem to have been given To what extent they have made progress I think within about 10 days, I will call for the meeting and then you can give all your suggestions there.

డాక్టర్ టి.యస్. మూర్తి:—ఇప్పుడే రెవిన్యూమంత్రిగారు సెలవిచ్చారు ఆ మంత్రిగారు ప్రామిస్ చేశారు; నేను ఆలోచించాలి అని, అంటే, ఒక మినిస్టర్ గారు ప్రామిస్ చేసిన దానిని అమల్లో పెట్టవలసిన బాధ్యత యింకొక మినిస్టర్ పై లేదా? కంటిన్యూటీ ఆఫ్ పాలసీ ఏమీ లేదా? లేక, ఎవరి యిష్టం వచ్చినట్లు వారు ప్రామిసెస్ చేసుకుంటూ వెళ్లడమేనా? All the irrigation sources in Telangana except the recently constructed projects should be treated as precarious sources and 25% reduction in land revenue .. అని దీనిలో వ్రాశారు. అది చాలా అర్జెంటు విషయం. ఈ మధ్య వర్షాలు లేవు కాబట్టి, ఉన్నవన్నీ ప్రికేరియస్ సోర్సెస్ అయిపోతున్నవి. కాబట్టి దీనిని గురించి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఆలోచిస్తామండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—ఆలోచన చాలా కాలం నుండి వున్నది; ఇంకా చాలా కాలం వుండబోతున్నది. ఈ 25 రెమిషన్ యివ్వడానికి, ప్రికేరియస్ సోర్సెస్‌కు సంబంధించి డిపైను చేయడానికి. తహసిల్దారు గాని, సూపర్‌వైజర్, అసిస్టెంటు ఇంజనీర్ వీళ్లు కలసి మొత్తం పర్యటనచేసి, ఒక లిమిటెడ్ పిరియడ్‌లో ప్రికేరియస్ సోర్సెస్ నిర్ధారణ చేయాలని నిర్ణయించారు. ఆ పని యింకా మొదలుకాలేదు. దీనికి ఎందుకు ఆలస్యం జరుగుతున్నది? త్వరగా చేయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇది చాలా పెద్ద, చిక్కు సమస్యలతో కూడుకున్నటువంటిది. అనేక క్రాస్ యిస్యూసుతో కలసివున్నటువంటిది. అందుకనే గౌరవసభ్యులకుమనవి జేస్తున్నాను—త్వరలోనే నేను సీనియర్ ఆఫీసర్సుతో జిల్లాలనుంచి వివరాలు తెప్పించి, మీ అందరితోను చర్చచేయబోతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:—మంత్రిగారు పాతమంత్రి ఏదో చెప్పాడు, కొత్త మంత్రి అది ఆలోచించాలి. అని చెబుతున్నారు. అంటే పాత యముడికీ కొత్త యముడికీ కో–ఆర్డినేషన్ ఏమీ వుండదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—పాత, కొత్త అని ఏమీలేదు. ఉన్న విషయమేమిటో చూడాలని నేను చెప్పాను.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి):—చట్టం తయారవుతున్న సందర్భం ఇచ్చిన హామీలు చట్టప్రకారంగా శిస్తు వసూలుచేసేటప్పుడు అమలుజరప

కుండా, శిస్తులువసూలు చేస్తున్నారు. అందువలన, యీ సమస్య పరిష్కారం య్యేంతవరకూ శిస్తులువసూళ్లను ఆపుచేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అది సాధ్యంకాదు. ఇచ్చిన ఎస్యూరెన్సు ప్రకారం ఎక్కడయినా అమలు జరగడంలేదనుకుంటే వాటిని స్పెసిఫిటిక్‌గ్ దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—ఈ హౌస్‌లోనే పది రూపాయిలలోపు శిస్తుకట్టేవారికి మాఫిచేస్తామని ఎస్యూరెన్సు యిచ్చారు. జాయింట్ పట్టాస్ విషయంలో 67 వ సంవత్సరంనుంచి యిప్పటివరకూ చేస్తామనే చెబుతున్నారు. ఇంకొక పదిరోజులలో ప్రోగ్రెస్ రిపోర్టు వెతకమంటున్నారు. రైతులవద్ద నుండి యీలోగా వసూలుచేసిన డబ్బును రేపు మీ లెక్కలుతయారయిన తరువాత వారికి వాపసు యిచ్చే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వంవద్దవున్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఈ సలహాను పరిశీలన చేయిస్తాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):—1953లో బంజరు భూముల పంపకం చేయాలని తీర్మానం అయింది. ఆ తరువాత. 68 లో పూర్తి చేస్తామన్నారు. ఇంతవరకూ జరగలేదు. నాగిరెడ్డిగారు అక్కడ రాజీనామా యిచ్చిన తరువాత అనంతపురం జిల్లాలో బంజరు భూముల పంపకం ఒక పెద్ద ఉద్యమముగా తయారైంది. అంతక్రితము సాగుచేస్తున్న పేద రైతాంగాన్ని తొలగించి ఉద్యోగస్థులకు పంచుకొని పట్టాలు తీసుకుంటున్నారు. దానిని అరికట్టి, వెంటనే తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— దానిపైన మంచి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— ఈ సమస్యలు చాలా తీవ్రమైనవి. ఎన్ని సంవత్సరాలైనా మంత్రులు ఒకే పద్ధతిలోనే ఆలోచిస్తున్నామనే ధోరణిలో మాట్లాడుతున్నారు. బంజరు భూముల సమస్యగాని, ప్రికేరియస్ సోర్సెస్ సమస్యగాని— రెండు సంవత్సరాలై మూడవ సంవత్సరము వచ్చింది. ఇప్పటికి కూడా అమలుజరపని పరిస్థితి వుంది. వి. బి. రాజుగారు గత సంవత్సరమే పట్టాలు యిస్తామని చెప్పారు. ఆక్రమించుకుంటే తొలగిస్తాము, మేము పట్టాలకు యివ్వము అనే ధోరణిలో చెబుతున్నారు. ఇది చాలా సీరియస్ మాటరు. ఈ సంవత్సరములో అయినా పట్టాలు యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— అలోచిస్తున్నారా అంటే ఆలోచిస్తున్నాము అని చెబుతున్నాను. పరిశీలిస్తున్నారా అంటే పరిశీలిస్తున్నాము అని చెబుతున్నాను. అడిగిన ప్రశ్నకు నేను జవాబు చెప్పానుగాని— గౌరవసభ్యులు ఏ విధమైన ప్రశ్న అడిగితే దానికి తగిన జవాబు చెప్పడము జరుగుతోంది. అధ్యక్షా! ఒక చిన్న అభ్యంతరము కూడా చెప్పాలి. పత్రికలలో ఎక్కడెక్కడో ఏదేదో వ్రాసుకుంటున్నారు. నేను కర్నూలులో అనుకుంటాను— ఎవరెవరు యీ బంజరు భూములు సాగుచేసుకుంటున్నారో అవి పట్టాలకు యివ్వడానికి ప్రభుత్వము ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తోంది, చేసింది, జరుగుతున్నాయని మనవి చేశాను. ఏమైనా ఆలోచనలు పెట్టుకొని ఒకరి ఆక్రమణలో వుండే భూములు న్యాయముగా ఆక్రమణలో వున్నాయా, అన్యాయముగా వున్నాయా అనేది లేకుండా చెప్పడము మంచిది కాదు. గవర్నమెంటులో పోరంబోకు భూములు

ఆయకట్టు భూములు వున్నాయి. రొమ్ము బలంతో పోయి ఆక్రమించుకుంటాను అంటే అది అభ్యంతరకరము అవుతుంది. బి. మెమోస్ మున్నగునవి వుంటే వాటికి పెనాల్టీలు వేయడము జరుగుతోంది. Whenever a penalty is levied that is on objectionable encroachments. ఇలాంటివి చేయకూడదు. పట్టాకు యివ్వడానికి అనుకూలముగా వుండేవి యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయం చేస్తుంది. జులుంతో, అగ్రెసివ్‌గా చేస్తే మంచిది కాదని చెబుతున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):— ఈ జాయింటు పట్టాల విషయం చాలా ప్రమాదకరముగా వుంది. విలేజస్‌లో గ్రామాధికారులకు విరోధముగా వున్న వారిమీద ఎక్కువ డిమాండు నోటీసులు యివ్వడము జరుగుతోంది. అందువల్ల పట్టాలను విడదీయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఈ జాయింటు పట్టాల వల్ల వచ్చే డిఫికల్టీస్‌కు మామూలు రైతులే కాదు, శాసన సభ్యులు, మంత్రులు కూడా విక్టిమ్స్.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):— బంజరు భూములను పట్టాలకు యిచ్చే విషయములో ఒకటి వుంది. అక్కడ గ్రేజింగ్ లాండ్సు వుంటాయి, వాటిని కూడా వున్నవారో, లేనివారో ఆక్రమించుకుంటే ఒక పశువు, అర పశువు వున్నవారు వారి గొడ్లను తోలుకోడానికి ఏమాత్రము కూడా స్థలము లేకుండా పోతుంది. బంజరు భూముల పంపకము విషయం వచ్చినప్పుడల్లా యీ గ్రేజింగ్ లాండ్సును ఉన్నవారికో, లేనివారికో పట్టాలకు యివ్వవద్దని మనవిచేస్తున్నాము. ఈ విషయంలో మంత్రిగారు కలెక్టరులకు స్పష్టమైన ఉత్తర్వులు పంపిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఇది చాలా మంచి సలహా. అందువల్లనే ఏవో ఆలోచనలు పెట్టుకొని ఏ భూములంటే ఆ భూములలోకి ప్రవేశము చేస్తే గవర్నమెంటు ఆక్షేపణ చేస్తుందని మనవి చేశాను. కోటయ్యగారు చెప్పిన విషయము తప్పనిసరిగా ఆలోచిస్తాము.

శ్రీ జి. బి. అప్పారావు (జామి):— ఆక్రమణ సక్రమమా, అక్రమమా అని విచారించడానికి ఒక ట్రిబ్యునలును వేయడముగాని, ఒక జుడిషియల్ ఎంక్వయిరి జరపడానికిగాని ప్రభుత్వానికి అభ్యంతరము వుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— జుడిషియల్ ఎంక్వయిరీ వరకు అక్కరలేదు. భూములలోనే క్లాసిఫికేషన్— బంజరు భూములనీ, గయాళి భూములనీ వున్నాయి.

శ్రీ జి. బి. అప్పారావు:— గ్రామస్థులు రైతుల ఆక్రమణలో వున్న భూములకు పట్టాలు యిస్తున్నారు, ఇది తప్పు ఎంక్వయిరీ చేయించాలని కోరినప్పటికీ కలెక్టరు నిరసించారు కాబట్టి ఇటువంటి కేసులలో అయినా ప్రభుత్వము పరిశీలిస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ప్రతిదానికి కలెక్టరు ఎంక్వయిరీ చేయాలి, జుడిషియలు ఎంక్వయిరీ చేయాలంటే యిబ్బంది అవుతుంది. రిప్రజెంటేషను వచ్చినప్పుడు స్థానికంగా వుండే తహశీల్దారును చూడమంటారు. if It is not objectionable, then it is changed from Poramboke to Ain and then given patta.

శ్రీ జి. బి. అప్పారావు :—అధికారులు పంచాయతీ తీర్మానాన్ని నిరసింపారు. 64 వ యాక్టునుకూడా నిరసించారు. లోకల్ రిప్రజెంటేషన్నును నిరసించారు. ఆఫీసులో—రైతులపక్షంగా అపీలువచ్చిన తరువాత మళ్లీకాన్సిల్ చేశారు. ఇలాంటి అక్రమం జరిగినప్పుడైనాసరే చెక్ చేస్తారా, చేయరా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తప్పనిసరిగా.

శ్రీ బి. నిరంజనరావు :—బి. ఫారం యిచ్చినవన్నీ అభ్యంతరకరంఅన్నారు. అది వాస్తవంకాదు. బంజరు భూములను పట్టాలకు యిచ్చే విషయం కొంత వరకైనా పూర్తిచేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవ సభ్యులకు యీ విషయం తెలుసు. కొంత మంది కొన్నిభూములు సాగుచేసుకుంటూ వుంటారు. ఆ భూముల మీద నేసొసైటీ పెట్టుకున్నాము, మాకు కావాలి అంటూవుంటారు. ఇదిచాలా చిక్కుసమస్య.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మురాదారీ, మాల్ గుజారీ లిస్టులకు ఏజెన్సీ ప్రాంతాలలో రెగ్యులేషన్సు యిచ్చారు. రూల్సు ఉన్నాయి. దానివల్ల నక్సలైట్స్ తగాదాలు జరుగుతున్నాయి, కొంతమంది స్వాధీనపరచుకొన్నారు. ఆ విషయం ప్రభుత్వ ఆలోచనలోవుందా? దానివల్ల ఇతరులు స్వాధీనపరచు కోవడం, యీ నక్సలైట్స్ పోరాటము—యీ రెండూ తప్పవుకదా?

శ్రీ సి. సుబ్బారాయుడు (తాడిపత్రి) :—బంజరుభూములుకాని, శివాయి సాగులుకాని రైతులు కూలీలు సాగుచేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆక్రమణలో లేని భూములను నాగిరెడ్డిగారి ఉద్యమంలో చేరినవారు ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తే అభ్యంతరం అవుతుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అనబ్జెక్షనబుల్ లాండ్సు ఎవరు ఆక్యుపై చేసినా అభ్యంతరము లేదు. అబ్జక్షనబుల్ లాండ్సులో ఆక్యుపై చేసుకుంటే గవర్నమెంటు అభ్యంతరం చెబుతుంది.

ఒక గౌరవ సభ్యుడు :—హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషనులాండ్స వున్నాయి. అటువంటివాటిని ఇతరులు ఆక్యుపై చేసుకుంటున్నారు. హరిజనులకు మిలిటరీ వారికి రిజర్వుచేసిన లాండ్సువారికే యివ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది చట్టరీత్యానే వున్నది.

Sri P. Subbiah :—One more supplementary, Sir.

Mr. Speaker :— The notice served by you contains a number of demands—I think 11 demands. If you ask on each such demand what time will it take? I have already allowed 15 minutes on this question. These questions have been frequently coming up before the House—distribution of banjar lands, joint pattas etc. I did give you opportunity to put supplementary. I also allowed Mr. Raghava Reddy to put supplementary.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇప్పుడు తమరు అలా చేయలేదనికాదు అసెంబ్లీ వేదికమీద క్రిందటి డిసెంబరునాటికి బంజరుభూములు పట్టాలకు ఇస్తామని చెప్పినదానిని, అంతకుముందు ఇచ్చిన ఎస్యూరెన్సస్‌ను గవర్నమెంటు ఫ్లౌట్ చేస్తున్నది. అందువల్ల మేము ఇంతగా అడగవలసిన అవసరం ఏర్పడింది.

Mr. Speaker:—If on behalf of the Government any hon. Minister has given any assurance that a certain policy will be implemented before a particular date and if that is not implemented, the Assurances Committee is there. Let the Assurances Committee take up such things and place before the House and we will certainly take action.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అక్కడ బేధఖలు చేస్తున్నందువల్ల దాని ప్రాధాన్యతనుబట్టి ఒక అరగంట డిస్కషను అయినా యివ్వండి.

Mr. Speaker :—That is a different question.

'BEROON LAND'

96—

* 485 (1878) Q.—Sri C. Janga Reddy (Parkal) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the "Beroon" land from the Forest Department in Nosaram village, Manthani Taluk, Karimnagar district has been handed over to the Revenue Department for the purpose of issue of pattas ;

(b) if so, the names of those to whom pattas have been granted for the said lands ; and

(c) the extent of land assigned on Pattas this year and the balance still remaining ?

Sri P. Thimma Reddy :—(a) Not yet, Sir.

(b) and (c) do not arise.

శ్రీ జి. రాములు (మైదారం) ;— నోసారం అనే గ్రామం పట్టాలు యివ్వడానికి రివిన్యూ డిపార్టుమెంటుకి యిచ్చారనే విషయం కనిపించలేదు.

శ్రీ పి తిమ్మారెడ్డి :—ఇంకా యివ్వలేదని మనవి చేశాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— అసలు హాండోవర్ చేసే ప్రతిపాదన ఉందా, లేనేలేదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఉంది. Beroon lands at Nasaram village, Manthani taluk, Karimnagar district have not yet been handed over by the Forest Department to the Revenue Department for assignment to eligible persons. Since the lands are still under the control and possession of the Forest Department, the Revenue Department cannot assign them to the ryots.

శ్రీ ఎ. మాధవరావు :— అసలు రెవిన్యూ డిపార్టుమెంటు ఫారెస్టు డిపార్టుమెంటును ఎప్పుడు అడ్రను చేసినది?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— వివరాలు లేవు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—కొన్ని అసైనబుల్ లాండ్స్ బేరోన్ ఉండడంవల్ల వీటిని ప్రజలు ఆక్రమించి చాలాకాలంగా సేద్యం చేస్తున్నప్పుడు రివిన్యూ డిపార్టుమెంటు పట్టాలు యివ్వడానికి స్వయముగా ఫారెస్టు డిపార్టుమెంటును అడగాలి. అటువంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఫారెస్టు డిపార్టుమెంటుకి రివిన్యూ డిపార్టుమెంటుకి మధ్య కోఆర్డినేషన్ లేకపోవడంవల్ల ఈ సమస్య ఇప్పటికిని పరిష్కారంకాకుండా ఉన్నది. తొందరగా పరిష్కారం చేస్తారా?

Sri P. Thimma Reddy ;—Whether they are really forest lands or not is still a confusion because as Forest Minister in the past I have gone through this బెరూన్ భూములు బఫర్ స్టేటు మాదిరి పనిచేస్తాయి. That was a very good arrangement in Telangana. ఇప్పుడు లాండ్ హాంగర్‌తో ప్రతిభూమిలోను చెట్లు కొట్టేస్తే బేరోన్ క్లియర్ అవుతుంది. కొట్టడానికి అవకాశంలేనిచోట అగ్గిపెట్టి బూడిద చేయడం జరుగుతున్నది. అందువల్ల It is a matter between the Revenue Department and the Forest Department. I will certainly assure the House that I will ask them to clear their confusion as early as possible.

శ్రీ టి. సి. రాజన్ :— చాలా ఎకరాల భూమి అడవి ప్రాంతంగా ప్రకటించినారు. అలాంటి భూమి తోటలు పెంచడానికి యిచ్చేదానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. వాస్తవమే; చాలా చెట్లు ఏమీ లేకుండా ఖాళీగా ఉన్న భూమిని ఫారెస్టు డిపార్టు ఫారెస్టుగా డిక్లేరు చేయడం జరిగింది. అది ప్రభుత్వం సీరియస్‌గా చర్చ చేసి ఫారెస్టు మినిస్టరుగారు ఎక్కడయినా తోటలు వేసుకోనడానికి వీలుందేమో చూడాలి.

శ్రీ జి. రాములు :— మంథాని తాలూకాలో బేరోన్ భూమి అనేక మంది ఖబ్జాలో ఉన్నాయి. వాటికి పట్టాలు యివ్వడానికి ఫారెస్టు డిపార్టుమెంటు రివిన్యూ డిపార్టుమెంటులో ఉన్న అభిప్రాయ భేదంవల్ల జరగడంలేదు. కాబట్టి అటువంటివి తొందరగా పరిష్కారం చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అది ఎంతకాలంనుంచి సాగుచేసుకున్నప్పటికీ అబ్జక్షనబులే. ఆది పట్టా యివ్వడానికి వీలుందేమో పరిశీలించాలి.

శ్రీ బి. నరసింహారెడ్డి :— బేరోన్ అంటే అడవి కాదుట అని మంత్రిగారికి స్పష్టమైనదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అర్థం అయినది.

## NAGARAM—MEDDIRALA ROAD

97—

* 2 (4399) Q.-Sri B. Narasimha Reddy:-Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) the length of the distance mettalled so far on road from Nagaram to Meddirala in Suryapet Taluk ;

(b) whether the Government has provided bus transport facilities on the road so far metalled ; and

(c) if not, when such a facility will be provided ?

The Minister for Panchayathi Raj (Sri T. Ramaswamy) :—

(a) 13 K. M.

(b) Yes, Sir. One temporary bus permit between Suryapet and Nagaram was sanctioned.

(c) Does not arise.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—వేసిన కంకర ఉంది. నడవడానికి వీలులేదని దృష్టికి వచ్చిందా?

శ్రీ టి. రామస్వామి :—ఆ రోడ్డు మంచి కండిషనులో లేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. 12 కిలోమీటర్లు కంకర వేశారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—టెంపొరరీ బస్సు సర్వీసు శాంక్షను అయిన దన్నారు. కాని బస్సు నడవడంలేదు. ఎప్పుడు నడుస్తుంది?

శ్రీ టి. రామస్వామి :—ఒక బస్సు పర్మిటు శాంక్షను అయినట్లు ఇన్ఫర్మేషన్.

శ్రీ బి. నరసింహారెడ్డి :—ప్రయివేటు సర్వీసుకోసంకాదు. కంకర రోడ్డు వేశారు. గవర్నమెంటు బస్సు ఎప్పుడు నడుస్తుంది

శ్రీ టి. రామస్వామి :—ఎ. పి. రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌వారు ఒక ఉద్యోగిని పంపారు. ఆ రోడ్డుబాగా లేదని, రోడ్డు మీద బస్సు నడవడానికి వీలుగా లేదని, రోడ్డు బాగుచేసిన తరువాత బస్సు వేస్తారని చెప్పారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—కంకర వేసిన తరువాత బాగు లేక పోవడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—బస్సు నడిచే స్థితిలో రోడ్డు లేదంటున్నారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—రోడ్డు మెటలింగ్ వేసిన తరువాత బస్సు నడవాలి. ఎప్పుడు నడుస్తుంది?

శ్రీ టి. రామస్వామి :—వారి రిపోర్టు ఏమి ఉన్నదంటే 13 కిలో మీటర్లు కంకర వేసినారు. మధ్య డాములు ఉన్నాయి, అవి బాగులేవు. ఆఫీసరు కారే కొంత దూరం వెళ్ళి ఆ పైకి వెళ్ళలేక పోయింది.

## VEGETABLE FARM AT ANAKAPALLE

98 –

*54 (7084) Q.–Sri K. Govinda Rao (Anakapalli) :-Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether Government have received any representation in August 1968 for dropping the fresh proposals of acquisition of land for further extending the vegetable farm at Anakapalli as the ryots involved are very poor and extension of vegetable farm is not very much necessary ;

(b) if so, the action taken thereon ; and

(c) what is the total cost of the building and the land already acquired ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir. The hon. Member (Sri K. Govinda Rao, M. L. A.) while forwarding a copy of the representation from Sarvasri Gudala Pedda Appanna, Gudala Chinna Appanna, Gudala Krishna Murthy and Gudala Swamy requested the Government that the proposal to acquire the piece of land in Thummapala village owned by the petitioners may be dropped as they are very poor people.

(b) The Government after examination, felt that the land of 1·91 acres bearing S. No. 472/6B is quite essential for running the seed production centre and hence the Hon'ble Member was informed on 16.9.68 that the request of the petitionars cannot be complied with.

(c) According to the preliminary valuation, the total cost of the land in question is Rs. 5,050.

GIRLS SCHOOL AT SATHYAVEDU

99—

* 606 (6817) Q.—Sri K. Muniswamy (Satyavedu) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any proposal with the Government to establish a Government Girls High School at Satyavedu, Chittoor district ;

(b) if so, when ; and

(c) if not, the reasons there for ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :—(a) No, Sir. The Chairman, Zilla Parishad, Chittoor has reported that the strength of the Girls now studying in the Zilla Parishad Higher Secondry School Satyavedu does not warrant opening of a separate Girls High School at Satyavedu.

(b) and (c) Do not arise.

(శ్రీ) కె. మునుస్వామి :—ప్రతి తాలూకాలో బాలికల పాఠశాల పెట్టాలని కొన్ని ప్రపోజల్సు ఉన్నాయి. అక్కడ ఉన్న స్కూల్సులో లేకపోయినప్పటికి ఫీడరు స్కూల్సులోంచి రావడానికి తయారుగా ఉన్నారు. దాని విషయం ఆలోచించి మరొకసారి పరిశీలించి మంజూరు చేస్తారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—అధ్యక్షా. చిత్తూరు జిల్లాలో అన్ని తాలూకాలలో ఉన్నాయి. ఒక్క సత్యవీడులో లేదు, గరల్స్ స్కూల్. అక్కడ బాలికల సంఖ్య 58 మాత్రమే. 56 మంది బాలికలకు వేరే స్కూలు పెట్టడం సాధ్యపడదని వ్రాశారు. ప్రక్కనుండి బాలికలు రావడానికి వీలుంటే ఆలోచించవచ్చు.

WELL DRILLING APPARATUS

100—

* 652 (7516) Q.-Sri P.O. Satyanarayana Raju (Yemmiganur) :- Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that our Government have request d the Centre to provide modern well drilling apparatus ;

(b) if so, the No. of such apparatus that are likely to be given by the Centre ; and

(c) when are they likely to be released ?

The Minister for Marketing (Sri RamachandraRao Kalyani) :— (a) (b) and (c) :

The State Agro-Industries Corportation wanted to import 40 Halco Minor Drills and 10 Halco Tiger Drills after obtaining import licence from the Government of India. Out of this, clearance from Government of India was asked for 10 Halco Minor Drills, out of which two are being supplied now· The Corporation has since

purchased 9 "Long Year-34 Drilling Machines" 2 Long year 38 Drilling Machines from M/s Larson & Toubro and two 'Joy Voltas Rigs' from M/s Voltas Again a letter of intent for 25 Nos. Rotary Drills of Voltas was given. In view of this changed position, the Corporation does not intend approaching Government of India for further Foreign exchange on account of purchase of Drilling machines at this juncture.

Sri P. O. Satyanarayana Raju :—What is the number of such drilling apparatus going to be alloted to the Kurnool district?

Sri Ramachandra Rao Kalyani :—Four, Sir.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, ఇదివరకు సబ్సిడి ఇచ్చినందువల్ల డ్రిల్లింగు ఆపరేటన్ తక్కువ ధరలకు రైతులకు లభించేవి. అగ్రికల్చరు యింజనీరు నడిపేటప్పుడు హాండ్ బోరర్ 2 రూపాయలకు యిచ్చేది, యిప్పుడు ఆగ్రో యిండస్ట్రీస్‌కి అప్పచెప్పిన తరువాత 30 రూపాయలకు యిస్తున్నారు. అదే విధముగా మరొకటి యిదివరకు 18 రూపాయలకు యిచ్చేది 71 రూపాయలు అయినది. గవర్నమెంటు సబ్సిడీ యివ్వనందువల్ల యీ విధముగా జరుగుతున్నది. సబ్సిడీ యివ్వకపోతే ఉపయోగించుకొనే పరిస్థితి లేదని మంత్రిగారికి రిప్రజెంటేషన్ పంపించడం జరిగింది. రేట్లుకు సబ్సిడీ యిచ్చేవిషయం ఆలోచిస్తారా?

Mr. Speaker; -There is a short-notice question coming up day after tomorrow on this matter. When that question is taken up, you can put supplementaries.

R. T. C. CONTRIBUTION TOWARDS STATE'S FOURTH PLAN

101—

*170 (2255) Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri) :— Will the hon. Minister for Transport be pleased to state:

(a) whether the Road Transport Corporation has made or propose to make any contribution towards the Finances of the State's Fourth Five-Year Plan; and

(b) if so, the amount?

The Minister for Transport (Dr. M. N. Lakshiminarasayya) :— (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ధనేంకుల నరసింహాం :—రోడ్డు రవాణా సంస్థనుంచి మాత్రమే కాక ఇతర సంస్థలనుంచి విరాళాలు అడిగారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య :—ఇతర సంస్థలనుంచి ఏమి అడిగారో తెలియదు కాని రోడ్డు రవాణా సంస్థనుంచి 1.45 కోట్లు కంట్రిబ్యూషన్ ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. వారికి కమిటెడ్ ఎక్స్‌పెండిచరు ఉండి కనుక ఇవ్వడానికి లేదని చెప్పారు.

IRREGULARITIES IN PURCHASE OF OIL TO NELLORE MUNICIPALITY

102—

*963 (6582-L) Q.—Sri A. Madhava Rao :— Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Director of Municipal Administration, Andhra Pradesh received any communication dated 26-5-1968 from the

Chairman of Nellore Municipality in regard to irregularities of purchase of oil from Sri Srinivasa Oil Supplies, G. T. Road, Guntur;

(b) whether Government have taken any action on that representation;

(c) if so, what is the result; and

(d) if not, the reasons therefor?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu): — (a) Yes, Sir.

(b) The remarks of the Director of Municipal Administration, are still awaited in the matter. He is examining the case in consultation with Examiner of Local Fund Accounts.

(c) & (d) } Do not arise.

శ్రీ ఎ. మాధవరావు :—1968 వెళ్ళి 1969 నడుస్తున్నది. సంవత్సరాలు రోల్ అయినా దీని పర్యవసానం ఎప్పటికి తేలుతుంది? ఇది అసలు ఏ స్టేజిలో ఉంది? కల్‌ప్రిట్ ఎవరో ఆలోచించారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—మునిసిపల్ అడ్మినిస్ట్రేషను డైరెక్టరు గారికి ఛైర్మన్‌గారు వ్రాసారు. దానిపై డి.ఎమ్. ఏ. లోకల్ ఫండు ఎక్జామినరుకు వ్రాశారు.

శ్రీ ఎ. మాధవరావు :—ఛైర్మన్‌నుంచి డైరెక్టరుకు ఎప్పుడు వచ్చింది? డైరెక్టరు లోకల్ ఫండు ఎక్జామినరుకు ఎప్పుడు వ్రాసారు?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—1968 మే నెలలో డి. ఎమ్. ఏ. కు ఛైర్మన్‌గారికి రిపోర్టు వ్రాసారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ ఆయిల్ ఏమి ఆయిల్—కేస్టరాయిలా?

### MERGER OF D. A. IN THE PAY

103—

* 1040 (2422-T) Q.— Sri A. Madhava Rao :—Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether the Government propose to merge the present Dearness Allowance in the pay scales of the employees of the State Government;

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy :— (a) No, Sir.

(b) Does not arise.

(c) This can be considered only if the finances of the State improve considerably.

శ్రీ ఎ. మాధవరావు :—కేంద్ర ప్రభుత్వం వారు డి. ఏ. ను పేతో కలుపుతుంటే మన ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? ఇది ఎప్పటికి ఆలోచిస్తారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి —జవాబులో చెప్పానుకదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు పడినప్పుడు అని.

శ్రీ ఎ. మాధవరావు :—ఎన్ని సంవత్సరాలలో బాగు పడతుందో చెప్పగలరా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఇప్పుడు చెప్పలేను.

MAHANT OF HATHI RAMJI MATTAM

104—

* 151 (1915) Q. - Sarvasri G. Sivaiah and Agarala Easwara Reddy (Tirupathi) : - Will the hon· Minister for Endowments be pleased to state :

(a) the reasons for suspending or removing the Mahant of Sri Hathi Ramji Mattam of Tirupathi and who is attending to the affairs of the Matt at present ;

(b) whether any case or writ is filed by the said Mahant against the orders of the Commissioner of Endowments ;

(c) whether the Government will consider to appoint a committee to enquire into the conduct of the said Mahant in his dealings of the Mattam administration ; and

(d) whether the Govenment will consider to bring a separate Act to take over certain Mattas like Sri Hathi Ramji; if not, the reasons therefor ?

The Minister for Endowments (Sri R· Ramalinga Raju) :— (a) The Commissioner, Endowments Department in his proceedings No. Rc. A. 4–11831/167 dated 24–10–1968, framed certain charges of mismanagement etc. against Sri Digyadaran Rajendra Ramdassji Varu Mahant of Sri Hathiramji Matt, Thirupathi ; required him to explain the same and, in exercise of the powers conferred upon him by section 46 (3) of Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966, suspended him from the office of Mathadhipathi, with immediate effect, pending enquiry into and disposal of the proceedings against him. The Assistant Commissioner (Liaison Officer) Endowments Department Thirupathi, has been placed in charge of the day-to-day administration of the Mutt and its endowments, temporarily.

(b) The Mahant had filed W· P. No· 347/69 before the Supreme Court of India against the orders of the Commissioner and the same was dismissed on 26th March, 1969.

(c) A departmental enquiry is being held by the Commissioner, Endowments Department against the Mahanth at present.

(d) In the present Endowments Act, 1966 there is a separate Chapter (viz., Chapter V) dealing with Maths, which provides, amongst others, for proper administration of Maths and for removal of Mathadipathis under certain circumstances after following the prescribed procedure· The need for a separate legislation to take over Maths by Government is not apparent·

శ్రీ జి. శివయ్య :—హిందూమతాన్ని ఉద్ధరించడానికి మఠాలను ఏర్పాటు చేస్తారు అనుకున్నప్పుడు ఆ ప్రిన్సిపల్స్‌ను వయలేట్ చేస్తూ ఈ మహాంతు గానా, పీనా, బజానాలలో మునిగితేలుతున్నాడు. ఈ రకంగా మఠం నిధులు దుర్విని

యోగం జరుగుతున్నట్లు తెలిసికూడా ప్రభుత్వం ఈ మఠాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోడం లేదు ? దీనికి తగిన చట్టం తెస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అవన్నీ తెలుసుకునే కమిషనర్‌గారు సస్పెండ్ చేయడానికి కారణమైనది.

శ్రీ జి. శివయ్య :—సపరేట్ ఆక్టు తెస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఇప్పుడున్న ఆక్టు చాలును.

శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి :—ఈ మఠాధిపతిని తొలగించి మరొకరిని నియమించారు. ఆయన నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఒక మహజరుకూడా పంపాము. దానిపై చర్యతీసుకుంటున్నారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—మా దృష్టికి రాలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఈ మఠానికి దాదాపు పదికోట్ల ఆస్థి ఉందని తెలుస్తున్నది. ఈ మహంతు మైసూరు, మద్రాసులలో గుర్రపు పందెములలో బాగా ఆరితేరినవాడని తెలుస్తున్నది. ఎండోమెంటుకు పూర్తి వ్యతిరేకంగా చేస్తుంటే చట్టంక్రింద అధికారం ఉన్నా ఇంతకాలం ఎందువల్ల చర్య తీసుకోలేదు ? ప్రత్యేక చట్టం తెచ్చి అయినా ఎందుకు తీసివేయలేదు ? ఆ డబ్బును ఎందుకు సక్రమంగా వినియోగించరు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—మొట్టమొదటనుంచి చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇది చట్టానికి ఒప్పదని హైకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టులో వారికి అనుకూలమైనది. క్రొత్త ఆక్టు వచ్చిన తరువాత వారిని సస్పెండు చేసారు. ఇప్పుడు ఇన్‌క్వయిరీ జరుగుతోంది.

## UPPER PENNAR PROJECT

105—

* 272 (7015) Q. – Sri Vavilala Gopalakrishniah (Sattenapalli):- Will the hon. Minist r for Irrigation be pleased to state :

(a) whether the dispute between Mysore and Andhra relating to Upper Pennar Project waters was settled ; and

(b) if so, what are the conditions and whether a copy of it will be placed on the table of the House ?

Sri S. Sidda Reddy :—(a) There is no dispute between Mysore and Andhra Pradesh relating to Upper Penner Project matters.

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు రావలసిన నీరు అంతా వస్తున్నదా ? పైన కట్టలు కట్టడం, దానికి మనం అభ్యంతరం చెప్పడం—అదంతా మరచిపోయారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—నీటి విషయంలో ఇబ్బంది లేదు. పైన కట్టలు కట్టినట్లుకాని మరేమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏమీ లేదంటే ఎట్లా ? అసలు కాగితాలు చూడడంలేదా ? చాలా డిస్‌ప్యూట్ ఉంది. బుక్కపట్నం చెరువుకు నీళ్ళు ఆగిపోయాయి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—సబ్ మెర్జిడ్ లాండ్స్ విషయంలో అక్కడ వుంటే లెవెలు విషయంలో డిస్‌ప్యూట్ ఉన్నది

శ్రీ సి. సుబ్బారాయుడు :—మైసూరుకు మద్రాసుకు ఎగ్రిమెంటు పెన్నారు గురించికాని జయమంగళంగురించి కాని చిత్రావతి గురించికాని ఉందనే సంగతి మంత్రిగారికి తెలియకపోవచ్చును. దానిని వయలేట్ చేయడం జరిగింది. ఈ శాసనసభలో ఎన్నోసార్లు ప్రస్తావించడం జరిగింది ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పుడు మైసూరువారిని అడిగి పరిష్కారం చేస్తామనడం జరిగింది. మంత్రిగారు మరొక సారి పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—పరిశీలిస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది వేరే సమస్య అంటే ఎట్లా? మేజర్ సమస్యలను ఇగ్నోర్ చేస్తే మేము చేసేది ఏమిటి? దీనిపై డిస్‌ప్యూట్ వచ్చింది. జోనల్ కౌన్సిలులో డిస్కషను జరిగింది. నీళ్ళు అక్కడ ఆపారు. బుక్కపట్నం చెరువు ఎండిపోయింది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—నాకు తెలిసినంతవరకు —

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీకు తెలియదు. కాగితాలు చూడడంలేదు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మరీ అంత వైల్డ్‌గా చార్జ్ చేయడం మంచిది కాదు. తప్పు ఐతే తప్పు అని చెబుతాము.

శ్రీ కె. అంజన్ రెడ్డి :—ప్రభుత్వదృష్టికి కట్టలు కట్టారని తెచ్చాము-కాల్ ఎటెన్షన్ ద్వారా. మొన్ననే అక్కడ అడ్డం వేస్తే రయటింగ్ జరిగింది. తరువాత ఇంజనీరుగారు వెళ్ళి పరిశీలించారు.

NATURE CURE HOSPITALS

106—

* 864 (2340) Q.—Sri K. Muniswamy :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the number of "Nature Cure Hospitals" in each district of our State and the funds allotted to each one by the Government so far from 1967;

(b) whether there is any proposal with the Government to establish one such "Nature Cure Centre". at Sathyavedu, Chittoor district and one at Sullurpet, Nellore district;

(c) if so, when; and

(d) if not, the reasons therefor ?

The Minister for Health and Medical (Sri Mohd Ibrahim Ali Ansari) :—(a) A statement is laid on the Table of the House.

(b) No, Sir.

(c) Does not arise.

(d) The Government are not establishing Nature Cure Hospitals or Nature Cure Centres. Government are only sanctioning grants in aid to the Nature Cure Hospitals which are managed by private bodies.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

[VIDE ANSWER TO L. A Q. * 864 (2340) (* 106)]

There are no Nature Cure Hospitals run by Government in the State. The number of Nature Cure Hospitals which received or are receiving grants-in-aid from this Government during the years 1967-68 and 1968-69 are as follows:

| Sl. No. | Name of Institution | Amount of grant paid during 1967-68 | 1968-69 |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| *Guntur District*: | | | |
| | | Rs. | Rs. |
| 1. | Gandhi Nature Cure Clinic Bapatla | 1,080 | 1,080 |
| 2. | Nature Cure Wing Ashtanga Ayurvedic Vaidya Sala. | 1,800 | Proposals for sanction of grant is under examination. |
| *Hyderabad City*: | | | |
| 1. | Nature Cure Hospital, Ameerpet. | 5,400 | 5,400 |
| *Hyderabad District*: | | | |
| 1. | Grameen Prakruthi Chikitsasala, Shivarampalli. | 1,080 | 1,080 |
| *West Godavari District*: | | | |
| 1. | Sree Rama Krishna Prakruthi Ashram, Bhimavaram. | — | 5,000 |
| *Warangal District*: | | | |
| 1. | Nature Cure Hospital, Tammadpally. | 1,080 | 1,080 |

Sri K. Munuswami :—In Nellore and Chittoor districts there is not even a single hospital. If the Government is pleased to open such a Nature cure hospital, there will be lot of benefit to the people. Will the Government be pleased to consider this ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—Sir, as I have already mentioned, the Government is not establishing any nature cure hospital. We are only giving aid wherever it is asked for.

ELECTRIFICATION OF VILLAGES

107—

*270 (6991) Q.-Smt. J. Eswari Bai [Put by Sri B V. Ramanayya] (Allavarram) :—Will the hon. Minister for Power be pleased to state:

(a) whether the Government propose to take up electrification of ten villages each in every taluk in a year according to a phased programme in Telengana region ; and

(b) if not, the reasons therefor ?

The Minister for Power (Sri V. Krishnamurthy Naidu) :—(a) The Andhra Pradesh State Electricity Board has proposed to take up electrification of villages in a phased programme in the entire State.

For this programme, district has been taken as the unit and the number of villages proposed for electrification in each district may be of the order of 50 to 70 per year in the order of priority ensuring that each taluk also gets a fair share of the scheme, keeping in view the work already done.

(b) If the suggestion to select 10 villages from each taluk is followed, it would not be possible to reduce the imbalances in the electrification of villages from taluk to taluk resulting in indiscriminate selection without considering the principle of priority.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, తాలూకా ప్రాతిపదిక అని చెబుతున్నారు. ఇదివరకు అదికూడ పాటించబడలేదు. ఒకే ప్రాంతాన్ని చేసుకొంటూపోవడము, మిగతా ప్రాంతాలను అట్లా వుంచడము జరుగుతోంది. సమితి ప్రాతిపదికగా తీసుకొని ప్రతి సమితికి కొంత వచ్చేవిధముగా తీసుకొంటారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఒక్కొక్క తాలూకాలో కొంత ఎలక్ట్రిఫికేషను జరిగింది. కొన్ని తాలూకాలలో 20% జరిగింది. ఆ ఇంబ్యాలెన్సును సరిదిద్దడానికి కొన్ని తాలూకాలు ఎక్కువగాను, కొన్ని తాలూకాలు తక్కువగాను చేయడము జరుగుతున్నది.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—తాలూకా ప్రాతిపదిక కాకుండా సమితి ప్రాతిపదికగా తీసుకొనే ప్రయత్నముచేస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—దీనిలో ఎ. బి. అని క్లాసిఫికేషను చేశాము. ఆ బి. లో జిల్లాపరిషత్తులవారిదగ్గరనుంచి ప్రపోజల్సుతీసుకొన్నాము. వారు సమితులవారిదగ్గర తీసుకొని యిచ్చారు. మొదట ప్లాను ప్రోగ్రామ్ తాలూకావైజ్ చేశాము.

ALLOWANCES TO UPPER SILERU PROJECT EMPLOYEES

108—

* 347 (1138) Q—Sri R. Mahananda :—Will the hon. Minister for Power be pleased to state :

(a) whether it is a fact that the Andhra Pradesh State Electricity Board has sanctioned Class I Special Pay, unhealthy locality allowance, go-home concessions, to all the Technical and Ministerial employees of the Upper Sileru Electric Project in 1968 ;

(b) whether there are any representations from the Power Employees Union, Sileru Project (Upper Sileru) in the month of July and October, 1968 to the Board, requesting sanction of these allowances to the O. S. S. staff working in the same Project ; and

(c) if so, what is the action taken on these representations ?

Sri V. Krishnamurthy Naidu :—(a) "Go-Home concession" has not been sanctioned by the Andhra Pradesh State Electricity Board. Only compensatory allowance and unhealthy locality special pay have been sanctioned by the Andhra Pradesh State Electricity Board upto 28-2-1969.

(b) A representation dated 14-10-1968 has been received by the Andhra Pradesh State Electricity Board from the Vice-President of the Power Employees Union, Upper Sileru Hydro Electric Scheme.

(c) The Andhra Pradesh State Electricity Board have issued orders on 29-11-1968 extending the concessions to the O. S. S. work-charged and contingent staff also, as in the case of provincial staff.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, [illegible] కన్సెషన్ ఇవ్వలేదని అన్నారు. ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు :—అలాంటి అవకాశము ఏమీ లేదు.

## LOANS FOR EX-ARMY PERSONNEL

109—

* 188 (1526) Q.—Sri K. Govinda Rao :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether sanction of loans for ex-Army personnel by Andhra Pradesh Soldiers' and Sailors' and Airmens's Board, Hyderabad had been held up for not finalising the subsidiary Rules for each avocation ,

(b) since how long is the question of framing the subsidiary Rules pending ;

(c) what is the amount sanctioned by the Government of India towards this scheme for 1967-68 and 1968-69 ;

(d) whether matching grant had been alloted by the State Government as required ; and

(e) if not, the reasons therefor ?

The Minister for Labour (Sri G. Sanjiva Reddy) :—(a) It is inferred from the other clauses of the question that the Hon'ble Member elicits information relating to the Fund known as Special Fund for Reconstruction and Rehabilitation of Ex-Servicemen's and if so, the answer is in the affirmative.

(b) The question of framing the subsidiary Rules is pending from February, 1968.

(c) No amount has been sanctioned by the Government of India for 1967-68 and 1968-69.

(d) The question of sanctioning matching grant for 1967-68 and 1968-69 does not arise. But Matching Grant of Rs. 2,44,900 was sanctioned by the State Government for the year 1965-66. Matching grant for 1966-67 has been provided in the Budget Estimates 1969-70 and it will be released during the financial year 1969-70.

(e) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇదివరకు యిచ్చిన మేచింగ్ గ్రాంట్సు మరల తీసుకొనివచ్చారు. అట్లాకాకుండా ఇదివరకు యిచ్చిన మేచింగ్ గ్రాంటు కలిపి వారికి వస్తువులు ప్రొవైడ్ చేస్తారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :—సబ్సిడియరీ రూల్సు ఫ్రేమ్ కాలేదు కాబట్టి ఇదివరకు శాంక్షన్ చేయలేకపోయారు. ఈ రూల్సు మార్చి 1969కి ఫైనలైజు అయినవి. కాబట్టి శాంక్షన్ చేయడానికి అప్లికేషన్సు అన్నీ స్క్రూటినీ చేస్తున్నారు.

## CULTIVATING OF FOREST LANDS

.10—

* 629 (7038) Q.—Sri Teegala Satyanarayana Rao (Mahabubabad):—Will the hon. Minister for Forests be pleased to state:

(a) the number of cases filed this year in the Court against the ryots cultivating the forest lands in Warangal district whose ploughs also have been attached through the help of the reserve police; and

(b) whether there is any proposal to assign the forests which are not otherwise useful, to the ryots for the purpose of cultivation?

The Minister for Forests (Sri S Satyanarayana Raju):—(a) one case against three (3) persons of Thimmapet village, Mulug Taluk, Warangal District was filed during this year, in the court for cultivating the forest lands in Cherlapalli situated in the Mangapet Forest Range of Palwancha Forest Division.

(b) No, Sir.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, పాల్వంచ అడవి డివిజను మంగపేట అటవీ రేంజిలో వున్న చేర్పల్లి అటవీ భూములను సాగు చేసినందుకు వరంగల్లు జిల్లా ములుగు తాలూకా తిమ్మాపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులపై ఈ సంవత్సరములో ఒక కేసు దాఖలైనది.

బి. లేదు.

శ్రీ తీగల సత్యనారాయణ :— అధ్యక్షా, గత సంవత్సరము వరంగల్లు జిల్లాలో రిజర్వు పోలీసును పెట్టిచాలమంది రైతులను అరెస్టు చేయడము, నాగళ్ళు జప్తుచేయడము, కేసులు పెట్టడము జరిగింది. రిప్రజెంట్ చేస్తే అడవికి నష్టము రాకుండా వున్న భూములకు పట్టా ఇవ్వడమునకు సిద్ధముగా వున్నట్లు ప్రభుత్వము చెప్పినది. చాలమందిరైతులను బేదఖలు చేసి హెరాన్ చేస్తున్నారు. 10, 15 సంవత్సరాల నుంచి కాస్తులో వున్నప్పటికి పట్టాలు ఇవ్వకుండా పోవడమువల్ల నష్టము జరుగుతున్నది. అడవికి ఆనుకొని వున్న ప్రాంతాలలో నక్సలైట్స్ కార్యకలాపాలకు ఎక్కువచేయూత ఇవ్వడము జరుగుతున్నది. ఇటువంటి భూములకు వెంటనే పట్టా ఇవ్వడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఫారెస్టు భూముల క్రింద నిర్ణయించిన వాటికి తిరిగి పట్టా ఇవ్వడానికి వీలు లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, మంత్రిగారు ఇటువంటి విషయాలపై సూటిగా సమాధానం ఇచ్చే బదులు ఆలోచిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అనేక సంవత్సరాల నుంచి వెనుకబడిన భూములు హరిజన కబ్జాలున్న భూములున్నాయి. ఎటువంటి కబ్జాలున్నప్పటికి వందల ఎకరాల భూమి పత్రగా లేదు. పత్రగా లేకుండా వందల ఎకరాల భూమి ఉన్నందువలన ప్రభుత్వం వెంటనే యీ నాటి ఆహార సంక్షోభాన్ని, ప్రజల అవసరాన్ని గమనించి తిరిగి పాలసీ మేటర్ గా ఆలోచిస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— ఏ చెట్టు లేని భూములయినప్పటికి అడవులు పెంచడానికి అవకాశం లేదనడం అన్యాయం. 1964 తరువాత ఎవరు స్వాధీనంచేసుకున్నా, వారినితొలగించి కేసెస్ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ బి. నరసింహారెడ్డి:—ఇటీవల యీ సమస్య పరిశీలన నిమిత్తం నేను కోయ ప్రాంతాలకు నరసంపేట తాలూకాకు వెళ్ళివచ్చాను. అక్కడ కోయలు 20 సంవత్సరములుగా అక్కడున్నారు. కాని ఇపుడు బారన్ భూములు సేద్యం చేసుకుంటున్నారు. అటువంటివి ప్రభుత్వం ఆలోచించి సేద్యానికి పట్టాలిస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆలోచిస్తామండి.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అధ్యక్షా, ఇపుడు. .....

మిస్టర్ స్పీకర్ :—నరసింహారెడ్డిగారు మీరు చెప్పిన విషయంతప్పక ఆలోచిస్తామంటున్నారు. వారు ఇప్పుడు అమలులో వున్న రూల్సు గురించి చెబుతున్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఇప్పుడు అడవులు ప్రాజెక్టులు కట్టడంవలన మంచి అడవులును తీసేయడం జరిగింది.

ఒక గౌరవ సభ్యులు:—భోజనముకా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మనుష్యులకు భోజనం కోసమే ప్రాజక్టులు కడుతున్నారు. అందువలన చాలా అడవులు పోయినాయి. మూడవ వంతు అడవులుంటేగాని వర్షాలుండవు, వర్షాలులేకపోతే భోజనం ఉండదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, అడవులు........

Mr. Speaker:—Please allow me to decide.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అసలు అక్కడ అడవులులేవు. అడవులులేని ప్రాంతాలు అనేక సంవత్సరాలనుంచి ఉన్న పరిస్థితిలో, ఇటువంటి కబ్జాలున్న పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే పాలసీ మేటర్‌గా పట్టాలివ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—అవి అడవులు పెంచడానికే నిర్ణయించబడ్డాయి.

శ్రీ బి. నరసింహారెడ్డి :—పట్టాలివ్వడానికి .......

మిస్టర్ స్పీకర్ :—I will make the question clear. చెట్లు చేమలు లేని పొలములు కొన్ని సంవత్సరములనుంచి బీదరయితులు సాగు చేసుకుంటున్నారుకదా, కాని అది అడవుల క్రింద ఉన్నందువలన క్లాసిఫికేషను ఇవ్వబడలేదు. అటువంటి భూములకు పట్టాలిచ్చేదానికి ఏమి అభ్యంతరము అంతేనా ?

శ్రీ పి. సుబ్బయ్య :—ఇంకొకటుందండి. ఇదివరకు మేము రిపోర్టు చేశాము. 1964 పూర్వం యేరయితులయితే చేసుకుంటున్నారో వారికి పట్టాలిచ్చే దానికి ఆలోచిస్తున్నాం అన్నారు. 1964 నుంచి 68 కి ఉండే వారిపై కేసెస్ పెడితే ఉపసంహరించుకుంటామన్నారు. 1969 లో ప్రవేసిస్తే మేము ఒప్పుకోము. ఆ ఎస్యూరెన్సుకి మీరు చెప్పేదానికి తేడా ఉంది. అందుకేవచ్చింది.

శ్రీ సాగిసూర్యనారాయణ రాజు :—అధ్యక్షా.

Mr. Speaker:—The Chief Minister will please explain the policy of the Government.

That the Government did not realise that repressive measures and counter violence are no solution to separatist Telangana agitation but a genuine leadership should educate the People, ameliorate their economic conditions and unite them on the basis of working class and peasant unity isolating the political opportunists and anti-social elements.

Add the following at the end :

That the Government has not finalised the Fourth Five Year Plan and the bockward regions of the entire State are kept still underdeveloped inspite of Three Five Year plans.

Add the following at the end :

Regret that the Government has no plan for the relief of unemployed and underemployed in the State.

Add the following at the end :—

Regret to note that the State is ruled by the agents of exploiters, the landlords and capitalists.

Add the following at the end :

That the Government left the poverty stricken hilltribe peoples of Girijans in the grip of landlord exploiters and in the name of eliminating Naxalite violence, itself resorting to brutal repression and firing of innocent people.

Add the following at the end :—

That the conditions of the working class in tha State is deplorable, elementary trade union rights are trampled upon, unfair labour practices are being encouraged, the shortsighted employers in textiles, jute, sugar, cement and other industries are resorting to vindictive and repressive measures against the workers and the Government is not assuring enough protection for the rights of the workers.

Add the following at the end :

That the Municipal Administration in the State is inefficient and needs total overhauling.

Add the following at the end :—

Regret the failure of the Government and Osmania University to function the educational institutions putting the young people to loss of studies for the last eight months.

Add the following at the end :—

That the Address did not mention that the expansion of the Andhra Pradesh Ministry is a loss to tax payers money.

Add the following at the end :—

That the Address did not make any assurance for the happiness, advancement and prosperity of the poople of Andhra Pradesh.

Mr. Speaker :—Amendments moved.

శ్రీ ఆర్. మహానంద :— I beg to move : తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"తెలంగాణాకు యిప్పటివరకు పెద్ద మనుష్యుల వప్పందం అమలు జరుపుటలో కొన్ని పొరపాట్లు జరిగినందుకు చింతించుతూ"............

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"ప్రధాని సూచించిన అష్టసూత్రప్రణాళికను వెన్వెంటనే అమలు జరుపుటలోను, మిగులు నిధులు తెల్పుటలోను కొంత జాప్యం జరిగినందులకు, జరుగుచున్నందులకు కొంత విచారం కలుగుచున్నది.

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

ఆంధ్రప్రాంతంకు చెందిన వుద్యోగ కుటుంబాలు యీ సందర్భములో అమిత బాధలకు గురియగుటయేగాక, తీవ్ర మానసిక వ్యధకులోనైన సంగతి

ప్రభుత్వం గమనించినా, గూండాల స్వైరవిహారంలో వారికి కావలసినంత రక్షణ కల్పించలేకపోయినందులకు ప్రభుత్వానికి బాధ లేకపోలేదు."

28. తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"నక్సలైట్ల పేరుతో సంఘ వ్యతిరేక శక్తులక్కడక్కడ తలెత్తి ప్రజల భయభ్రాంతుల చేయు వదంతులు కల్పించి, ధనవంతుల, తదితరుల దోచుకొన చేయు ప్రయత్నాల ప్రభుత్వం గమనించలేకపోలేదు."

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి:

"కాని కొన్నిచోట్ల విచక్షణా రహితంగా పోలీసులు అమాయక ప్రజల హింసించినట్లున్ను. అమాయకులు వీరి కాల్పుల కెరయైనట్లు వచ్చిన ఫిర్యాదుల ప్రభుత్వ దృష్టిలో వున్నవి."

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి:

"నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలో తుఫానువల్ల వేలకొలది యిండ్లు, వేలకొలది పశువులు నష్టపడి ప్రజలకు కలిగిన విపరీత నష్టము ప్రభుత్వము గమనించింది."

Mr· Speaker:— Amendments moved: Now the House will resume discussion on the Governor's Adress.

[ Mr. Deputy Speaker in the Chair ]

శ్రీ ఎస్. రాములు (చెక్కలి) :—అధ్యక్షా! రాష్ట్రములో గత ఎనిమిది నెలల నుంచీ కూడా హింస, అశాంతి, అరాచకం, స్వైర విహారం చేస్తూ, శాంతి భద్రతలకు ప్రమాదం వాటిల్లి, ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా, ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రోజులు గడుపుతున్నారు. గవర్నరు గారి అడ్రెసు వస్తుందన్నప్పుడు అది ఎంతో ఆశాజనకంగా వుంటుందని, సమస్యలు పరిష్కారమవుతాయని ఎదురుచూశాము. కాని గవర్నరుగారి ప్రసంగములో దినదినం వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే విషయాలే తప్ప ప్రత్యేకమైన విషయాలేమీ లేవు ఈ సమస్యా పరిష్కారాన్ని గూర్చి వారు ప్రస్తావించనేలేదు. ఈనాడు శాసన సభలో గవర్నరుగారు యిచ్చే అడ్రెసులో ఏమీ ప్రత్యేకత లేకపోవడము చాలా విచారించవలసిన విషయము. దినదినం వార్తా పత్రికలలో చదివిన విషయాలనే వారు తమ ప్రసంగంలో ఉటంకించారు తప్ప వారి ప్రసంగములో యింకే ప్రత్యేక విషయాలూ లేవు. ఇది చాలా విచారకరమైన విషయం. ఈనాడు రాష్ట్రములో ఒక ప్రక్కన తెలంగాణా ఉద్యమము, మరో ప్రక్కన ప్రకృతి వైపరీత్యము. శ్రీకాకుళం జిల్లా, మరొక ప్రాంతములో నక్సలైట్స్ బెడద వీటన్నింటివలనా దేశంలో శాంతి భద్రతలకు ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినాయనే సంగతి మనకందరికీ తెలుసు. అయితే యీనాడు దేశములో తిరిగి శాంతి భద్రతలను నెలకొల్పడానికి పోలీసు బలము ఉపయోగించాలా, లేక యీ సమస్యల యొక్క మూలకారణాలలోనికి పోయి. వాటిని నిర్మూలించడానికి ప్రయత్నించాలా? అనే ఆలోచన మన ప్రభుత్వములో కనబడడము లేదు. ఇప్పటికీ యీ తెలంగాణా సమస్యకు సంబంధించి పరిష్కార మార్గాన్ని కనుకొనలేదు. ఎంతసేపూ పోలీసు బందోబస్తు ఎక్కువ చేసుకుంటూ పోవడము తప్ప అసలు యీ సమస్య యొక్క మూలకారణాలేమిటి? వాటిని ఏ విధముగా

పరిష్కారము చేద్దామనే ఆలోచన ప్రభుత్వములో కనబడడం లేదు. వి. బి. రాజు గారు మాట్లాడుతూ ఆంధ్రులు త్యాగాలు చేసి తెలంగాణాకు సహాయపడాలి అన్నారు. వారు అనే త్యాగాలు ఏమిటో స్పష్టముగా చెబితే బాగుంటుంది. ఏ కార్యక్రమం అమలు చేయాలనుకున్నప్పటికి, ప్రతిపక్షం దాని రూపు రేఖలు దిద్దలేదు; ప్రధానమైన కాంగ్రెసు పక్షం, మంత్రివర్గంలో వున్న కాంగ్రెసు పెద్దలు దానికి రూపు రేఖలు దిద్ది అమలుచేయవలసివుంటుంది. కాని వారేమంటున్నారు? ఆంధ్రులు ముందుకు వచ్చి త్యాగాలు చేయాలి అంటున్నారు; ఈ సమయములో రాయలసీమవారు తమకు డెవలప్ మెంటు బోర్డు ఎందుకు అడుగుతున్నారు? అంటున్నారు. వారికి నేను మనవిజేసేదేమంటే— రాయలసీమవారు, యీ కరువుతో బాధపడుతూ, అనేక రకాలైన యిబ్బందులు పడుతూ, ఘోరమైన బాధలుపడుతూ యింక విధిలేక యీ విధంగా అడుగుతున్నారు; అంతేగాని, తెలంగాణావారిని చూసి రాయలసీమవారు యీ విధంగా అడుగుతున్నారని ఆక్రోశంగాని, ఆవేశంగాని తెలంగాణావారికి వుండకూడదని మనవిజేస్తున్నాను. అదే విధముగా ఆంధ్రులు ఏ విధమైన త్యాగాలు చేయాలో కూడా వారు విస్పష్టంగా చెప్పవలసి వుంటుందని మనవి జేస్తున్నాను. ఇది ఏ విధంగా వున్నదంటే—'మేము తెలంగాణా కొరకు పోరాడుతున్నాం; కాని, మేము దానిని సాధించుకోలేక పోయినాము; మీరు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని కోరండి; ఆ విధంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు ఆందోళన చేస్తేతప్ప తెలంగాణా సమస్య పరిష్కారం కాదు' అని యిన్ డైరెక్టుగా మమ్ములను హెచ్చరిస్తున్నట్లుగా వున్నది. ఆ విషయాన్నికూడా విస్పష్టంగా వారిని చెప్పమనండి. వి. బి. రాజుగారు విస్పష్టంగా ఆ విషయం చెప్పాలి. దానికి మేముకూడా సిద్ధంగా వుంటాము. మేము మా ప్రజలకు ఆ విషయాలు చెప్పడానికి వీలవుతుంది. అందువలన, తెలంగాణా సమస్యా పరిష్కారానికి వారెవరూ సహాయం చెయ్యరు అనే భావంతో వుండవద్దని మనవి జేస్తున్నాను. కనుక వారిని ఆ విషయాలనుగూర్చి విస్పష్టంగా చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను. ఇక్కడ ఉద్యోగం చేస్తున్న ఆంధ్రప్రాంతంవారు— 'మమ్మల్ని తరలించదలచుకున్నట్లయితే, మేముకూడా వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నాం; అక్కడయితే మా పెళ్ళాం పిల్లలం గుండెపై చెయ్యి వేసుకొని నిద్రపోతాం' అనుకుంటున్నారు. అయితే యీనాడు యిక్కడ ఆంధ్రప్రాంతం నుండి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నవారు యీ విధంగా భయభ్రాంతులై, గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకొని వుండడానికి, యీ తెలంగాణా సమస్యరావడానికి కారకులు ఎవరు ? ఈ కాంగ్రెసు ప్రభుత్వం కాదా? అని నేను అడుగుతున్నాను. ఈ కాంగ్రెసు ప్రభుత్వం కేంద్రంలోనయితేనేమి, రాష్ట్రంలోనైతేనేమి సమస్యలు ఆవిర్భవించేందుకు అవకాశమిచ్చి, ఆ తరువాత ప్రతిపక్షాన్ని లేక ప్రజలను త్యాగాలు చేయమని అడగడం ఏ విధంగా సమంజసమవుతుంది ? అసలు ఆ త్యాగాలు ఏమిటో విస్పష్టంగా చెప్పండి. కాని, అదేమిటో స్పష్టంగా చెప్పరు. ఇది సబబు కాదని నేను మీ ద్వారా వారికి మనవిజేస్తున్నాను.

ఈనాడు, రాష్ట్రంలో, ముఖ్యంగా నక్సలైట్ల బెడద వున్నది. మా శ్రీకాకుళం జిల్లా రెండు సంవత్సరాలుగా కరువుతో బాధపడి, మొన్న

తుఫానుకు కూడా గురియైనది. ఇప్పుడు నక్సలైట్లను బలి అవుతున్నారని చెప్పక తప్పదు. అయితే వారు యీ పద్ధతులను విధిలేక అనుసరిస్తున్నారని చెప్పిన మిత్రులు కొందరు వున్నారు. వీరు ఎప్పటికైనా వీరి పద్ధతులూ ఆ దారినే పడతారు కాబట్టి వారావిధంగా అనడంలో ఆశ్చర్యమేమీలేదు. రామాయణగాధ విన్నప్పుడు రాక్షసులు వున్నారా? అనే అనుమానం కలిగింది. కాని, యిప్పుడు నక్సలైట్ల కార్యకలాపాలు చూసిన తరువాత ఆనాడూ, యీనాడూ రాక్షసులు తప్పకుండా వున్నారనే విషయం మనకు తెలుస్తుంది. వీరు చేస్తున్నవి రాక్షస కృత్యాలు అనేది నగ్నసత్యం. ఆనాడు, రామాయణ కాలంలో నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి యుద్ధం సంభవించినది. రాముడు ప్రజాస్వామ్య వాదిగా ఆ యుద్ధం జరిగింది. అదేవిధంగా యీనాడుకూడా నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి యుద్ధం జరుగుతున్నది. ఈ యుద్ధానికి అనేక కారణాలు చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో, నా నియోజక వర్గంలో ఎటువంటి రాక్షస కృత్యాలు జరిగాయో చెప్పాలనుకుంటున్నారు. అక్కుపల్లి గ్రామంలో జూన్ 19 వ తారీఖున హత్య చేశారు. హత్య కాబడిన వ్యక్తి వ్యవహారదక్షుడేమీ కాదు. దోపిడీ చేసేవాడు కాదు. ముగ్గురు అన్నదమ్ములలో చిన్నవాడు. ఇద్దరుపోతే, అక్కడ వుండేవాడిని, వెళ్ళి తలుపులు గండ్రగొడ్డలితో పగులగొట్టి, ఆ వ్యక్తిని నక్సలైట్ స్త్రీ కత్తితో పొడిస్తే, నక్సలైట్ నాయకుడు గండ్రగొడ్డలితో మెడ ముక్క ముక్కలుచేసి, నరికినారు. అదేవిధంగా, మరొకచోట చాలా పేదవాడొకడను యీ నక్సలైట్ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తుంటే వాడిని చంపిన విధంవున్నది. మరొకదగ్గర ఒక వ్యక్తిని నరికి, అతని తల ద్వారానికి వేలాడగట్టారు. అది ఆర్థిక, సాంఘిక రంగాలలో వెనుకబడిన ప్రాంతం. దానిని అవకాశంగా తీసుకుని యీనక్సలైట్స్ వారిని వలలో వేసుకొంటున్నారు

شری سلطان صلاح الدین اویسی (حارمینار) اسپیکرسر - آج ہمارے تلنگانہ میں جو صورت حال درپیش ہے ٦ ، ۵ مہینے سے مسلسل اس تعلق سے احتجاج ہورہا ہے۔ جو سیف گارڈز تلنگانہ کو دیئے گئے تھے - اس تعلق سے ۱۳ برس سے مسلسل ناانصافیاں ہوئیں اسکے نتیجہ میں ایک چیز جو دبی ہوئی تھی وہ ایک دم ابھر کر آگئی - اس کے کچھ دن بعد ایک نئی صورت حال پیدا ہوئی کہ علحدہ تلنگانہ ہونا چاہئے - ۱۳ برس سے جو ناانصافیاں ہورہی ہیں ہم اسکو اب برداشت نہیں کرسکتے - لہذا ہمارے مسئلہ کا حل صرف تلنگانہ کے اندر ہی ہوسکتا ہے۔ یہ دو مکتب خیال ہیں اور اسکے اندر دو گروپ تقسیم ہوئے ہیں - لیکن جہاں تک ہم غور کرتے ہیں وہاں پر یہ سوال پیدا ہوتا ہے کہ جب ایک زبان کے دو آدمی علحدہ ہوجاسکتے ہیں تو پھر ہم جو زبان جدا رکھتے ہیں ان کے لئے آخر کیا ہے۔ تلگو کے دو اسٹیٹ تو پھر اردو کے لئے بھی کیا کوئی اسٹیٹ ہوگا - جب ایک زبان ہونے کے باوجود ساتھ نہیں رہ سکتے تو پھر یہاں کے (۵۰) لاکھ آدمیوں کو غور کرنا پڑتا ہے کہ آخر ان کا مستقبل کیا ہوگا - جہاں تک تلنگانہ اور آندھرا کا تعلق ہے اس تعلق سے ہماری پالیسی نیوٹرل ہے ہم اس بھٹی میں پڑنا نہیں چاہتے کہ خواہ مخواہ نہ کسی کی

مخالف هو اور نه کسی کی موافقت ـ لیکن میں نے یه بات کہی هےکه جب ظلم او ناانصافی هوئی هے تو ظلم اور ناانصافی کا کوئی پیمانه هونا چاهئے ـ جتنے مظلوم هیں اور جن لوگوں کے ساتھ ناانصافی هوئی وه سب ایک جگه بیٹھیں اور اسکے کے لئے جدوجہد کریں ـ لیکن هم غور کرتے هیں تو معلوم هوتا هے که ۱۲ برس کی ناانصافی کے لئے تو سب کچھ هے لیکن ۲۰ ، ۲۲ برس سے جو لوگ موت کے سایه میں زندگی گزار رهے هیں ان کے لئے کسی طرف سے بھی کوئی آواز نہیں هے۔ جہاں تک ناانصافی کا تعلق هے اس کے متعلق دو رائے نہیں هوسکتیں ـ خود چیف منسٹر صاحب اور پرائم منسٹر صاحب کہتے هیں که تلنگانه والوں کے ساتھ ناانصافی هوئی هے۔ اس کے متعلق دو رائے نہیں هوسکتیں ـ لیکن جب تلنگانه کا مسئله آیا تو اسمیں هما رے تعلق سے کیا هوا ـ ناانصافی هوئی تو کیا هوئی ـ تلنگانه کا پیسه آندهرا میں صرف کیا گیا ٹھیک هے۔ اس سے اختلاف نہیں هے۔ یه بڑی ناانصافی هوئی لیکن هم جو فٹ پاتھ پر دم توڑ رهے هیں اور ( ۷۰ ) هزار آدمی رکسا چلا رهے هیں ـ تو اس ناانصافی اور ظلم کو بھی تولا جائے که کون زیاده مظلوم هے۔ کون زیاده پسمانده هے۔ تو معلوم هوتا هےکه ان کے لئے کہیں بھی کچھ نظر نہیں آتا ـ هم جب اس طرف دیکھتے هیں تو مایوسی هوتی هے۔ جب یه صورت حال هے اور اس قسم کی چیزیں هورهی هیں تو اس مسئله میں هم کو الجھنے کی ضرورت نہیں هے۔ همارے مسائل هی همارے لئے بہت هیں ـ لیکن هماری غیر جانبداری منفی نہیں بلکه مثبت هے۔ جب همارا شہر متاثر هورها هے تو هم خاموش تماشائی نہیں ره سکتے ۸ مہینے سے طلباء مدارس کو نہیں جارهے هیں مدرسے بند هیں ـ مجھے بڑے دکھ کے ساتھ کہنا پڑتا هےکه جہاں تک پس رها هے غریب طبقه هی پس رها هے۔ آج حیدرآباد میں ایک وه مدرسه بھی هے۔ جو کسی وقت جاگیردار کالج کہلاتا تھا ـ یه طے هوا که یه جاگیرداری دور کی نشانی هے اسلئے اسکو مٹادیا جائے ـ لیکن صرف نام بدلا گیا ـ فیس اس زمانه سے بھی زیاده لیجاتی هے۔ وهاں آج کل ان کے لڑکے تعلیم پاتے هیں جو بڑی بڑی کرسیوں پر هیں ـ وهاں بڑے بڑے سیاستدانوں کے لڑکے تعلیم پاتے هیں ـ وه اسکول آج تک بند نہیں هوا ـ وهاں پر کسی قسم کی هڑتال نہیں هوئی ـ وهاں پر گورنمنٹ آرڈر نہیں گیا که اسکو بند کردیا جائے بند کردیئے جاتے هیں ـ تو غریب اسکولس بند کردیئے جاتے هیں ـ مرتے هیں تو غریب مرتے هیں یه عجیب و غریب چیز هے۔ میں نے جب اس اسکول کے لڑکوں کی فہرست دیکھی تو معلوم هوا که وهاں همارے قائدین اور همارے لیڈروں کے لڑکے تعلیم پاتے هیں ـ اگر اس اسکول کو بند کردیا جائے تو وهاں کے لڑکوں کا نقصان هوگا ـ لہذا وهاں کسی کا ایجٹیشن نہیں هونا چاهئے ـ اس عجیب وه غریب صورت حال کو ختم کرنا چاهئے ـ میں مزید الجھنوں میں گئے بغیر یه کہونگا که یه مسئله اب اس درجه پر آچکا هے جہاں سنٹرل گورنمنٹ هی کچھ کرسکتی هے۔ سنٹرل گورنمنٹ هی تلنگانه بناسکتی هے۔ سیف گارڈز ختم هونے کے بعد جو تلخیاں پیدا هوئیں اسکے لئے کیا متبادل طریقه اختیار کیا جائے ـ تاکه تلنگانه کے حقوق کی حفاظت هوسکے یه چیز بھی سنٹرل گورنمنٹ هی کرسکتی هے لیکن افسوس

کی بات ہے کہ سنٹرل گورنمنٹ خاموش تماشائی بنی ہوئی ہے۔ وہ اس مسئلہ میں کیا کرنا چاہتی ہے۔ وہ آج تک کھلے ذہن کے ساتھ ہمارے سامنے نہیں آیا۔ یہ کہاجاتا ہے کہ ایجیٹیشن کی وجہ سے تشدد ابھر رہا ہے۔ لیکن میں یہ کہونگا کہ سنٹرل گورنمنٹ کی پالیسی کے نتیجہ میں ہی آج یہ تشدد ابھر رہا ہے۔ اس کو ختم کرنے کے لئے بہ ہر حال کوئی قدم اٹھانا چاہئیے۔ اس کے ساتھ ساتھ یہاں پر جو مظلوم طبقے رہتے ہیں ان کے مسائل کو بھی حل کرنے کی کوشش کیجانی چاہئیے۔ جسمیں ہم بھی ہیں۔ میں چاہتا ہوں کہ اس تعلق سے جلد از جلد کوئی چیز سامنے لائی جاتی تاکہ لوگوں کو مطمئن کیاجاسکتا۔ لیکن آج ہمارے سامنے کوئی چیز نہیں ہے۔ صرف الفاظ کے الٹ پھیر سے کرناچاہینگے تو میں سمجھتا ہوں کہ کچھ بھی نہیں ہوسکتا۔ میں کہونگا کہ کسی مسئلہ کے حل کے لئے ایک واضح پالیسی ہوناچاہئیے۔ سوال یہ ہے کہ ہم کس اصول کو پسند کرتے ہیں کیا ہم گاندھیائی اصول کو پسند کرتے ہیں یا تشدد کے اصول کو پسند کرتے ہیں۔ مجھ سے رائے میں اختلاف ہوسکتا ہے۔ ناگی ریڈی صاحب ہیں۔ میں ان کی عزت کرتا ہوں۔ انھوں نے کہا کہ میں ڈیموکریسی پر یقین نہیں کرتا تشدد پر کرتا ہوں۔ انھوں نے اسمبلی کی نسست سے استعفاء دےدیا اور چلے گئے۔ لیکن ہم یہاں پر یہ دیکھ رہے ہیں کہ ایک طرف تو گاندھیائی اصول ہیں اور دوسری طرف بم پھٹ رہے ہیں۔ آپ کسی ایک اصول پر عمل کیجئیے۔ طلباء مدرسہ نہ جائیں۔ ٹھیک ہے نہ جائیں ٹھیک ہے۔ دوکانات بند ہوجائیں ٹھیک ہے لیکن میں پوچھتا ہوں کہ ایک ایم۔ ایل۔ اے ہر مہینہ ساڑے تین سو روپیہ جیب میں رکھ کر چلے جاتے ہیں وہ کیوں ریزائن نہیں کرتے۔ آپ کو ایک اصول پر کاربند ہوکر جد و جہد کرنا چاہئیے ورنہ اس تحریک سے عوام میں خود بخود بیزارگی پیدا ہوجائیگی۔

آخر میں میں خاص طور پر یہ کہونگا کہ جو لوگ نظربند ہیں شری بدری وسال پٹی وغیرہ انکو اور دوسروں کو رہا کردیا جائے تو ٹھیک ہوگا۔ اسکے علاوہ یہاں پر مسلمانوں کے مسائل ہیں انکو حل کرنا ضروری ہے۔ پی۔ یس۔ سی۔ میں ایک بھی مسلمان نہیں ہے۔ ھاوزنگ بورڈ میں ایک بھی مسلمان نہیں ہے۔ اتنے بہت سے منسٹر یہاں پر ہیں۔ لیکن ان میں صرف ایک ہی منسٹر مسلمان ہیں۔ اسی طرح آر۔ ٹی۔ سی میں بھی کوئی مسلمان نہیں ہے۔ میں ایک بات اور عرض کرونگا کہ حکومت مسلمانوں کے تعلق سے پیسہ خرچ کرتی ہے۔ سالانہ (۱۰) لاکھ روپیہ انکی بیروزگاری دور کرنے کے لئے رکھے گئے ہیں۔ لیکن یہ پیسہ ایسے لوگوں کے ہاتھوں میں ہے جنکی وجہ سے خود حکومت بد نام ہوتی ہے۔ اس سے فائدہ ہونے کی بجائے پبلک حکومت کے خلاف ہوجاتی ہے۔ میں چاہونگا کہ اس سلسلہ میں اچھا انتظام کیاجائے۔ رکشا والوں پر مظالم کے تعلق سے۔ اردو کے تعلق سے مسائل ہیں ہمارا بھی لحاظ کرنا چاہئیے اور ان مسائل کو حل کرنا چاہئیے۔

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—అధ్యక్షా, ఏమైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1969వ సంవత్సరం చాల గడ్డు సంవత్సరంగా తయారైనది ఇప్పటి వరకు. ఇక ముందు ఎట్లా ఉంటుందో తెలియదు అనుకోండి. జనవరిలో తెలంగాణా ఉద్యమం రావడానికి ముందు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో తుపాను వచ్చి నష్టం జరిగింది. జనవరిలో తెలంగాణా ఉద్యమం రావడం, తరువాత గుంటూరు, కృష్ణా, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలలో తుపాను వల్ల అనేక అవాంఛనీయమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. వీటన్నింటిని తట్టుకుని నిబ్బరంగా ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నందున నేను హృదయ పూర్వకంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తెలంగాణా సమస్య తీసుకోండి. 1956లో కూడా తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరారు. ఆ నాడు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరిన పెద్దలలో కొందరు ఈనాడు విశాలాంధ్ర ఉండాలని కోరుతున్నారు. సంతోషం. ఐతే 1956లో ప్రత్యేక తెలంగాణా కావాలని ఏ శక్తులైతే కోరాయో ఆ శక్తులే ఈనాడు కూడా ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతున్నాయి. ఫ్యూడల్ మనస్తత్వం కల ఆ శక్తులే ఇవి అని మనవి చేస్తున్నాను. వారి ఆసరాతో తెలంగాణా ప్రజలలో అనేకమైన అనుమానాలు కలిగించి ఆంధ్ర ప్రజలు తెలంగాణా ప్రాంతంలోని ఉద్యోగాలన్నీ కొట్టేశారని వీరి డబ్బునంతా తినివేసారని ఆంధ్రులు ఎక్స్‌ప్లాయిటర్స్ అని ప్రజలలో దుమారం రేకెత్తించి తెలుగు ప్రజల మధ్య అభిప్రాయ భేదాలు కలిగించారు. కలిగించిన వారి పేర్లు చెప్పవలసిన అవసరం లేదు. ఎవరు కారకులో కూడ చెప్పవలసిన అవసరం లేదు. ఇది గర్హ్యాపీయమైన విషయం. తెలుగు ప్రజానీకం దీనిని సహించరని మనవి చేస్తున్నాను. సర్వీసెస్ విషయం తీసుకోండి. గెజెటెడ్ ఆఫీసర్ల లెక్కలు తీసుకుంటే తెలంగాణాకు అన్యాయం జరిగిందనేమాట సత్యాబద్ధం అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు పోయిన శాసన సభా సమావేశంలో వివరంగా లెక్కలు చెప్పారు. నాలుగువేల ఉద్యోగాలలో నాన్ ముల్కీలను వేశారని అంటున్నారు. వీటిలో దాదాపు మూడు వేల ఉద్యోగాలు టెక్నికల్ జాబ్స్—నర్సులు, సూపర్‌వైజర్లు, స్టెనోలు, టైపిస్టులు, టీచర్లు. గెజెటెడ్ ఆఫీసరు ఎవరైనా ఆంధ్ర నుంచి ఇక్కడకు వస్తేకూడ తీసుకువచ్చిన పోస్టులు వంటివి 120, 130 ఉంటాయి అంటున్నారు. నర్సులవంటి వాటి విషయంలో బ్రహ్మానందరెడ్డిగారు కాని మరొకరు కాని కావాలని సెలక్టు చేసి వీరి నెత్తిపై రుద్దినది కాదు. కరీంనగరు జిల్లాలో చొక్కారావు చైర్మనుగా ఉండగా నూటికి 95 మందికి వేశారు. వారి ప్రాంతాల అవసరాలను ఆధారంగా చేసుకుని చేసిన దానికి ప్రభుత్వంపై నిందమోపి మాట్లాడటం మంచి పని కాదని మనవి చేస్తున్నాను. తెలంగాణా సర్‌ప్లసులు విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నది అంటున్నారు. వెనుకటి గవర్నరు ప్రసంగంలో 30 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఒప్పుకున్నది. దానిని ఎవరూ డిస్‌ప్యూట్ చేయలేదు ప్రాంతపు ప్రజలు కాదని అనలేదు. ఆంధ్రశాసనసభ్యులుకూడా ఏమీ మాట్లాడలేదు. ఆంధ్ర ప్రజానీకం సాక్రిఫైస్ చేయాలంటున్నారు. ఈ విధంగా ఏమీ మాట్లాడకుండా ఊరుకోడం సాక్రిఫైస్ కాదా అని అడుగుతున్నాను. మొదట ఐదు సంవత్సరాలకు ఇచ్చిన రక్షణలు పది సంవత్సరాలకు ఇప్పుడు 15 సంవత్సరాలకు

హాడిగించినప్పటికి ఆంధ్రప్రాంతంలో ఎవరూ, ఏ శాసన సభ్యుడూ, ఇది కాదని, క్రమమని అన్నవారు లేరు. ఇది సాక్రిఫైస్ కాదా అని అడుగుతున్నాను. 30 కోట్లు అని చెప్పిన లెక్కలు తప్పు అని ప్రభుత్వ లెక్కలు తప్పు అని పెద్ద ఎకనమిస్టును పెట్టి లెక్కలు తేల్చాలంటే అఖిలపక్ష ఒడంబడిక ప్రకారం కుమార్ లలిత్ గారిని వేసారు. ఇది బ్రహ్మానందరెడ్డిగారు కాని ఆంధ్ర ప్రాంతంవారు కాని చేసినది కాదు. తెలంగాణా సభ్యులు కోరితేనే లలిత్ గారిని వేసారు వారు ఒక నిర్ణయానికి వచ్చారు. అదికూడా కాదన్నారు. ఆ వివరాలలోనికి పోను. కాని ఎక్కడో విజయవాడలో పాలు కొని ఇక్కడ అమ్మితే విజయవాడలో అంటే ఆంధ్రలో ఖర్చు, ఇక్కడ ఆదాయం. అట్లాగే బియ్యం విషయంలోను ఫర్టిలైజర్ల విషయంలోను జరిగిందంటే ఏమని అనుకోవాలి. మేము బాధ పడడంలేదు. తెలంగాణా వెనుకబడింది కాబట్టి ఎక్కువ ఖర్చుచేస్తే మాకేమీ విచారం లేదు. తప్పకుండా చేయవలసిందే. అందుకు ఆంధ్రులెవరికి బాధకాని తెలిసికాని లేదు. తెలంగాణా డబ్బు అంతా ఆంధ్రవాళ్ళు తినివేసారంటేనే లెక్కలు గురించి కొంచెం చెప్పవలసి ఉంటుంది. ఆంధ్రవాళ్లు ఎక్స్‌ప్లాయిటర్సు అనే వారికి నేను సమాధానం చెబుతున్నాను. We did not exploit the situation in Telangana. ఈ స్లోగను మానివేయండి. ఇటువంటి స్లోగన్సువల్ల తెలుగు ప్రజానీకంమధ్య విరోధాలు కలిగించటం మంచిదికాదు. లలిత్ గారు చెప్పిన 28 కోట్లకూడా సరిపడక రివెన్యూ సర్‌ప్లస్‌లో సగం అని క్రొత్త థియరీ లేవదీసారు. The revenue deficit of Andhra should be treated as Telangana Surpluses. 12 కోట్ల సెక్యూరిటీలు అన్నారు. The security is never a surplus definitely. ప్రపంచ చరిత్రలో ఎక్కడ చూచినా సర్‌ప్లసుల క్రింద సెక్యూరిటీలు రావు. ఈ లెక్కలు తేల్చుకోవాలంటే సరియైన అక్కౌంటింగ్ ప్రిన్సిపల్సు ప్రకారం తేల్చుకోవాలి. సూటిగా ఒక ప్రశ్న వేస్తాను. అసలు వీటన్నింటికి ఆధారం ఏమిటి? 1956 లో జరిగిన పెద్దమనుష్యుల ఒప్పందమే కదా. దాని ప్రకారమే కదా రీజినియల్ కమిటీవారు అడిగేది. 1956 ఒప్పం దానికి విరుద్ధంగా రీజినియల్ కమిటీవారు సర్వీసెస్ గురించి సర్‌ప్లసులు గురించి ఫైనాన్సుల గురించి చర్చించడమేకాక ఈ విషయాలు రీజినియల్ కమిటీకి గవర్నమెంటుకు సంబంధించినవేకాని ఆంధ్ర ప్రజానీకానికి సంబంధంలేదు, వారు మాట్లాడడానికి వీలులేదు, మాట్లాడితే సాక్రిఫైసులో లోపం ఉందని చెప్పే వ్యక్తులతో ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదు. సర్‌ప్లసులను స్ట్రిక్టు అక్కౌంటింగ్ ప్రిన్సిపల్సు ప్రకారం నిర్ణయం చేయండి ఇక్కడ అభివృద్ధికి ఎంతైనా ఖర్చుచేయవచ్చును. అది వేరే విషయం. ఎవరు కాదనేవారు లేరు. పోచంపాడు ఐనా రామగుండంలోఐనా చిన్నకార్ల ఫాక్టరీకిఐనా దేనికైనా ఖర్చు చేయండి మాకు అభ్యంతరం లేదు. ఎక్కడైనా ఆంధ్రలోనైనా తెలంగాణాలోనైనా ఏది వచ్చినా తెలుగుజాతికి వచ్చిందని గర్వపడతాము తప్ప తెలంగాణా అని కాని విశాఖపట్నం అనికాని తిరుపతి అని కాని మాకు బాధలేదు. Let me say that we are prepared to say now that we spent more in Telangana. We are least bothered as it is a backward area. They can spend not only 33⅓% as they are entitled. We have already spent 40% during the recent Five-year plans.

ఆ విషయంలో ఆంధ్ర ప్రాంత శాసన సభ్యులు విచారించడం లేదు. అంతకంటె ఏమి త్యాగం కావాలి? What other sacrifices you need? Let me tell the sacrifices which have been made. Even we are prepared to say it now Let the Governmeut spend more in Telanga a, we are least bothered, as it is a backward area; let them spend not only 33-1/3 per cent to which in fact the Government has spent in the recent Five-Year Plan. ఇవన్నీ లెక్కలు ఆధారం చేసుకుంటే నేను డిటెయిల్సులోకి పోతే చాలా ఉన్నా గత మూడు ప్లానులు చూడండి. They are entitled to 33-1/3 per cent, but the Government have spent about 44 per cent. This nobody should forget. Should we feel about it? It is a fact the Government have spent 38 per cent. The Government have spent in the second plan period about 35.1 per cent. Did we object? So far as the development of Telangana is concerned, this slogan that Andhras are exploiting Telangana and Andhras are obstructing integration of Telangana and Andhra, is a most dangerous slogan I want Telangana legislators and others to understand the problem, that Andhras have not exploited Telangana and that Andhras are prepared to sacrifice for their development. ప్రజల దగ్గరకు పోయి చెప్పండి. ఈ స్లోగన్ మానాలని మనవిచేస్తున్నాను. ఆ యిష్యూస్ ఉన్నాయి. సర్వీసెస్ గురించి చెప్పాను. సర్‌ప్లసెస్ గురించి చెప్పాను. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ మార్చాలన్నారు. What is this? When the Parliament and the Prime Minister announced the terms of reference of Bhargava Committee and when once it has been agreed upon, now it is strange to say that the terms of reference should be changed; now that Committee have completed the enquiry and they are going to submit their report. Why should they change the terms of reference during the pendency of enquiry? Why did they not raise it earlier? ఇంకొక క్రొత్త సిద్ధాంతం మాట్లాడుతున్నారు. రీజియనల్ కమిటీకి ప్రభుత్వానికి మధ్య వ్యవహారం గాని యితరులకు జోక్యం లేదంటున్నారు. డబ్బులకి సంబంధించిన పవరు రీజియనలు కమిటీకి ఎక్కడ ఉంది? I am directly putting the question. It is the original agreement. It is the whole of Andhra Pradesh and the Legislature of Ahdhra Pradesh that are entitled to discuss about these finances. Even in regard to services also, they are not entitled. But they can represent and we are not objecting to it. To say, 'you have no right to speak; you are doing all injustices to Telangana', that is a very bad logic. If you say that we are not to discuss the Telangana safeguards affecting 3 crores of people, is it justifiable on your part to say like that? I feel that it is not desirable at the present juncture to think in terms of widening the terms of reference of Bhargava Committee. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారు. May I request the Government and the Home Ministry in the Government of India not to alter the terms of r: e-rence of Bhargava Committee? Where is the necessity? Why did they not raise it even before the enquiry started? కోడ్ ఆఫ్ కాండక్ట్ మంత్రులకు, శాసన సభ్యులకు అవసరమని భావిస్తున్నాను. There should be a Code of Conduct for all Ministers and the Members of the Legislature. ఇప్పుడు చూస్తున్నాం. కేరళలో చూస్తున్నాం. ఇతర రాష్ట్రాలలో

చూస్తున్నాం. మిస్‌ప్రాప్రియేషన్ చార్జెస్ ఒకరిమీద ఒకరు చేసుకుంటున్నారు. We are going through a period of transition stage in democracy. I feel, even at least now, the present ministers have to place their properties, their brothers' properties, wives' properties, shares in companies, and shares in transport, etc. I request the Government to take this into consideration and place the details of properties of Ministers including Members on the table of the House; It is desirable. మనం భూ సంస్కరణలు అమలు జరిగాయని చెబుతున్నాం. ఆంధ్రలో తెలంగాణాలో జరిపినామని చెబుతున్నాము. ఎన్ని వేల ఎకరాలు పేదలకు పంచినారు? కో ఆపరేటివు ఫార్మింగుక్రింద ఎన్ని ఎకరాలు తీసుకు వచ్చినారు? సాధించగలిగింది ఏమిటి? భూసంస్కరణలు వస్తాయని ముందుగానే పంపకాలు వ్రాసి పారేశారు. భూ సంస్కరణలు వచ్చినప్పటికి ఎంతమంది పేద ప్రజలకు పంచి పెట్టారు?

శ్రీ ఆర్. మహానంద :— ఇతర జిల్లాలలో కాంగ్రెసువారు తొందరగా పంపకం చేసినారు.

శ్రీ జి. వెంకటరెడ్డి : — తెలంగాణాలో టెనన్సీ ఆక్టు ప్రోగ్రెసివ్‌గా ఉంది. ఆంధ్రప్రాంతంలో టెనన్సీ ఆక్టు ఆ విధముగా లేదు. వయా మీడియాగా ఒక ఆక్టు తీసకువచ్చి సమస్యను పరిష్కరించాలి. మధ్య తరగతి రైతాంగానికి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను, సైక్లోను సందర్భంలో శాసనసభ్యులకంటె ప్రజా ప్రతినిధులకంటె తొందరగా రివిన్యూడిపార్టుమెంటు మూవ్ అయినది కాబట్టి వారిని అభినందిస్తున్నాను. ఇంకా వారిలో బ్యూరోక్రాటిక్ అవుట్‌లుక్ మారవలసి ఉంది. ఐ.సి.ఎస్. ఆఫీసర్సు తాము ప్రజాసేవకులమనే ఔట్ లుక్‌తో వ్యవహరించవలసి ఉంది. జాయంటు పట్టాలకు సంబంధించి వారికి అప్పులు యివ్వాలని నేను అప్లికేషను పెట్టుకుంటే నా ఎదుట ఆర్డరు వేసినారు. అవి కలెక్టరుకి కమ్యూనికేటు కాలేదు. డబ్బు యివ్వలేదు. ఇమ్మీడియేటుగా పరిశీలించి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసినదని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— జాయింట్ పట్టాలో అందరూ అంగీకరిస్తేగాని లోన్సు దొరకవు. వారు చెప్పిన విధముగా ఆర్డర్సు ఉంటే చెప్పమనండి.

శ్రీ జి. వెంకటరెడ్డి: —చీఫ్ మినిస్టరుగారు చెప్పిన విషయం. Most affected area is my area. I congratulate the Revenue Department in this respect for their zeal and temperment in dealing with the situation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆర్డరు ఉంటే చూపించండి. ఊర్లకు పోయి చెప్పుకుంటాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :—మూడవ తారీఖున వ్రాసినారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పినప్పుడు దీని గురించి క్లారిఫికేషన్ అడగవచ్చును.

శ్రీ జి. వెంకటరెడ్డి :—జాయంటు పట్టాదారులకు లోన్సు యివ్వడంలో సౌకర్యం కలిగించారు. That is the order passed by the Chief Minister

and if that order it not communicated, let us ask for it. I am telling the Chief Minister, relief has not gone to them so far. Excepting the agricultural loans of Rs. 100 for fertilizer, etc after two months the relief is not much. If at all any agricultural loans are given for reclamation purposes, it is only 10 percent. I request the Government to expedite the matter and see that justice is done to the ryots.

డాక్టరు టి. ఎస్. మూర్తి (వరంగల్లు):—అధ్యక్షా, గవర్నరు ప్రసంగము చూసినప్పుడు ఆ ప్రసంగంలో ప్రభుత్వం యొక్క పాలసీలు ఏమిటో వారు ఈ సెషనులో ఏమేమి చేయదలచుకున్నారో దాని గురించి చెబుతారని ఆశిస్తాం. కాని గవర్నరు ప్రసంగం చదివితే అది విషాద గీతిలా కనిపిస్తున్నది. ఒక రిగ్మ రోల్. మొదట తెలంగాణా సమస్య. దాని గురించి వచ్చిన బాధ. తరువాత వరదలైట్సు వల్ల వచ్చిన బాధ. తరువాత సైక్లోన్ దానివల్ల వచ్చిన బాధ. వెనుకటి ఫిగర్సు కొన్ని చెప్పడం తప్పితే మరొక ముక్క ఏమీ కనిపించడంలేదు. ఇది మన విషయంలోనే గాదు. ఈమధ్యను గవర్నరు ప్రసంగాలన్నీ ఆ విధముగా నడుస్తున్నాయి. దానికి ఒకటే కారణం అనుకుంటున్నాను. కాంగ్రెసు ప్రభుత్వాలు మొదటి నుంచి చెప్పింది ఒకటి, చేసేది ఒకటి. రిజల్యూషన్సు పాసు చేయడం ఒకటి, అమలులో పెట్టేది ఒకటి అందుచేత మభ్యపెట్టడం కోసం కాగితం మీద చెప్పకుండా ఉండడం కోసం ఏదో ఒక విధమైన ఆలాపన చేయడం జరుగుతున్నది కాని కమిట్ చేసుకునే పరిస్థితిలో వారు లేరు. ఎందుకంటే వారు చెప్పేదానికి చేసేదానికి ఆ అంతరము వుంది అనేదానిని ఋజువు చేయడానికి గవర్నరుగారి ప్రసంగాన్ని ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. ఇదే మన దేశములో వున్న క్లిష్ట పరిస్థితికి మూలకారణమని మనవి చేస్తున్నాను. 20 సంవత్సరాల పరిపాలన తరువాత ప్రతి రాష్ట్రంలో అల్లకల్లోలము ఎందుచేత కలుగుతున్నది? ఆర్థిక సంక్షోభము మూలకారణమని చెప్పకతప్పదు. సెక్షనుకు సెక్షనుకు అంతరాలు పెరిగిపోవడము, నిరుద్యోగ సమస్య పెరిగి దానివల్ల ఫ్రస్ట్రేషన్ పెరగడము, ప్రతిచోట అక్కడున్న కారణాలను పురస్కరించుకొని ఆ విధంగా సంక్షోభము కలగడము జరుగుతున్నది. అది వెస్టు బెంగాలులోగాని, ఆంధ్రప్రదేశ్‌లోగాని, కేరళలోగాని ఎక్కడైనాకాని మూలకారణము ఆర్థిక సంక్షోభము అని చెప్పకతప్పదు. అక్కడున్న పరిస్థితులను బట్టి ఒక విధంగా పైకి లేచి వుండవచ్చును. కాంగ్రెసు పాలనలో వున్న అవకతవకల వల్ల ఈ అల్లర్లు చెలరేగుతున్నవి. తెలంగాణా పరిస్థితి గురించి ఒక్కటే మనవి చేయదలచుకొన్నాను. ఈ ఉద్యమాన్ని అర్బన్స్ లేపారా ! ఎవరు లేపారు అని మొదట ఒకటి, రెండు నెలలు ఉద్భవించి వుండవచ్చును కాని ఇప్పుడు దానికి ఎంత మాత్రము తావులేదు అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వముకాని, దానికి సంబంధించినవారుగాని దీనిని గుర్తించకపోతే కళ్ళు వుండి కూడ చూడనివారిని ఏమీ చేయలేమని మనవిచేయవలసివుంటుంది. ఇప్పుడున్న పరిస్థితులలో అర్బన్స్ సమస్య కాదు. ప్రజల హృదయాలలో హత్తుకుపోయినది. నూటికి 99 మందికి తెలంగాణా సమస్యపై గట్టి అభిప్రాయాలున్నవి. దానిని సంకోచించితే సభ్యులు తమ తమ నియోజక వర్గాలకు వెళ్ళి చూడవచ్చును. నేను కూడ మొదట ఇట్లాగే సంకోచించి వెళ్లాను. నా ప్రజలు నన్ను మారమన్నారు. నేను మారాను. వారి ప్రతినిధిగా వారి అభిప్రాయాలు తెలుసుకొన్నప్పుడు నూటికి నూరుపాళ్లు

ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రజలు కోరుతున్నారనడములో సందేహము లేకపోయినది. వారి గురించి రిప్రజెంటు చేయవలసిన అవసరము వుందని నేను ఫీలయ్యాను. ప్రత్యేక తెలంగాణా కోసము ప్రజలు తహ తహ లాడుతున్నారు. కనుక ప్రత్యేక తెలంగాణాను కన్సిడ్ చేస్తున్నట్లు ఇండియా గవర్నమెంటు డిక్లేర్ చేసి నట్లయితే, దానికి సంబంధించి ఒక కమీషనును డివిజనుకు ఏర్పాటు చేస్తే ఒక్కసారి తేలిపోతాయి. ఆ కమీషన్ వారే తేలుస్తారు.

శ్రీ సి. వి. కె. రావు:— అరాచకము ద్వారా ప్రత్యేక తెలంగాణా వస్తుందా?

డాక్టర్ టి. యస్ మూర్తి:—రావుగారు మొన్న మొన్నటివరకు కమ్యూనిస్టు పార్టీలో వుండి 3 పార్టీలు మారారు. అరాచకము గురించి వారు నాకు పాఠాలు చెబితే ఎట్లా? వి. బి. రాజుగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. లెజిస్లేచర్సు అయిన వారు నియోజకవర్గాల ప్రజల అభిప్రాయాలు చెప్పడానికి వెనుకకు తగ్గి, ఇక్కడ స్వార్థముతో కూడిన అభిప్రాయాలు చెప్పినప్పుడు ప్రజలు వారి చేతులలోకి లా అండ్ ఆర్డరును తీసుకోక తప్పదు. అదే తెలంగాణాలో ఋజువుఅవుతున్నది.

శ్రీ సి.వి.కె.రావు:—వి.బి.రాజుగారు మూర్తిగారికి గురువా?

శ్రీ టి. యస్. మూర్తి:—మంచి మాట చెబితే సి.వి.కె రావుగారుకూడ గురువే. దౌర్జన్యము మంచిదా చెడ్డదా అనే విషయము పక్కన పెడుతున్నాను. దౌర్జన్యము మంచిదికాదని చెబుతున్నాము. ఆకలితో మండుతున్న మనిషికి ఎదురుగుండా అన్నము పెట్టి ఇది నీది కాదు తీసుకోవద్దు అంటే గబుక్కన గుంజుకుంటారు. న్యాయసూత్రాలు చెబితే ఆగుతారా? రాజుగారు ఉపన్యాసము చేస్తూవుంటే చాలమందికి కోపము వచ్చినది. వారు ఆంధ్రులగురించి రిమార్కు పాస్ చేశారని, ఆంధ్ర ప్రజలగురించి నేను చెప్పడము లేదు. వారు ఎక్కడో వున్నారు. ఇక్కడవున్న విషయాలు వారికి తెలియవు. 10 రూపాయలు ఎక్కువ ఇచ్చినా, తక్కువ ఇచ్చినా వారికి ఏమీ తెలియదు. ఆంధ్ర ఉద్యోగులు కలోనియల్ మెంటాలిటీతో తెలంగాణాను పరిపాలించడానికి వచ్చి ఇక్కడ చేసిన ప్రయత్నాలే దీనికి కారణమని చెప్పక తప్పదు. ఉద్యోగుల సమస్యను పరిష్కారము చేయడములో గవర్నమెంటుకు సర్వీసెస్ ఏ విధంగాను సహాయము చేయడము లేదని ఇవాళ్టికి మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ వుంటే వుంటుంది. లేకపోతే ఆంధ్రలో మన సీనియారిటీ వుంటుంది మాకు ఎందుకు విచారము అని వారు అనుకొంటున్నారు. తెలంగాణా సమస్యను పరిష్కరించాలంటే 84 కమీటీలను పెడతారు. 7 నెలలయినా వేసిన కమిటీలు రిపోర్టులను ఇవ్వలేదు. సర్వీసెస్‌లో 4000 కేసులున్నవని, 4 నెలల తరువాత 200 కేసులు పరిష్కారము చేశాము అని అంటారు. ఎందుచేత ఇంతవరకు పరిష్కారము జరుగలేదు?

శ్రీ ప్రగడ కోటయ్య,—మూర్తిగారు జనరల్‌గా ఆంధ్రఉద్యోగులందరిని నిందించడంవలన వచ్చే ప్రయోజనము లేదు. ఇంటిగ్రేషను ఆఫ్ సర్వీసెస్ వల్ల ఎవరికిప్రయోజనము జరిగింది అని స్టాటిస్టిక్స్‌లోకి వెళ్లి చూస్తే ఆంధ్ర ఉద్యోగులకు విపరీతమైన నష్టము జరిగిందని తెలుస్తుంది. తెలంగాణావారే ప్రయోజనాన్ని పొందారు.

శ్రీ టి. యస్. మూర్తి:—అవే స్టాటిస్టిక్స్‌లో నుంచి నేనుకూడ చూపిస్తాను. తెలంగాణా వారికి అన్యాయము జరిగిందని. అవి ఎటు కావలసివస్తే అటు మలుపుకోవచ్చును. వాటిని ప్రెజెంటుచేసిన పెద్దమనుష్యులు ఎవరు? మా చేతికి ఇస్తే మేము తయారు చేసి చూపిస్తాము. అన్యాయాలు వున్నవో లేవో చూపిస్తాము. ఒక్క పి.డబ్ల్యు.డి విషయము చెబుతాను. కేంద్రము నుంచి వచ్చిన కమిటీ వారు అన్యాయము జరిగింది ఈ విధంగా మార్చండి అని 3 సార్లు వ్రాస్తే కూడ ఏదో క్లారిఫికేషను అని కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాని వారికి అధికారాలున్న విషయాన్ని అమలు పెట్టడములో ఎందుకు సంకోచించారు. హైకోర్టులో తీర్మానమైనా కాని ఇంతవరకు అమలులో పెట్టకపోవడానికి కారణమేమిటి? దానినిగురించి అడిగితే బాధ పడతారు. ఇటువంటివి జరుగుతున్నవి. ఇక చిన్న విషయాలు జరుగుతూ వుంటాయి. మాకు స్వయముగా తెలుసు. బాధపడుతున్నాము. ఆఫీసులో యల్.డి.సి లో వుంటాడు. నీకు ఏమి తెలుసునురా? ఇంగీషు వ్రాయడం చేతకాదు అని అంటారు. ఇంగీషు వ్రాయడం చేతనైనవాడే మొనగాడా? ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లీషులో నోట్ పెట్టడము చేతకాకపోతే వెధవ అవుతారా? వెధవా అని తిట్టి, వారిని అవమానం చేసిన తరువాత వారిచేతిక్రింద కడుపుకోసము పనిచేస్తున్నారు, కడుపులో మండి 10 సంవత్సరాల తరువాత బయటపడకపోతే ఏమి చేస్తారు అని అడుగుతున్నాను. ఈ రోజున కాదని సమర్థించుకొనడము పొరపాటు. ఈ అన్యాయాలను దిద్దుకోవాలని అడిగాము. 7 నెలలు అడిగిన తరువాత ఈ రోజున ప్రత్యేక తెలంగాణా తప్ప గత్యంతరము లేదని నిర్ణయానికి వచ్చాము. నేను కోరే ప్రత్యేక తెలంగాణాలో ప్రత్యేకత వున్నది. కాంగ్రెసు బెంచీలలో వున్నవారు ప్రత్యేక టి.పి.సి.సి అని అంటున్నారు. ఎందుకు ఈ టి.పి సి.సి.? ప్రత్యేక తెలంగాణాను ఇవ్వము అని ఎప్పుడో పార్లమెంటరీ బోర్డు వారు చెప్పనేచెప్పారు. వారివెనుక ఇంకా పట్టుకొని ప్రత్యేక కాంగ్రెసు కమిటీ అని అంటూ వుంటే వీరు మా ...ముంచుతారు అనే భయము మాకు వున్నది. అందువలన దానిని వదలిపెట్టి రావాలి అని చెబుతున్నాను. ప్రత్యేక తెలంగాణాకోసము గట్టిగా కొట్లాడుదాము. గాంధిగారు మూవ్‌మెంటును నడిపేటప్పుడు ఒకటి చెప్పారు. తెల్లప్రభుత్వాన్ని తీసి నల్ల ప్రభుత్వాన్ని పెట్టడము కోసము కాదని గాంధీజీ చెప్పారు. అదే విధంగా ఇప్పుడున్న ప్రభుత్వం పోయి ఇటువంటి నమూనా ప్రభుత్వమే వచ్చి అదే ఫ్యూడల్ రాజ్యము. మరల రెడ్ల ప్రభుత్వము. మరల అదేకథకోసము కాదు మేము పోట్లాడేది?

నేను మా మిత్రులకు చెప్పాను. ప్రత్యేక తెలంగాణా వచ్చిన తరువాత ఒక అయిదు సంవత్సరముల తరువాత ఇక్కడున్న సామాన్య ప్రజల ప్రభుత్వం ఏర్పరచినవాడే మనకి ప్రత్యేక తెలంగాణా లేకపోతే లేదు. అందుచేత వారందరిని కాదని కొట్లాటలు పెట్టడానికి నేను ప్రత్యేక తెలంగాణా అనను. ఇక్కడున్న బీదప్రజల శ్రేయస్సుకు ప్రత్యేక తెలంగాణాకు

మేము కొట్లాడుతున్నాం. ఎవరో స్వార్థం కోసము చేసుకుంటే చేసుకోవచ్చు. కాని రేపు వచ్చిన తరువాత వారి ఆటలు సాగవు. సామాన్య ప్రజల యొక్క ప్రత్యేక తెలంగాణా స్థాపించడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. కాని అందులో కొన్ని కండిషనులు పెట్టారు, కండిషనులంటే నా అనుమానము బ్రహ్మానందరెడ్డి పోవాలి, ప్రసిడెంటు రూలు రావాలి తరువాత ఆలోచించాలని. ఇక ఆలోచించేదేమిటి? ఇప్పుడే వెంటనే ప్రత్యేక తెలంగాణాను డిక్లేర్ చేయాలి. అంతేకాని ప్రత్యేక తెలంగాణా వస్తే బ్రహ్మానందరెడ్డే పోతారు చెప్పనక్కరలేదు. యీ ప్రత్యేక తెలంగాణాకు బ్రహ్మానందరెడ్డిని అడ్డుపెడితే ఎట్లాగ? ఎందుకంటె మా ఊరిలో రెండుసినిమాలువచ్చాయి. 'కదలడు వదలడు', 'చిక్కడు దొరకడు' అని. మా ఊరిలో ఒక ఫార్ ముల్యా తయారుచేశారు. చిక్కడు దొరకడు ప్లస్ కదలడు వదలడు = బ్రిహ్మానందరెడ్డి అని. అందుచేత ఆయన పోడు అదేమీ జరగదు మాది స్ట్రియిట్ ఫార్ వర్డు. మాకు ప్రత్యేక తెలంగాణా కావాలి అదే మా ధ్యేయం. అదే కొట్లాట. దానిమీదే అల్లరి, అంతేకాని కండిషనులు పెట్టి తెలంగాణా చీఫ్ మినిస్టరు రావాలంటే ఊరికే ముఖం మారుతుందిగాని భావాలు మారవు. మళ్ళీ దొరతే వస్తారు మా ప్రాణానికి. అందుచేత ప్రత్యేక తెలంగాణా రావాలి. ఎలక్షనులు రావాలి. సరయినవారిని ఎన్నుకున్నతరువాత అప్పుడు ప్రత్యేక తెలంగాణా సంగతి బయటపడుతుంది. కాని ఇన్ని కండిషనులు పెడితే యీ కండిషనుల వలన ప్రత్యేక తెలంగాణా ఆశయమే మునుగుతుంది, వారు రౌండు టేబిల్ కాన్ఫరెన్సు అని పదవులు అడ్జస్టు చేసుకుంటారు. కనుక అందరూ ఇవతలకు వచ్చి ప్రత్యేక తెలంగాణా మీద నమ్మకముంటే గట్టిగా ఇప్పుడున్న ఫ్యూడల్ వ్యవస్థనే మార్చడానికి ప్రయత్నిస్తే ఇంకా బీద ప్రజలకు సహాయం ఎక్కువ కలుగుతుందని మనవి చేస్తూ నాకు ఈ అవకాశమిచ్చి నందులకు ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—. అధ్యక్షా! ఇప్పుడు మూర్తిగారు ప్రత్యేక తెలంగాణా కావాలన్నారు. మొత్తంమీద తెలంగాణా ప్రాంతం నుంచి ఎంత మంది ప్రత్యేక తెలంగాణా కోరుతున్నారనేది ఇంతవరకు తెలియదు ఏదయినా తీర్మానం ప్రత్యేక తెలంగాణా కావాలని యీ సభ ముందుకు తెస్తే ఎంతమంది కోరుతున్నారో తెలుస్తుంది.

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు (జగ్ త్యాల్):—అధ్యక్షా, గవర్నరుగారు ప్రసంగం చదవకపోయినా అందులో సహం పేజీలు తెలంగాణా విషయం క్రింద వ్రాయబడినాయి. అందులో మేము ఇదిచేశాము, ఇది చేశాము చేయవలసినవి చాలా చేశాము ఇంక చేసేదేమీలేదు అన్నట్లు స్పష్టంగా ఉంది. మేము 2000 ఉద్యోగాలు కలుగచేశాము, 30 కోట్లు మూడవ ప్రణాళికలో చూపాము, ప్రయింమినిస్టరుగారు కమిటీలను ఏర్పాటు చేసింది, కమిటీలు ఏర్ప డ్డాయి, చేయవలసిందంతా చేశాము అంటె పూర్తయిందనా అర్థం? అదేనా ప్రభుత్వ దృక్పథం? మేము గత 1968 సెషనులో తెలంగాణాలో ఎట్లాగ అశాంతత పెరుగులోంది, అది ఎంత ప్రమాద స్థితిలో ఉందో చెప్పాము. ఎవరూ సరుకు గొనలేదు. జనవరిలో ఇది ప్రారంభం అయి మార్చిలో హెచ్చయింది. అప్పటికీ ఇప్పటికీ ఎంతవరకు పెరిగిందంటే పోలీసులు మనిషికి ఒక్కొకరు చొప్పున ఉన్నారు.

యం. యల్. ఎ. క్వార్టర్సు చుట్టూ పోలీసుల బలగం ఉంది. అసంబ్లీ చుట్టూ పోలీసులున్నారు వారు యం. యల్. ఎ. లు లోపలకు వస్తూంటే వారు యం. యల్. ఎ. లు అవునాకాదా అని చూచి లోపలకు వదులుతున్నారు. పాస్ ఉంటె గాని లోనికి వదలుటలేదు. ఇక్కడ గాలరీలన్నీ వేకేంట్‌గా ఉన్నాయి. ప్రభుత్వంలో ఏ డిపార్టుమెంటు ఎవరి క్రింద ఉన్నదో వారికే తెలియదు. తెలంగాణా ప్రజల కోరికలను సాధించలేని కొంతమంది మంత్రులు ప్రభుత్వాన్ని వదలిన వారున్నారు. వదలిపెడతామని రిజైను చేసి మరల ప్రభుత్వంలో చేరిన వారున్నారు. ఏమయినా ఆ కోరికలను సాధించలేక బయటకు వచ్చిన మంత్రులను అభినందిస్తున్నాను. పార్టీ మీట్ అయి నార్మల్సీ తేవడానికి ఇచ్చట లీడర్‌షిప్ గురించి తీర్మానం అయిన రోజు నుంచి యీ రోజువరకు నార్మల్సీ పెరిగిందంటె నార్మల్సీ పోలీసుల వలన, గాలరీ అంతా వేకెంటుగా ఉన్నందువలన పెరిగింది అనుకుంటే ఎట్లాగ? మన దురదృష్టం. గవర్నరుగారు కూడ స్పీచ్ చదవలేక వాక్ అవుట్ చేసినట్లు వెళ్ళిపోయారు. ఇది ఎంత ప్రమాదమో చెప్పలేము. అసంబ్లీ ప్రారంభమయిన రోజున ముగ్గురు లెజిస్లేటర్స్‌ను పి. డి. ఆక్టు క్రింద నిర్బంధించారు. యీ రోజు 280 మందిని నిర్బంధించారు. ఎంత మంది ఏ పరిస్థితులలో నిర్బంధించబడ్డారనేది చెప్పే దాత లేడు. అడిగేవారు లేరు. మరి యీ పి. డి. ఆక్టు దేనికని అడుగుతున్నాను. తెలంగాణా వారికోసమే పి. డి. ఆక్టు చేశారా? ప్రమాద పరిస్థితులలో మాత్రమే యీ ఆక్టు వాడతాము గాని సామాన్య పరిస్థితులలోగాదని యీ ఆక్టు పాసయినప్పుడు హోమ్ మంత్రిగారు చెప్పారు. కాని తెలంగాణావారికి నోరులేదు, వారిని మెజారిటీతో వారిని మేము భయపెట్టగలమనే భ్రమతో ఈ రోజు అందరిని జయిలులోపెడితే మేము ఇక్కడ మాట్లాడలేని స్థితిలో ఉన్నాము. ఇదేనా ప్రజాస్వామ్యమని అడుగుతున్నాను. మేము కోరేది వారిని తక్షణం వదలిపెట్టాలని. అంతేకాని మాకు పీనల్ కోడ్ ఉంది, ఆక్ట్సు ఉన్నాయి. వాటి ప్రకారంగా చేయండి కాని యీ పి. డి. ఆక్టు క్రింద వారి అభిప్రాయాలను వ్యక్తంచేసే తెలంగాణా వారిని జయిలులో పెట్టడం అన్యాయం, అక్రమమం, అమానుషచర్య అని, డెమక్రసీ కాదని మనవిచేస్తున్నాను. కనుకవారిని వెంటనే వదలిపెట్టమని మనవిచేస్తున్నాను. వారిని అక్కడుంచినంతసేపు మనం ఎంతమాట్లాడినా అన్యాయమే అవుతుంది. ఇక్కడ ఒక యం. యల్. ఏ. ను నిర్దాక్షిణ్యంగా పోలీసులు బాదారు. ఒక ఎం.ఎల్.ఎ.ను ఆ రీతిగాబాదినప్పుడు మాకుచాలా బాధగాఉంది. మా తెలంగాణా హోంమినిస్టరుగారే దానిని సమర్థించారు. ఆ పిదపనే వచ్చింది లా అండ్ ఆర్డర్ వారికిసంబంధించిందికాదని. లా అండ్ ఆర్డర్ వారికిసంబంధించింది కాకపోయినా ఇదంతా వారి భుజస్కంధాలపై వేసుకొని సెభాష్ అనిపించుకోవాలని వారు స్టేట్‌మెంటు ఇచ్చి ఇన్‌సల్ట్ టు ఇంజరీ అనే రకంగా ప్రవర్తించినందులకు మాకు బాధ కలిగింది. ఆమెని కొట్టింది ఎవరో తెలియదు. ఏ హాస్పటలుకు తీసుకుపోయారో తెలియదు అని చెప్పితే మీరు ఏ రకంగా చూస్తున్నారో ఒక బాధ్యత గలిగిన యం. యల్. ఏ. ను అని బాధ కలిగింది. ఏ అయిదు నిమిషాలో పది నిమిషాలో ఇచ్చి తెలంగాణా సమస్య చర్చించమన్నప్పుడు గంటలు మోగిస్తే ఎట్లాగండి. వెంకటరెడ్డిగారు చాలా సమస్యలు తెచ్చేరు. దానికి మేము సమా

ధానం చెప్పాము. వారు ఏమీ అన్యాయాలు జరగలేదు. వారు చేసింది పెద్ద శాక్రిఫైస్ అంటారు. కాని గవర్నమెంటు ఇచ్చిన ఫిగర్సు చూపిస్తున్నాను. 11,486 గవర్నమెంటు గెజెటెడ్ ఆఫీసరులలో 8,034 ఆంధ్రవారున్నారని, 3432 తెలంగాణా వారున్నారని స్టేటిస్టిక్స్ ఉన్నాయి. వెంకటరెడ్డిగారు ఏ ఆధారంగా చెప్పారని అడుగుతున్నాను. అదే రీతిగా ఇంటెగ్రెటడ్ సీనియారిటీలో కూడా జరగలేదు.

గవర్నమెంటు publication ఏదైతే ఉన్నదో దాని ప్రకారమే చెప్పుతున్నాను. ఇది నా statistics ఏమి కాదు. ఆ పుస్తకముకూడా తీసుకువచ్చినారు. మీరు దానిని refer చేసుకోవచ్చు. వారు ఇంకొకటి చెప్పి ఉన్నారు. surplus విషయంలో మరి ఏదో వాదన చేస్తున్నారు. Regional Committeeకి అధికారం లేదని వారు ఎట్లా అంటున్నారో నేనుకూడా అడగదలచుకొన్నాను. Regional Committee అంటే మొత్తము తెలంగాణాలో ఎన్నుకోబడిన శాసన సభ్యులతో కూడిన ఒక సమితి. అట్లాంటిదానికి వారి విషయంలో మాట్లాడే దానికి అధికారముకూడా లేదంటే, వీరికి అంతా రాయలసీమ విషయం మాట్లాడే దానికి ఎట్లా అర్హత ఉన్నది. అట్లాగే సర్కారు జిల్లాలు గురించి మాట్లాడే దానికి ఎట్లా అర్హత ఉన్నది? మాకు మా విషయాలు, surplus విషయం మా services విషయం, మాకు చేయబడిన అన్యాయాలు గురించి మాట్లాడేదానికి మాకు అధికారము లేదని వీరు సవాలు చేసేటటువంటి అధికారం వీరికే ఏమి వున్నదని అడుగుతున్నాను. ఈ ప్రాంతపు శాసనసభ్యులు గనుక మేము మాట్లాడేదానికికూడా సరియైన అధికారము ఉన్నది. మేము ఆ terms of reference మార్చాలని చెప్పినాము. ఈ వేళ కొత్తగా ఆ terms of reference వాళ్లు సృష్టించి ఈ వేళ ఏ రీతిగా వ్రాస్తే బాగుంటుందని దానిని తిరుగదోడేందుకు ప్రయత్నం చేసినారు. ఇది న్యాయం కాదని చెప్పినాము. కాని వారు ఏమంటున్నారంటే, ఈ revenue deficit ఆంధ్రలో ఏదయితే ఉన్నదో, అది ఈరోజు కొత్తగా కావాలని లేవదేశామని అది కొత్తది కాదని నేను మనవి చేస్తున్నాను. కావాలని మేము లేవదీసినది కాదు. Cabinet decisionలో ఉన్నది. అక్కడ ఏదైతే 50 కోట్లకు పైగా Revenue deficit ఆంధ్రలో ఖర్చుపెట్టినామో దాంట్లో సగం, 25కోట్లు, ఇక్కడ ఖర్చుపెట్టడానికి మేము ఒప్పుకొంటామని. అప్పులు తెచ్చి ఆ 50 కోట్లు ఎప్పుడైతే వారు అక్కడ వాడారో వారి Revenue deficit నింపేదానికి ఆ Revenue deficit యొక్క సగము మా తెలంగాణా ప్రాంతంలో రావాలని కోరేదానిలో అన్యాయము ఏమి ఉన్నదని నేను అడుగుతున్నాను. వారు అట్లాగే ఏదో securities, surpluses లో రావని అన్నారు. Securities surpluses లో రావని అందరికి తెలుసు. కాని ఏ నిధులైతే ఉన్నవో మాకు ఇక్కడ అభివృద్ధికొరకు వాడేవి ఆ securities కూడా మా అభివృద్ధికి వాడలేదని మేము చెప్పినాము. అట్లాగే వారు administration లో ఈ integration seniority లో కూడా అన్యాయం జరగలేదని ఇప్పుడే కోటయ్యగారు చెప్పినారు. దాన్నిగురించి ఎన్నో instances ఉన్నాయి, ఎన్నో రిపోర్టులు ఉన్నాయి. ఆ Central Advisory Board అని దానిని వారు ఇచ్చిన సిఫార్సులనుకూడా అంగీకరించారు. మళ్ళీ ప్రభుత్వం

తిప్పి వ్రాసినారు. వాటిపైన అసంతృప్తి బయలుదేరింది. ఆ అసంతృప్తి అట్లా ఉండగా, ఏమీలేదని మీరు ఇట్లా చెప్పుతూవుంటే, ఇంక న్యాయం ఎట్లా జరుగుతుందని అనుకోవాలి ? ఏ High Power Advisory Board అని ఆరోజు ఉన్నదే అదేమీ కొత్తగా వచ్చిన Advisory Board కాదు, ఈ Advisory Board 1958 నుంచి ఉన్నదే. దాంట్లో సభ్యులు ఎవరు ? అందరూ retire అయినవారు. వారిని India మొత్తంమీద ఒక కమిటీగావేసి వారు ఇక్కడ వినేదానికి, తీర్పులు ఇచ్చేదానికి ఆ కమిటీని మళ్ళీ వేసి, ఏదో వేసినాము అని చెప్పుకొనేదానికి, కళ్ల నీళ్ళు తుడిచేదానికి చేయడంలో న్యాయం లేదు. ఈ రీతిగా దీనిని పరిష్కారం చేయాలంటే మొత్తం detenusను release చేసి ఏదైనా సంప్రతింపులు జరిపి ఈ సమస్యను తక్షణం పరిష్కారం చేయవలెను దీనిలో కేంద్రప్రభుత్వము జోక్యం కలిగించుకొని ఒక పెద్ద commission వేసి All India basis లో ఆలోచించినా గాని ఏమీ తప్పు లేదని అనుకొంటాను. ఆ పరిస్థితులు వచ్చినాయి, ఇక్కడ మా సోదరుల ఉపన్యాసాలు వింటూవుంటే, ఏదో యీ రాష్ట్రంలో అందరూ ఐక్యంగా ఉండాలని అనుకొంటూ ఉండిన నావంటివాళ్ళకుకూడా ఇది సాధ్యపడదేమోనని అభిప్రాయపడవలసివస్తూంది. ఈ ఆంధ్రప్రదేశ్ ఐక్యత సాధించలేమేమో అనే అభిప్రాయం నాకుకూడా ఈవేళ ఈ ఉపన్యాసాలవల్ల కలుగుతున్నది. అందువల్ల Government of India ను కోరేది ఏమిటంటే, నేటి పరిస్థితులలో India మొత్తం మీద మళ్ళీ re-organisation అవసరమా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంటుందని, ఆ విధంగా ఆలోచించవలసిందని నేను కోరుతున్నాను. ఇంకా చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నప్పటికీ, time లేదుగనుక, మళ్లీ ఎప్పుడైనా అవకాశం తీసుకొంటానని మనవిచేస్తూ ముగిస్తూన్నాను.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనబడినటువంటి తెలంగాణా సమస్య, ఈ Naxalties సమస్య, తరువాత ఈ తుపాను సమస్యగురించి. వీటికి పరిష్కారమార్గాలు ఏమిటో వారి ప్రసంగములో చెప్పబడలేదు. ఈవేళ తెలంగాణా సమస్య ఒక తీవ్రమైన సమస్యగా ఉన్నది. గవర్నరుగారి ప్రసంగంలో తెలంగాణా అభివృద్ధికోసమని ఉన్నతాధికారులు గల కమిటీని వేసినట్లు, దానికి ముఖ్యమంత్రిగారు అధ్యక్షులుగా ఉన్నట్లు చెప్పబడింది. అలాగె ఈమధ్య మళ్లీ రాయలసీమలోకూడా రాయలసీమ అభివృద్ధికని ఒక కమిటీ ఏర్పాటుచేస్తున్నట్లు ముఖ్యమంత్రిగారి ప్రకటనకూడా వచ్చింది. ఈ విధంగా ఇక్కడ జరుగుతున్నటువంటి ఆందోళనలో దీనికి పరిష్కార మార్గాలు ఏమిటో ప్రభుత్వము side నుంచి ఏ విధంగాకూడా సూచనప్రాయంగా కూడా చెప్పబడలేదు. తెలంగాణా ప్రాంతములో ఉన్నటువంటి funds అంతా కూడా ఆంధ్రప్రాంతములో ఖర్చుపెట్టబడినాయి అనేదికూడా ఒక వాదము ఉన్నది. నిజానికి ఆ వాదనను అంగీకరించడానికి వీలులేదు అంటున్నాను. ఆ విధంగా చూచినప్పుడు, ఆంధ్రప్రాంతములో ఒక నాగార్జునసాగర్ ప్రాజెక్టుతప్ప నిర్మాణమైనటువంటి మరి ఏ ప్రాజెక్టుకూడా లేదు అని మనవిచేస్తున్నాను, 13 సంవత్సరాలకాలంలో మరి మూడు ప్రణాళికల కాలములో 460 కోట్ల రూపాయలు ఆంధ్రప్రాంతములోను, 314 కోట్లు తెలంగాణా ప్రాంతములోను ఖర్చు పెట్టినట్లుగా ప్రభుత్వము ప్రచురించినటువంటి అంకాలలో ఉన్నది. ఇంత డబ్బు

ఖర్చుపెట్టిన తరువాత ఈనాడు సమస్యలు తీవ్రము అవుతున్నాయి. ఈవేళ తెలంగాణా అభివృద్ధిగురించి ఒక కమిటీ, రాయలసీమ అభివృద్ధిగురించి కమిటీ అనుకొనడం, ఇదేవిధంగా సర్కారు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నాయి. 13 సంవత్సరాలుగా మొత్తము రాష్ట్రములో వెనుకబడినప్రాంతాలగురించి ప్రభుత్వము ఇంతవరకు ఏమీ చేయలేదు, అనేటటువంటి విషయంమీద ఈనాడు జరుగుతున్నటువంటి ఆందోళన మూల విషయాలను వదిలివేసి ఏవో కమిటీలతో కాలక్షేపం చేసినట్లయితే, ఇలాంటి కమిటీలు, అంచనాలు, పథకాలు ఇదివరకు చాలా వెళ్ళిపోయినాయి. వాటివల్ల సమస్యలు పరిష్కారముకాలేదు, సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. ఈవేళ తెలంగాణా అభివృద్ధికి ఒక కమిటీనివేసి, అలాగె రాయలసీమ అభివృద్ధికి ఒక కమిటీ వేసినపుడు, రేపు సర్కారుజిల్లాలవాళ్ళు అంతాకూడా సర్కారు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలయొక్క అభివృద్ధినిగురించి ఆందోళన చేస్తే దాని అభివృద్ధిగురించి ఇంకొక కమిటీని వేస్తే, కమిటీలవల్ల ఏమిపరిష్కారం అవుతుంది? ఆ సమస్యలు పరిష్కారం చేయడంకోసం, ఇదిగో ఇంత డబ్బును సేకరిస్తున్నాము, ఈవిధంగా ఖర్చుపెడుతున్నాము అనేటటువంటి పథకము ఏమైనా ముందుపెడితె పరిష్కారము అవుతుంది తప్పలేకపోతే ఈ సమస్య పరిష్కారము కాదు అని మనవిచేస్తున్నాను. అలాగే ప్రధానమైనటువంటి సమస్యలు ఇందులో Naxalites సమస్య ఒకటి ఉన్నది. ఆ Naxalites సమస్యగురించికూడా దానిపరిష్కారానికి ప్రభుత్వము ఇంతవరకు సక్రమమైనటువంటి విధానాన్ని అవలంభించలేదు. ఎందుకంటె అక్కడ మైదాన ప్రాంతములోనుంచి వెళ్ళినటువంటి వర్తకులు అధిక వడ్డిలతోటి అక్కడ ఉన్నటువంటి భూములన్నింటినికూడా వాళ్ళకాజేసి ఆరకంగా గిరిజనులను విపరీతంగా దోపిడి చేస్తున్నప్పుడు ఈప్రాంతాలనుంచి వెళ్ళినటువంటి వర్తకులు అడవిసంపదను అంతటిని తక్కువధరకుకొని వాళ్ళు దోపిడిచేస్తున్నప్పుడు వాళ్లయొక్క రక్షణకోసం అని గిరిజనుల Corporation పెట్టారు. ఈగిరిజనుల Corporation కూడా వర్తకులకంటెకూడా అధిక దోపిడీసంస్థగా తయారైంది. ఇదివరకు, ఒకవర్తకుడు ఒకవీశ చింతపండు ఆరుఅణాలకు కొనేటట్లయితే, ఈవేళ గిరిజనకార్పొరేషనుపెట్టి వీశచింతపండు 3అణాలకుఅమ్ముకొనే టటువంటి దుర్గతి ఇంకాఅత్యధికంగా దోపిడి చేసేటటువంటి దుర్గతి ఈనాడువాళ్ళకు దాపురించిదన్న మాట. అందువల్ల ఈసమస్యలన్నీ వెనుకకుపెట్టి, ఏదో ఇంకొకరకంగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వము ఆలోచించినట్లయితే సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో మెట్ట ప్రాంతాలలో గత సంవత్సరం వర్షాలు లేక కరువుపరిస్థితులు ఏర్పడినవి. వాటి పరిష్కారానికి ఇదివరకుఏలేరు ప్రాజెక్టు పథకం వేశారు. దానిమీద బెటర్‌మెంట్ లెవీ వసూలు చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. ఆ ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం గురించి ఏమి జరుగుతున్నదో గవర్నర్ ప్రసంగంలో ఏమీ చెప్పలేదు. గోదావరి బేరేజి విషయంలో తూర్పు గోదావరి జిల్లా నుండి ఈ సంవత్సరం వసూలు కావలసిన డబ్బు కంటే అధికంగా 32 లక్షల రూపాయలు బెటర్‌మెంట్ లెవీ వసూలు చేయ

బడింది. అయినప్పటికీ, ఈ గోదావరి బేరేజ్ నిర్మాణానికి ఇంతవరకు ఏమి చర్యలు తీసుకున్నారో గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పబడలేదు. తుఫాన్ వచ్చినప్పుడు నష్టం కలగకుండా ఉండటానికి చేయవలసిన మురుగునీటి పారుదల పథకాలగురించి ఏమి చర్యలు తీసుకొన్నారో కూడ గవర్నర్ ప్రసంగంలోలేదు. ఇవాళ సమస్యల పరిష్కారానికి నిధులు ఏవిధంగా సేకరించాలి. ఆ నిధులు ఏ ఏ పథకాలకు ఏ విధంగా వినియోగించాలి అనే విషయాల గురించి గవర్నర్ ప్రసంగంలో చెప్పకుండా మిగతా విషయాలు చెప్పినందువల్ల సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. ఇపుడు రాష్ట్రంలో తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటున్నది. ఇంజనీరింగు చదువుకొన్న ఇంజనీర్స్, డిప్లొమా హోల్డర్సు మన రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్నారు. చదువుకొన్న యువకులు అనేక మంది నిరుద్యోగులు గా ఉన్నారు. గ్రామాలలో చదువుకొని వ్యవసాయ కార్మికులు లక్షలాది నిరుద్యోగులుగా ఉన్నారు. దానిని గురించి పరిష్కారమేమిటో ప్రభుత్వం ఆలోచించటం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల స్కేల్సు ప్రకటించి అవి మార్చినుండి వర్తిస్తాయని ప్రకటన వచ్చింది. అవి స్థానిక సంస్థల ఉద్యోగులకుకూడ వర్తిస్తాయని బ్రహ్మానందరెడ్డిగారి ప్రకటనలో ఉంది. అయినా, జిల్లా పరిషత్‌లు పంచాయితీ సమితులు మునిసిపాలిటీలు వగైరా స్థానిక సంస్థలలో పని చేసే ఉద్యోగులకు ఇంతవరకు ఆ జీతాల స్కేల్సు వర్తింప జేయలేదు, వారికి వర్తింపజేస్తామని ప్రకటించి ఇంతవరకు ఆసమస్య పరిష్కారం చేయలేదంటే అది శోచనీయమైన విషయము. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న స్థానిక సంస్థల ఉద్యోగులకు ఆ జీతాల స్కేల్సును అమలుజరపాలని నేను కోరుతున్నాను. ఉపాధ్యాయులకు కొఠారి కమీషన్ రికమెండేషన్స్ అమలు జరపాలనే ఆందోళన రాష్ట్రమంతటా జరుగుతున్నది. ఆ విషయం ప్రభుత్వ విధానంలో ఏమీ చెప్పబడలేదు. ఆ విషయం కూడ ఆలోచించాలని కోరుతున్నాను. అభివృద్ధి పథకాల గురించి చెబుతూ, తెలంగాణాలో యిన్ని గ్రామాలకు, ఆంధ్రలో యిన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిచ్చామని చెప్పబడు తున్నది. అయితే తెలంగాణా ప్రాంతంలో 10,876 గ్రామాలు ఉంటే 1572 గ్రామాలలోమాత్రమే ఎలక్ట్రిసిటీ యివ్వబడినట్లు చెప్పబడింది. ఆంధ్రప్రాంతంలో 16,931 గ్రామాలు ఉంటే, అందులో 4593 గ్రామాలకు మాత్రమే ఎలక్ట్రిసిటీ యివ్వబడినట్లు చెప్పబడింది. ఈ 18 సంవత్సరాల కాలంలో నాలుగవవంతు గ్రామాలలో కూడ ఎలక్ట్రిసిటీ ఇవ్వటం పూర్తి కాలేదంటే, యీ రేటున యింక వున్న గ్రామాలన్నింటికీ ఎలక్ట్రిసిటీ యివ్వాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఊహించటానికి అలవి కావటంలేదు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, బాక్‌వర్డ్‌నెస్ పోగొట్టడానికి తగిన పథకాలు ప్రాజెక్టులు వేసి, అందుకు తగిన పద్ధతులలో ఆర్థికవనరులు చేపట్టి సరైన పద్ధతులు అవలంబించి ఆ సమస్యలు పరిష్కారం చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రాజమల్లు (చిన్నూరు) :—అధ్యక్షా, ఎనిమిది నెలలు తర్వాత ఇక్కడ అసెంబ్లీ సమావేశము జరుగుతున్నది. ఒక పెద్ద మహత్తరమైన ప్రజా ఉద్యమం గత 8 నెలల నుండి జరుగుతున్నది. ప్రయిమరీ ఎడ్యుకేషన్ మొదలుకొని కాలేజీ ఎడ్యుకేషన్ వరకు అన్నీ మూతపడి ఉన్నవి. ఈ సమయంలో

శాసనసభ్యులంతా యీ సమావేశంలో సహృదయంతో యీ విషయాలను గ్రహించి ఒక చక్కని నిర్ణయాలు తీసుకొంటారని నేను ఆశించాను. పరిస్థితులు చాలా విషమించి పోయాయి. ఈ అసెంబ్లీ సమావేశంలో యీ పరిస్థితిని యింకా ఉధృతంగా కానివ్వకుండా సమస్యను పరిష్కారం చేస్తారనే విశ్వాసం నాకు పూర్తిగా పోయింది. ఎవరికి తోచినట్లు, ఎవరి మనస్సులలో ఏమేమి భావాలు ఉన్నవో వాటిని గురిచేసుకొని, వాటిని ఆధారంచేసుకొని మాట్లాడటం జరుగుతున్నది. మనముందు ఉన్న సమస్యను సీరియస్‌గా ఆలోచించి తక్షణమే మనం ఏదైనా చేయకపోతే పరిస్థితులు మన చేతుల్లోంచి జారిపోతాయి అని ఎవరు ఒకరు కూడ మాట్లాడకపోవటం చాలా విచారకరంగా ఉంది. ఒక రాజకీయ పార్టీ గాని, కొంతమంది వ్యక్తులు గాని పొలిటికల్ పవర్ ఆశించో, పవర్ పంచుకోటానికో చేసిన ప్రయత్నం కాదని ఎన్నోసార్లు చెప్పటం జరిగింది. కొంతమంది శాసనసభ్యులు ఇక్కడి వారిని కొంతమందిని రిక్వెస్టు చేయటం జరిగింది. మీరు ఏమైనా చేయాలని కోరటం జరిగింది. ఇక్కడ వున్న వారు ఏ పార్టీకి చెందినవారైనా ఎవరికీ చాంట్లో చేయిలేదని, దానికి వారు బాధ్యులు కారని చెబుతున్నాను. ఈ సమస్య కేవలం విద్యార్థులు మాత్రమే తీసుకోవటం జరిగింది. ఇక్కడి శాసన సభ్యులు ఎవరో పోయి చెప్పినంత మాత్రమున విద్యార్థులు వారి మాట విని ఉద్యమం విరమించుకొంటారనే విషయం సరైనది కాదు. ఎందుకు విద్యార్థులు యీ ఉద్యమం చేయవలసి వచ్చింది? 12 సంవత్సరములు అయిన తర్వాత, 8 నెలలు కూడా ఇంత ఉధృతం జరిగినప్పుడు, ఇంతమంది చని పోయినపుడు మనకు చీమ కుట్టినట్లు కూడ కాలేదు. మనం దానిని సీరియస్‌గా ఆలోచించలేదు. ఈ అసెంబ్లి ఫేయిల్ అయిపోయింది. This Assembly has miserably failed. We all have failed. Let us belong to any political party; we have all failed: and because of our failure they have taken up this cause. విద్యార్థులు ఎందుకు తీసుకోవాలని అంటాము. విద్యార్థులు తీసుకోవడానికి కారకులు ఎవరు? మనమే; మన చేతకానితనమే. మనం ఒక నిర్ణయం తీసుకోలేక పోయాము. మనం నిజానికి భయపడ్డాము. మనం ఫేక్ట్స్ ముందు పెట్టుకొని నిర్ణయాలు తీసుకోలేక పోయాము. మనం చేతగాని వారము అయినపుడు విద్యార్థులు, యువకులు మనకు దారి చూపిస్తున్నారు. ప్రపంచంలో విద్యార్థులు యువకులే దారి చూపిస్తున్నారు. పెద్ద దేవలప్డుకంట్రీ అయిన ఫ్రాన్స్‌లో ఒక నెలలో అక్కడి ప్రభుత్వం యొక్క రోగం దింపినారు. ఇండోనేషియాలో ఏమిఅయింది? ఐర్లండ్‌లో, సౌత్ ఆఫ్రికాలో ఏమిఅయింది. ఈ ఉద్యమం వెనకాల కొంతమంది నాయకులు ఉండి నిర్వహిస్తున్నారని ఎందుకు అనుకొంటారు? విద్యార్థులు, ఇంజనీరింగు స్టూడెంట్స్, మెడికల్ స్టూడెంట్స్ ఉన్నారు. What is the respect we are commanding outside? What are they calling us? They are calling us that these legislators have become commodities, and they are charging us that because of compulsion of economic factors, these people are doing some political prostitution. Can anybody deny this? We are doing political prostitution here. We are not standing by the wishes of the people.

Sri G. Venkata Reddy:— Prostitution' is unparliamentary.

Sri K. Rajamallu:—It is parliamentary. That is why, I ask, what right we have. Why are the students taking up this cause?

What face have we to charge that the students are taking up this cause· When we failed, when we have no answer and no guts to face the situation, It is right on their part to lead us, to correct us, at the cost of their education. కనక, ఇప్పటికైనా గాని పరిస్థితులు విషమించలేదు. తెలుగు రాష్ట్రము రెండుగా విడిపోవాలని ఎవరికి ఉన్నది......ఈరోజు వరకు చెప్పుతున్నాను, మేమంతా 19 వ తేది అగ్రిమెంటులో సిగ్నేటరీస్ మే, మేము దాంట్లో సంతకాలు పెట్టినాము. తప్పకుండా అందరూ ఐక్యతగాఉంటే మంచిదే. ఎందుకంటె, కొన్ని వందల సంవత్సరాల తరువాత ఏకమైనాము, సంతోషమే. కాని ఏమైంది? ఇప్పుడు ఉపన్యాసాలు చూస్తూ ఉంటే చాలా ఆశ్చర్యంగా కనపడుతూంది. వెంకటరెడ్డి మీకు, రీజనల్ కమిటీకి ఏమి అధికారము ఉన్నది, మీకు అధికారము లేదు అంటున్నారు. ప్రగడ కోటయ్య గారు హ్యూమిలియేట్ చేస్తున్నారు: ఎంతమంది తెలంగాణా అడుగుతున్నారని అంటున్నారు. Is it the way to encourage unity? Is it the way to help us? నిన్న వి. బి. రాజుగారు అడిగినదానికి సమాధానము యిది. మమ్ములను రోజు రోజుకు ఈ విధంగా హ్యూమిలియేట్ చేస్తూ ఉంటే, ఒక విధముగా వెక్కిరింపు పాలు చేస్తూ ఉంటే, మీరంతా కలిసి ఉండండి అంటే అది ఎట్లా సాధ్యం? I say, Sir, even at this movement if there is a miracle to save unity, we stand by it. We are for unity.

Mr. Deputy Speaker:—Prostitution is an unparliamentary word.

Sri B. Ratnasabhapathi :—You should not take it in the literal sense.

Mr. Deputy Speaker :—Objection was raised that it is was 'Unparlimentary'.

Dr. T. V. S. Murthy :—It is the context that matters·

శ్రీ జి. లచ్చన్న :—విడిగా 'ప్రాస్టిట్యూషన్' అనే పదము చాలాతప్పు మాట, కాని దానిని పొలిటికల్‌గా సభ్యతలోకి చేర్చి చెప్పారండి. 'Political prostitution'.

Mr· Deputy Speaker: --Let him continue.

శ్రీ కె. రాజమల్లు: —అందుగురించి మేము ఏదో ఒకసాకుగా తీసుకుని విడిపోవాలని లేదు. ఒకటిగా ఉండదలచుకొనే అగ్రిమెంటులో చెప్పబడినవి చేయమంటున్నాము. కాని అదిమీరు చేయలేకపోయినారు. చేయలేక పోయినప్పుడు, మాకు వేరేమార్గము ఏమిఉన్నది? కనుక వేరేఅయిపోతాము, మాఇల్లు వేరే చూచుకొంటాము, మీఇల్లు మీరుచూచుకోండి. దీంట్లో తప్పేమి ఉన్నది? తెలుగుప్రజలు మనము విడిపోకూడదు అనేదాంట్లో లాజిక్ ఏమి ఉన్నదో నాకు అర్థంకావడంలేదు: ఈరోజువరకు, కేవలంఒకచిన్నఇంటిలోనే కుటుంబములోనే ఇద్దరి అన్నదమ్ములకు ఒకరికొకరికి సరిపోక చిచ్చులాగాఉంటె, వారు వేరుగాపోవడం మన హిందూసాంప్రదాయములో చూస్తున్నాము. ఆపరిస్థితులలో అన్నదమ్ములు వేరుగాఉంటేనే ఇద్దరూ బాగుగా ఉండగలుగుతారు. అట్లుకాకుండా ఈమాదిరిగా ఒకేచోటనే కుములుతూ కుములుతూ ఎన్నాళ్ళు

ఉండగలుగుతారు. కనుక ఇప్పటికైనా కూడా మనము ఒక ట్రయల్ చేయవచ్చు. మనయూనిటి కాపాడడానికిగాను, ఇదివరకు 19 వ తేదీ అగ్రిమెంటు జరిగింది, లలితగారు వచ్చారు, ఇంకా ఎవరెవరో వచ్చారు. ఆకథ అంతా అందరికీ తెలుసు. ఈకథఅంతా పోనివ్వండి. ఇప్పుడు నేను మనవిచేసేది ఏమిటంటే ఇప్పుడున్న సభ్యులందరికి, ఎంతడబ్బు రావాలి, ఎంతమందికి ఉద్యోగాలు పోయినాయి అవి వదిలివేయండి ఇప్పుడు ఉన్నసమస్య ఏమిటంటె, ఆంధ్ర ప్రాంతములో ఆఫీసులు సక్రమంగా నడుస్తున్నాయి, స్కూల్సు సక్రమంగా నడుస్తున్నాయి. బిజినెసు బాగా నడుస్తున్నది, అక్కడఏమీ ఇబ్బంది లేదు. కాని, ఇక్కడ బిజినెస్ దెబ్బతిన్నది, పిల్లలకు చదువు పాడైపోయింది, ఇక్కడ ఎంతోనష్టము జరిగింది. అటువంటప్పుడు విద్యార్థులకు మేము ఏమిసమాధానం చెప్పి వారిని స్కూల్సుకు పొమ్మని చెప్పాలి.

శ్రీ బి. రత్నసభాపతి: —అధ్యక్షా, ఇప్పుడు సీనియర్ మంత్రిగారు ఎవరూలేరు. తెలంగాణా సెపరేటు కావాలని గౌరవ సభ్యులు అంత సీరియస్‌గా మాట్లాడుతూఉంటె దానిని మంత్రివర్గము గమనించకుండాఉంటె. అది అసెంబ్లీకి మంత్రులు, మంత్రివర్గము చూపిస్తున్న గౌరవమా ?

**Mr. Deputy Speaker** :—Do you want him to speak or do you like to disturb his chain of thought ?

శ్రీ జి. లచ్చన్న :— ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రి గారు ఇద్దరికి ఇది వినడానికి తీరిక లేకపోతే, చాలా బాగలేదు ..........

మిస్టర్ డిప్యూటిస్పీకర్: —ఇది కొత్త అభ్యంతరముకాదు, చాలా పాతదే.

శ్రీ జి. లచ్చన్న :— అది కాదండి, ముఖ్యమైన వారు ఎవరు లేకుండా, కొత్త మంత్రి వర్గము బ్యాక్ బెంచికి వెళ్లి నేను ఉన్నాను అంటె ఏమి లాభం ?

శ్రీ కె. రాజమల్లు :— అసలు మేము ఆంధ్రులను అని లాభము లేదు. ఆంధ్ర ప్రజలతో మాకు తగాదా లేదు. ఆంధ్రులు కష్టపడి పనిచేసి బ్రతికేవాళ్లు, ఆంధ్రులు మంచి వాళ్లు. వాళ్లను చూచి ఇక్కడ నేర్చుకున్నారు కూడా కాని ఇక్కడ ఒక రాజకీయ పెత్తనము, పొలిటికల్ డామినేషన్ వచ్చింది. దాన్ని ఉపయోగించుకొని ఇక్కడ సర్వీసస్‌లోను, సర్‌ప్లసెస్‌లోను, ఇతర విషయాలోను అన్యాయాలు జరిగినాయి. కనుక దీన్ని ఓర్వలేకపోతున్నారు. అందుగురించి మేము ఎన్నోసార్లు చెప్పినాము. ఈ సందర్భంలో మేము ఏదో ఆంధ్ర ప్రజలను విమర్శించి లాభం లేదు, తెలంగాణా ప్రజలు, తెలంగాణా సభ్యులు, మేమంతా ఐక్యంగా ఉంటె, ఇక్కడ ఇంతమంది చావడము, ఇంత ఉద్రిక్త పరిస్థితులు రావడము గాని, ఇంత ఆందోళన రావడిము గాని జరిగి ఉండేదికాదు. అందుకని ఇప్పటికైనా నేను మనవిచేసేది, ఎంతమంది అయితే తెలంగాణా సభ్యులు ఉన్నారో వారందరూ ఈ పరిస్థితిని చాలా సీరియస్‌గా ఆలోచించి ఏదైనా ఒక నిర్ణయము తీసుకోవడానికి తోడ్పడాలని కోరుతున్నాను. ఇప్పుడు ఈ విద్యార్థులు కొంతమంది ప్రెసిడెంటు రూల్ రావలని, కొంతమంది సెపరేట్ తెలంగాణా

కావాలని అంటున్నప్పుడు, నేను మనవిచేసేది, ఇలాంటిది ఏదైనా స్ట్రైటరిగా తీసుకొని, విద్యార్థులను కాలెజెస్‌కు పంపించడానికొరకు ఒక 2,3 మాసములు ప్రెసిడెంట్ రూలు గనుక పెడితే, వాళ్లకు నచ్చచెప్పడానికి వీలుఉంటుంది. అప్పుడు వాళ్లంతా కాలెజస్‌కు, స్కూల్సుకు పోతారు ఆవిధంగా చేయడానికి వీలుంటుంది. We can sit around a Table and discuss whether there is any possibility to solve the problem. కనుక దీన్నిగురించి ఏదైనా చేస్తే చాలా బాగుంటుంది. పొలిటిక్స్ లేవు. గ్రూప్సు లేవు. ఏమీ లేవు, ఇది ఒకటే మార్గము. ప్రసిడెంటు రూలు పెట్టి, వీళ్లందరిని మూవ్‌మెంట్ విత్‌డ్రా చేసుకొమ్మని చెప్పవచ్చు. ఆ విధంగా చేస్తే వాళ్లకు చెప్పడానికి వీలుంటుంది. వాళ్లను కాలెజస్‌కు పంపించిన తరువాత, మరల మనమంతా కూర్చుని, చర్చించుకొని ఒక నిర్ణయము తీసుకోవచ్చు. దీని కొరకు, నేను అసెంబ్లీని డిసాల్వ్ చేయమని చెప్పడంలేదు. ప్రసిడెంటు రూలు కొంత కాలము అయిన తరువాత మళ్లీ అదే మంత్రులు వస్తారు, అదే శాసనసభ్యులే వస్తారు. In order to solve the problem and make them listen and make them to go to schools and colleges, this is the only alternative. కనుక, ఇది చేయకపోతే మాత్రము పరిస్థితులు ఇంకా విషమించిపోతాయి. ఇప్పుడు ఉన్న యువకులకు మేము ఏమని చెప్పగలము? మేము ఏమి సాధించామని చెప్పగలము? మా మాట వారు వినేటట్లు లేరు. We are not commanding any respect among the student community. That is very clear. They do not listen to us. "We can never depend on politicians. Let them belong to any political party"—that is how they are speaking. We blame our Ministers and our own people and I hold them responsible and hold the present Government responsible for the whole trouble; More so, I hold the ministers from this area responsible—Telangana Ministers. Without making much fuss about it if this opportunity is given to Telangana people, golden opportunity given to our Ministers, and if they fail, they will be held responsible for the future consequences and people will not forget and forgive them.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చాలా చీకటిగాను, నిస్సారంగానూ వున్నదని చెప్పడానికి నేను సాహసించి మీ ఎదుట నిలబడ్డాను. దీనిలో యిక్కడ తెలంగాణా సమస్య అక్కడ నక్సలైట్స్ అల్లరి వీటి గూర్చిన ప్రస్తావన తప్ప యింకేమీ లేదు. చాలా నిస్సారంగా వున్నది. దేశం మొత్తం మీద అనేక ముఖ్యమైన విషయాలపై కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని నిర్ణయాలు తీసుకుంటూ వుండగా, గవర్నరుగారి అడ్రెస్‌లో వాటిని తాకడం కూడా జరగలేదు. తెలంగాణా సమస్యపై పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు. కొంత మంది రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను సమన్ చేయమన్నారు; అటు తరువాత, అంతా కూర్చుని సమగ్రంగా ఆలోచించడానికి అవకాశం కల్పించాలనే అభిప్రాయాన్ని తెలియజేశారు. ఆ విధంగా చేయదలచుకున్నప్పుడు పి. డి. ఆక్టు క్రింద అరెస్టు చేసిన శాసన సభ్యులను, యితరులను కూడా వారి అభిప్రాయాలు వ్యక్తం చేయడానికిగాను వారిని కూడా విడుదలచేయవలసినదిగా, ఆ విషయం ఆలోచన చేస్తే బాగుంటుందని మాత్రం మనవి జేస్తున్నాను. ఏదయితేనేమి-పిల్లలగతి తారుమారైనది. వారికి పాఠశాలలు,

కళాశాలలు లేవు, ఇక్కడ ఉద్యోగులు కష్టపడడం జరుగుతున్నది. పరిస్థితి అంతా దారుణంగావున్నది. ఈ సమస్యను పరిష్కరించడంలో గవర్నమెంటు మిజరబుల్‌గా ఫెయిల్ అయిందని చెప్పకతప్పదు.

గవర్నరుగారి ప్రసంగములో నామమాత్రంగా కూడా బ్యాంకుల జాతీయకరణమును గూర్చి ప్రస్తావించలేదు.

అటు పార్లమెంటు సమావేశం జరుగుతూవుండగా, యిటువైపు నుండి ప్రధాన మంత్రి దానిని తీసుకురావడం చాలా అసమంజసంగా వున్నది. పార్లమెంటులో చర్చించి, జాతీయం చేసివుంటే బాగుండేది The manner in which the banks were nationalised is dictatorial and immoral. It is a fraud on the Constitution. దానిని గూర్చి గవర్నరుగారు తమ ప్రసంగంములో ఏమీ చెప్పకపోవడం యింకా శోచనీయంగావున్నది. పాపం, గవర్నరుగారు మాత్రం ఏమి చేస్తారు; అది మన మంత్రివర్గం తయారుచేయించిన సంపుటి, దానిని గవర్నరుగారిని చదవమన్నారు. వారు మాత్రం ఏమి చేయగలరు? వారు రబ్బరు స్టాంపు వేయడం తప్ప ఏమి చేస్తారు.

ఇక, రాయలసీమ విషయమున్నది. అక్కడ దుర్భరమైన దారిద్ర్యం తాండవిస్తూ వుండగా ముఖ్యమంత్రిగారు 60 మంది శాసన సభ్యులను సమావేశపరచి నేతిబీరకాయవంటి ఒక బోర్డును ఏర్పాటు చేస్తామనడం సబబు కాదు. We want a Board with statutory powers. స్టాట్యుటరీ పవర్సులేని నామమాత్రమైన నేతిబీరకాయ బోర్డు మాకు అవసరం లేదని మనవిచేస్తున్నాను. పవర్సు ఏమీ లేని బోర్డును వారు గనుక ఏర్పాటు చేసినట్లయితే వారితో మేము సహకరించమని నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. రాయలసీమ శాసనసభ్యులంతా యీ విషయంలో తగు పవర్సులేని బోర్డుగాని, కమిటీనిగాని నియమించడానికి నిరసన తెలియజేయాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ క్రింద యిది గనుక ఏర్పడకపోయినట్లయితే రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాన్నీ యీ బోర్డు చేపట్టడానికి అవకాశముండదు. తరువాత, రాయలసీమ అభివృద్ధికి గాను, పి. యల్. 480 ఫండ్సు నుంచి గాని, లేక యిటువంటి కార్యక్రమాలకు సహాయపడే యింటర్నేషనల్ బ్యాంకు నుంచి గాని లోన్స్ తీసుకుని రాయలసీమ అభివృద్ధికి కార్యక్రమాలను వెంటనే చేపట్టవలసినదిగా మీ ద్వారా మంత్రి మండలిని కోరుతున్నాను. పి. యల్. 480, యితర స్కీముల క్రింద, అంతర్జాతీయంగా మన కార్యక్రమాలకు సహాయం పొందడానికి మనకు చాలా అవకాశాలున్నాయి. వాటిని వుపయోగించుకుని రాయలసీమను అభివృద్ధి చేయడానికి యోచించవలసినదిగా కోరుతున్నాను. తద్వారా, మినెరల్ రిసోర్సెస్‌ను వుపయోగించుకోవడం, త్రాగునీటి వసతి ఏర్పడడం మొదలైన కార్యక్రమాలను అమలు జరపడానికి అవకాశముంటుంది. ప్రతి దానికీ డబ్బు లేదు, డబ్బు లేదనే యీ ప్రభుత్వం కనీసం బస్సురూట్లను వేలంవేసినట్లయితే, తద్వారా వచ్చే డబ్బుతో రాయలసీమ అభివృద్ధికి తోడ్పడడానికి అవకాశముంటుందని కూడా మనవిచేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు వున్నాయి, కాని సమయం లేకపోవడంవలన యింతటితో విరమిస్తున్నాను.

شری شیو راو شیٹ کر (نارائن کھیڑ )— جناب صدر - سب سے پہلے میں اپنے خیالات گزشتہ ۸ ماہ سے چلائی جانے والی تلنگانہ تحریک کے تعلق سے پیش کرونگا - ہمارا یہ اسٹیٹ خاندان مشترکہ کی حیثیت رکھتا ہے- ہم سنہ ۱۹۵۶ ع میں اس خاندان میں تلنگانہ کی حیثیت سے داخل ہوئے - اس لئے آج سنہ ۱۹۶۹ ع میں ہم کو علحدہ تلنگانہ کا مطالبہ کرنے کا حق حاصل ہے- چنانچہ آج تلنگانہ کے ڈیڑہ کروڑ عوام علحدہ تلنگانہ حاصل کرنے کے لئے ہر طرح سے تیار ہیں - اس تحریک میں آج نہ صرف طلباء بلکہ وکلاء - ڈاکٹرس - ین - جی - اوز - ولیج آفیسرس - بیوپاری - کاشتکار غرض یہ ہر قسم کا آدمی یعنی کراس سکشن آف دی سوسائیٹی اس میں شریک ہے - اور اسکے پیچھے ہے - جب اتنا بڑا اندولن گزستہ ۸ ماہ سے چل رہا ہے تو کسی کی طاقت نہیں کہ اس تحریک کو کسی غلط راستے پر بھٹکائے - چنانچہ اس کا آخری نتیجہ یہ ہےکہ علحدہ تلنگانہ ہو کر رہیگا - علحدہ تلنگانہ کے بغیر یہ اندولن ختم نہیں ہوگا - ہمارے بزرگ سری وی - بی راجو نے کہا کہ ہم ہین بین ایک ۸ نقاطی بروگرام کو لیکر چلینگے لیکن میں سمجھتا ہوں کہ یہ پروگرام ناکام رهیگا - راجو صاحب کو خود معلوم ہو گیا ہوگا کہ آندھرا کے کتنے بھائیوں نے انکے جذبات کی قدر کی ہے- گزستہ ایک ماہ سے وہ متواتر انٹگریشن کے لئے بول رہے ہیں لیکن آندھرا کے کسی بھائی سے اون کو کوآپریشن نہیں مل سکا - گزستہ دو تین دن کی تقاریر سے یہ بات ظاہر ہو گئی کہ آندھرا کے بھائی ان کے انٹگریشن کے بریوزل کے ساتھ نہیں ہیں - ان کو یہ سمجھ لینا چاھئے کہ انٹیگریشن کو لیکر آگے بڑھنے اور آندھرا کو ایک رکھنے کا جو بربوزل ہے آندھرا کے دوست اسکے ساتھ نہیں ہیں - ان میں وہ برادرانہ جذبات نہیں ہیں - وہ سنہ ۱۹۵۶ ع سے یہاں پر من مانی حکومت کرتے آرہے ہیں اب یہ چیز اون کے خون میں سرایت کر گئی ہےکہ وہ ہمیشہ ہم پر حکومت کرتے رهینگے -

گزشتہ ایک سال سے ہم مطالبہ کرتے آرہے تھےکہ تلنگانہ ایک بیک ورڈ ایریا ہےکم ازکم چار پانچ سو روپیہ ھی دےدئیے جائیں - لیکن ہمیشہ یہ کہا جاتا رہا کہ ہمارے پاس بیسہ کہاں ہے - جب کہ کچھ لوگوں نے مکھیہ منتری سے کہا ہمارے کئی کوٹ روپیہ ملنا ہے اوسمیں سے کچھ کوٹ روپیہ دیجئے تو انہوں نے کہا تھا کہ یہ کیا کوئی بش کوٹ ہے - کالا کوٹ ہے کیا کوٹ ہے لیکن میں اب پوچھتا ہوں کہ (۹) کروڑ روپیہ اب جو دیا جارہا ہے وہ کہاں سے آیا - کیا تلنگانہ کے حق میں نا انصافی نہیں ہوئی - جناب صدر میں کہوں کہ فبروری تک تو ہم پوری طرح شری برهمانند ریڈی کے ساتھ رہے- ان کی لیڈر شپ بر ہم کو بھروسہ رہا - مگر سپریم کورٹ کے فیصلہ کے بعد ان کا بھرم کھل گیا اور یہ معلوم ہو گیا کہ ہماری سرویسز کے تعلق سے یہ حکومت کوئی تیقن نہیں دے سکتی - چنانچہ سپریم کورٹ کے فیصلہ کے بعد ایک نئی صورت حال

پیداهوئی که نه هی اسٹیٹ گورنمنٹ اور نه هی سنٹرل گورنمنٹ اس موقف میں هیکه وه تیقنات دے سکے - اور نه هی کانسی ٹیوشنل رائٹس بر قرار رکھے جا سکتے هیں اس میں شک نہیں که کئی کمبٹیاں قائم هوئیں لیکن یه کمیٹیاں بھی اس موقف میں نہیں هیں که تلنگانه عوام کو کوئی جامع تیقن دے سکیں - چنانچه هم دیکھ رهے هیں کئی کمٹیوں کے باوجود آج تلنگانه کے عوام مایوس هیں - بھارگو کمیٹی کی رپورٹ ابھی تک نہیں آئی - وانچو کمیٹی کی رپورٹ نہیں آئی - اور اس کے نعلق سے کوئی فیصله نہیں هوا - اس سے هٹ کر میں پوچھتا هونکه سرویسز کے تعلق سے کیا هماری کیبنٹ فیصله نہیں کرسکتی - اگر هماری کیبنٹ فیصله نہیں کرسکتی هے تو اسکا مطلب یه هے که کیبنٹ میں ایمانداری کا فقدان هے - جب ایمانداری کا فقدان هے تو ایسی صورت میں تلنگانه کے عوام کیوں بھروسه کریں - جب بے اعتمادی کی کیفیت موجود هے نو یک جا رهنا فضول هے - همارا ایکجا ره کر آندھرا کے لئے قربانیاں دینا مس سمجھتا هوں که ایک مہمل بات هے - حکومت کی طرف سے یه کہا گیا که تلنگانه کینڈیڈیٹس کے لئے ۲ هزار ویکینسیز کرئیٹ کیگئی هیں - لیکن میں آپ کے سامنے یه بات ظاهر کرتا هوں که وهاں پر (۱۰۰) لوگوں کو رٹرنچ کیا گیا هے - جو لوگ دو دو تین تین سال سے سرویسز میں تھے ان کو رٹرنچ کرکے نئے لوگوں کو بھرتی کیا جا رها هے - میں پوچھتا هوں که یه طریقه کسطرح مناسب هے - یه کہنا کہاں تک حق بجانب هے که تلنگانه میں امپلائمنٹ کے نئے چانسس پیدا کئے گئے - یه کہنا که تلنگانه میں دو هزار جائدادیں کرئیٹ کئے گئے سراسر دھوکا هے - تلنگانه کے لوگ مزید دھوکے میں نہیں آئینگے - همارے آندھرا کے بھائی کہتے هیں که آپ تحریک ڈیموکریٹک هونا چاهئے - پرامن هوناچاهئے - میں پوچھونگا که اس تحریک کے سلسله میں جو هڑتالیں هو رهی هیں - جو بند هورهے هیں - جو جلسے اور جلوس نکالے جارهے هیں کیا وه پر امن نہیں هیں - کیا وه جمہوریت کی مظهر نہیں هیں - ایسے جلوس اور جلسوں پر پابندی عائد کرنا - پرامن لوگوں پر لاٹھی چارج کرنا - ان پر گیس کے شیل پھینکنا - گولی بارکرنا کیا جمہوری حکومت کے طریقے هیں - تلنگانه کا مطالبه کرنے کا هم کو بنیادی حق حاصل هے - جب یه حق مانگا جاتا هے تو ان لوگوں کو جیل میں رکھا جاتا هے - اون پر غلط سلط الزامات عائد کئے جاتے هیں که احتجاج کرنے والے بسس جلارهے هیں - سیندھی کی دوکانات لوٹ رهے هیں - یه بھی الزام عائد کیا جارها هے که یه لوگ قتل اور خون کے منصوبے بنا رهے هیں - یه سب غلط اور مہمل باتیں ان سے منسوب کرکے ان کو جیل میں رکھا گیا هے - یه چیز اظهر من الشمس هے که تلنگانه کے ساتھ (۱۴) سال سے جو نا انصافی هو رهی هے اور جس بر بریت کے ساتھ حکومت کیگئی هے اسکو اب تلنگانه کے دیڑھ کروڑ عوام برداشت نہیں کرسکتے - غلامی کے اس طوق کو توڑ پھینکنے کے لئے تلنگانه کا ویر تیار هے - اب تک تین سو جانوں کی قربانی دی جاچکی

ہے اور مزید ۳ ہزار جانوں کی قربانی دینے کےلئے بھی ہم تیار ہیں - لیکن تلنگانہ کے دیڑھ کروڑ عوام آب کے ساتھ رہنے کے لئے ہرگز تیار نہیں ہیں - آب کے ساتھ ہماری گزر بسر نہیں ہوسکتی - کیونکہ آپ کے دلوں میں صفائی نہیں ہے - اسٹیٹ کو بنائے رکھنے کا جذبہ نہیں ہے - اس لئے ہم چاہتے ہیں کہ ہندوستان میں علحدہ تلنگانہ کا ایک مضبوط یونٹ بنا کر رہیں - میں یہ چیتاونی دیتا ہوں کہ دکن سے یہ لہر اٹھ رہی ہے جو چوطرف پھیل جائیگی - چنانچہ کل یا پرسوں ہی ٹامل ناڈ کے چیف منسٹر صاحب نے کہا کہ ہمیں زیادہ پاورس ملنا چاہئے - جب وہاں پر ہندی کا سوال آتا ہے تو وہ لوگ کہتے ہیں کہ ہم ہندی نہیں چاہتے - میں کہونگا کہ اس طرح کا ڈس انٹگریشن چاہنے والے کسطرح ہندوستان کی سالمیت برقرار رکھ سکتے ہیں - اس کے برخلاف تلنگانہ پورے ہندوستان کو متحد رکھنے کے لئے سب سے آگے رہیگا - اور سب سے زیادہ قربانیاں دینے کے لئے تیار رہیگا -

جناب صدر یہ کہا جاتا ہے کہ آپ اپنا ایجیٹیشن واپس لے لیجئے - شانتی بنائے رکھئے - آپ خاموش رہئے - آج ہم جلسے کرتے ہیں جلوس نکالتے ہیں لاکھوں کی تعداد میں لوگ مظاہرے کرتے ہیں - لیکن کل شانتی ہونے کے بعد آپ تو یہی کہینگے کہ یہ تحریک تو چند لوگوں کی تحریک تھی - یہ چند خود غرض لوگوں کی تحریک تھی - اس کے پیچھے سیاسی اغراض تھے - جو لوگ نا امید ہوگئے ہیں یا جن لوگوں کو منسٹری نہیں ملی وہ اس تحریک کے پیچھے ہیں وغیرہ وغیرہ لیکن میں کہونگا کہ ایسا نہیں ہے بلکہ اس تحریک کے پیچھے تلنگانہ کا نوجوان جذبہ ہے - تلنگانہ کا نوجوان خون ہے - میں سمجھتا ہوں کہ آج نہیں تو کل تلنگانہ حاصل کئے بغیر تلنگانہ کا نوجوان خاموش نہیں رہیگا - ہمارے چند دوست منسٹریز میں شریک ہوگئے ہیں - لیکن ان لوگوں کا سواگت کیسے کیا جارہا ہے - میں ایک مثال دیتا ہوں جب شری راج نرسمہا صاحب منسٹر بننے کے بعد اپنی کانسٹی ٹیولسی میں گئے تو ان کا سواگت گدھوں کے ذریعہ کیا گیا - کالی جھنڈیوں سے کیا گیا - کہانوں پر جوتے اور چپل لٹکا کر ان کا سواگت کیا گیا - ایسے منسٹر کسطرح اسٹیٹ پر حکومت کرسکتے ہیں -

شری جے - وی نرسنگ راو - ایسی غلط باتیں ان کی عدم موجودگی میں کہنا گناہ عظیم ہے -

شری شیو راؤ شیٹ کر — آپ حیقت سے کیوں ڈر رہے ہیں - میں آپ کے سامنے صحیح بات کہہ رہا ہوں - جب آپ پلا ریڈی گئے تھے تو کس طرح سواگت کیا گیا -

شری جے - وی - نرسنگ راؤ — یہ سفید جھوٹ ہے - پلا ریڈی میں کچھ نہیں ہوا - ایسی غلط باتیں مت کیجئے -

مسٹر ڈپٹی اسپیکر — جنرل طور پر جو باتیں کہنا ہے کہئے -

شری جے - وی - نرسنگ راؤ - میری گزارش ہے کہ ایسی غلط باتیں نہیں بولنا چاہئے -

سری شیو راؤ شیٹ کر — یہ غلط نہیں ہے۔ میں ثابت کرونگا ۔

شری جے ۔ وی ۔ نرسنگ راؤ — یلا ریڈی میں کچھ نہیں ہوا۔

سری شو راؤ شیٹ کر — میں یہ عرض کرونگا کہ میں یہ ثابت کرنے کے لئے تیار ہوں ۔ جناب صدر ۔ میں یہ عرض کرونگا کہ میرے ضلع میں کوئی بھی ایم ایل اے تلنگانہ کے کسی معمولی سے آدمی سے مقابلہ کرکے دیکھ لے ۔ میں چیلنج کرتا ہوں ۔ میں دعوت دیتا ہوں کہ کوئی بھی آدمی تلنگانہ تحریک پر کنٹسٹ کرکے دیکھ لے اور غلط ہو تو میں مستعفی ہونے کے لئے تیار ہوں ۔ آپ تو راجے مہاراجے ہیں ایک معمولی آدمی سے مقابلہ کرکے دیکھ لیجئے ۔ تلنگانہ مسئلہ پر کسی کو بھی مقابلہ کرنے کی ہمت ہے تو کیا ؟ آپ اس کو غلط کہہ کر اس تحریک کو دبا نہیں سکتے ۔ آپ مستعفی ہوجائیے اور استفاء دیکر تلنگانہ کے مسئلہ کو حل کیجئے ۔ میں اس ہاوز سے ادباً گزارش کروں گا کہ ڈپٹی چیف منسٹر صاحب میرے ضلع کی کسی بھی کانسٹی ٹیوانسی سے مقابلہ کرکے دیکھیں ۔ اگر آپ چن کر آجائیں گے تو میں مستعفی ہوجاؤں گا ۔

شری جے۔ وی ۔ نرسنگ راؤ — آپ خود مستفی ہوکر اسی کانسی ٹیوانسی سے آجائیے ۔ ہمت ہے تو لڑ کر آئیے ۔

شری شیو راؤ شیٹکر — میں تیار ہوں ۔

(Mr. Speaker in the Chair )

Mr. Speaker :—I do not know the matter under dispute. Can you speak in Telugu ?

Sri J. V. Narasinga Rao :—I respectfully submit that he has been criticising the Hon. Minister who is not in the House and in all sorts of manner and in several things which were basically unfounded. He was alleging..

Mr. Speaker :—Unfortunately I am not able to understand the language in which you are speaking. Either you speak in English or in Telugu. But if you persist in speaking in Urdu, I will have to ask some Hon. Member to translate every sentence you are speaking.

شری شیو راؤ شیٹکر — میرے اس حق کو آپ روک نہیں سکتے ۔ یہ میرا حق ہے میں اردو میں بول سکتا ہوں ۔

Mr. Speaker :—I am not objecting to your speaking in Urdu. The only thing is to understand you I have to seek the assistance of some member to trans-late. If you speak one or two sentences, I will ask some of the members to translate. I must understand what you are speaking. Otherwise I won't be in a position to control you,

(శ్రీ) శివరావు షేట్కర్ :— తమరు ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ స్పీకరుగా ఉన్నారు. ఉర్దూ కాని హిందీకాని నేర్చుకోవాలనే కోరిక తమకు వచ్చిందా? 14 సంవత్సరాలలో ఏమైనా కష్టపడ్డారా?

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పింది బాగానే ఉంది.

శ్రీ శివరావు షేట్కార్ :—అటువంటప్పుడు తెలంగాణా ఉమ్మడి గా ఉండాలంటే ఎట్లా వుంటుంది? తమరు బద్రీవిశాల్ పిట్టీ గురించి ఇదివరకు అన్నారు. భారత దేశంలో ఉండి హిందీ అర్థం చేసుకోకపోతే—

శ్రీ కే. రామనాథం :—ఆంధ్రప్రదేశ్‌లో ఉండి తెలుగు రాకపోతే అంత కంటె .....

మిస్టర్ స్పీకర్ :—పిట్టీగారు హిందీలో మాట్లాడితే వారి భాష నాకు తెలియనందువల్ల ఏదైనా కాంట్రవర్సీ వచ్చినప్పుడు ఎట్లా తెలుసుకోగలను? కాంట్రవర్సీ లేనంతవరకు ఎవరు ఏ భాష మాట్లాడినా ఫరవాలేదు కాంట్రవర్సీ వచ్చినప్పుడు నాకు రాని భాష ఐనప్పుడు ఎవరినైనా అడిగి తెలుసుకోవాలి కదా.

శ్రీ శివరావు షేట్కార్ :—కాంట్రవర్సీ ఏమీలేదు. నా కాన్‌స్టిట్యుయన్సీ ప్రక్క రాజ నరసింహాగారి కాన్‌స్టిట్యుయన్సీలో వారు వెళ్ళినప్పుడు జరిగిన స్వాగతం గురించి చెబుతున్నాను. ఎట్లా ఘనంగా జరిగిందో చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—కాంట్రవర్సీ లేకపోతే ఇంత తీవ్రత ఎందుకువస్తుంది?

శ్రీ శివరావు షేట్కార్ : —వాస్తవం నేను మాట్లాడితే బాధ కలిగింది.

మిస్టర్ స్పీకర్ :—అట్లా మీరు అనుకుంటూ ఉండవచ్చును. కాని నేను తెలుసుకోవాలి కదా కాంట్రవర్సీ వచ్చినప్పుడు.

శ్రీ శివరావు షేట్కార్ :—నేను ఏ శబ్దమూ అన్‌పార్లమెంటరీగా చెప్పలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు తెలుగులో మాట్లాడండి. అవసవ్యపు మాటలు రావు.

Sri Shiv Rao Shetkar :—I have no fluency. With all respect to the House I feel, Sir, I can only speak in Urdu because I graduated in Urdu and I practised in Urdu as an advocate.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారికి ఇష్టమైన భాషలో మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్ :—ఎవరికి ఇష్టమైన భాషలో వారు మాట్లాడవచ్చును. ఇతరులు అర్థం చేసుకోవాలి కదా. మీకు ఉరుదూ ఎంతవరకు అర్థం అవుతుందో కాని నాకు మాత్రం తెలియదు.

شری شیو راؤ شیٹکر۔ اردو اس اسٹیٹ کی دوسری بڑی زبان ہے تو پھر ایسی صورت میں میرے دوست اسکو سمجھنے سے کیوں قاصر ہیں ۔ کیوں اسکو سمجھنے سے گریز کررہے ہیں ۔ یہاں کی آبادی کا ۱۰ فیصد حصہ اردو بولتا ہے پھر آپ کیوں اردو سمجھنے سے کتراتے ہیں ۔ یہ کوئی بدیسی زبان نہیں ہے ۔

میں میرے دوستوں سے ۔ لیڈروں سے ۔ ڈپٹی چیف منسٹر صاحب سے اور شری وی ۔ بی راجو صاحب سے عرض کروں گا اگر آپ سمجھتے ہیں کہ اس تحریک کے پیچھے میجارٹی نہیں ہے تو پھر اوپنین پول کروا کے دیکھ لیجئیے آپ صدر راج کا اعلان کردیجئیے اور پھر اوپنین پول کروائیے ۔ اوپنین پول کروائے بغیر یہاں کے لیڈروں کو جیل میں اندھا دھند ڈال دینے سے کیا فائدہ ہے ۔ میں کریم نگر کے تعلق سے عرض کرونگا کہ وہاں پر پان بیچنے والوں کو رکشا چلانے والوں کو کرانے کی دوکان والوں کو پی ۔ ڈی ۔ ایکٹ کے تحت ارسٹ کر کے نظر بند کردیا گیا ہے ۔ کیا پی ۔ ڈی ۔ ایکٹ اس لئے ہے ہمارے لیڈروں کو راجمندری جیل بھیجدیا گیا اور وہاں ان سے ہومیلیٹنگ برتاؤ کیا جارہا ہے۔ ان سے نازیبا برتاؤ کیا جارہا ہے ۔ یہ بات کسی طرح سے مناسب نہیں ہے ۔ آج پورے تلنگانہ میں ایک جذبہ ہے ایک آگ بھڑک رہی ہے کہ ان کے لیڈروں کے ساتھ ناروا سلوک کیا جارہا ہے ۔ وہ آج خاموش تماشائی ہیں لیکن وہ کل ایک آتش فشاں پہاڑ بنکر پھٹ پڑینگے ۔ اس واسطے میں عرض کرونگا کہ جو لوگ جیلوں میں نظر بند ہیں ان کو جلد سے جلد رہا کردیا جائے اور جو چھ لاکھ بچے آج مدرسوں اور کالجوں کو نہیں جارہے ہیں ان کو کالج اور مدرسوں کو بھیجنے کے لئے صدر راج نافذ کیا جائے اور اوپینین پول لیا جائے ہم ادھا دھند تلنگانہ کی مانگ نہیں کررہے ہیں ۔ اگر اوپنین پول میں تلنگانہ تحریک کے لئے ووٹ نہ آئیں تو ہم اسی طرح غلامی کی زندگی بسر کرنے کے لئے تیار ہیں ۔ میں آندھرا کے بھائیوں اور دوستوں سے یہ عرض کرونگا کہ اگر آپ نے آٹھ مہینے کے بعد بھی تلنگانہ تحریک کو نہیں سمجھ سکے ہیں تو سنہ ۱۹۷۲ ع میں تو آپ کو سمجھنا پڑے گا ۔ لیکن سنہ ۱۹۷۲ ع تک تلنگانہ کو جلانے کے لئے اور اس کو برباد کرنے کے لئے کیوں تیار ہیں ۔ میری ونتی ہے کہ ایک اسٹیٹ دوسرے اسٹیٹ سے برادرانہ طور پر جدا ہوجائے تو اچھا ہے۔ اسی میں ہی ہماری بھلائی ہے۔ اگر تلگو زبان کے دو اسٹیٹ ہورہے ہیں تو میں سمجھتا ہوں کہ اس سے تلگو کا نقصان نہیں ہوگا ۔ میری سب سدسیوں پرارتھنا ہے کہ وہ علحدہ تلنگانہ اسٹیٹ بنانے کے لئے ہمارا ساتھ دیں ۔ جئے ہند —

శ్రీ డి. సత్యనారాయణ (చేవెళ్ళ) :—అధ్యక్షా. తెలంగాణాలో జరిగిన ఎనిమిది మాసాల కర్మకాండ గవర్నరుగారి ప్రసంగంలో ఏదో జరిగింది, సర్దుకుంటుంది. సర్దుకు పోతోంది అని చెప్పడం చాలావిచారకరం. వందల ప్రాణాలు బలి కావడం, నిరవధికంగా విద్యార్థుల విద్య పాడై పోవడం, ప్రజాధనం ఐన

ప్రభుత్వ ఆస్తులు నష్టపోవడం ఇదంతా ప్రభుత్వం చిన్న తమాషాగా భావించడం తైమూర్ లంగ్ ప్రభుత్వాన్ని జ్ఞాపకానికి తెస్తున్నది. గత సమావేశంలో నిర్దిష్ట సమయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాలు, సర్వీసెస్ విషయంలో కాని నిధుల విషయంలో గాని, సరిచేయకపోతే ప్రభుత్వం వైదొలగి త్యాగం చేస్తుందని భావించాము. గాంధీపేరు చెప్పుకుని బ్రతితే ఈ ప్రభుత్వం గాంధీ శతాబ్ది సంవత్సరంలోనైనా దీనిని గౌరవించక ఇకముందు బ్రతకడానికి అవకాశం చేకూర్చుకుంటుంది అనుకున్నాము. అదీ కాక త్యాగం. త్యాగం అని వి.బి.రాజుగారు నిన్న మొన్న వక్కాణించారు త్యాగం అనేది బహుశా ఈ ప్రభుత్వంలో ఉండే మహానుభావులకు కంచు కాగడాతో వెతికినా కంటపడదు. ఈ ఉద్యమంలో లాభపడినది, నష్టపడినది ఎవరు? సామాన్యంగా ఆంధ్ర ప్రాంతం మిత్రులు ఒక బాధగా యిక్కడ ఉన్న ఆంధ్రులకు కష్టం అవుతున్నదనే దృష్టి తప్ప సామాన్యంగా ఆంధ్రరాష్ట్రం సమైక్యంగా ఉండాలనీ లేక మగం అంతా అభివృద్ధి చెందాలనే దృష్టితో కృషిచేసి దీక్షా కంకణం కట్టుకొనకపోవడం దురదృష్టం. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి ఎవరో కొంతమంది డబ్బుగలవారు ఏదో రమ్మీ ఆడారని అలాంటివారు తెలంగాణాలో లేరని సామాన్య తెలంగాణావారు చూస్తున్నారని రాజుగారు అన్నంతమాత్రాన ఆంధ్ర పెద్దమనిషి వారిని మీరుఅలా చూస్తున్నారని వావిలాల వారివంటివారు ఫీలయితే ఏమి చెప్పాలో నాకు అర్థంకావడంలేదు. ముఖ్యంగా కలసి ఉండాలనే భావం ఉభయులయందుఉంటేనే సాధ్యపడుతుంది. కాని ఒకరు ఉండాలని ఒకరులేకపోవడం అనేది కాదు. సెపరేటు తెలంగాణా అడిగేవారికే ఆ కోరిక ఉంది వేరే వారికి లేదని కాదు. ఇవ్వాళ పీడించబడిన ప్రజలదీ ఉద్యమం. ఇదిపరకు పీడించడానికి సహాయపడినవారు, లాభపడినవారు ఈ నాడు అధికసంఖ్యాకులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారని చెప్పకతప్పదు. ఎందుకంటే మోఖా పరస్తి. మోఖాననుసరించి లాభపడతారు. నిన్న తెలంగాణావారికి, అన్యాయం చేసినప్పుడు ఈ ప్రభుత్వంతోనే ఉండి చేతులు కలిపి కోటానుకోట్లు గడించిన మీ కాంగ్రెసు సోదరులే ఈ నాడు తెలంగాణా ఉద్యమంలో నాయకత్వం వహించారంటే వారు తెచ్చిన ఉద్యమం కాదు. బ్రహ్మానందరెడ్డిగారికి యింకొకరికి ఆపస్ తగాదా అనుకోవడం పొరపాటు అని రాజుగారు అన్నారు. అది అక్షరాలా నిజం. ఈనాడు యింకొక ప్రశ్న ఉన్నది. ప్రత్యేక తెలంగాణా అడిగే ఎం.ఎల్.ఏలు ఎంతమంది ఉన్నారంటున్నారు. అసలు ప్రత్యేక తెలంగాణా అనకుండా వారు కాన్‌స్టిట్యూయన్సీలలో తిరిగే ధైర్యమూ స్థైర్యమూ ఉన్నవా ఎవరైనా తిరుగగలరా? ఎవరయినా తిరుగుతున్నారా? అది కాస్త ఆలోచించి చూడండి. ఈ రోజు యిక్కడ ప్రభుత్వం వెంబడి తెలంగాణా ఎం.ఎల్.ఏలు సమై

క్యంగా ఉండాలని వోటుయివ్వవచ్చు. కాని ఎవరయితే అక్కడ అట్లామాట్లాడే వారో వారి కాన్‌స్టిట్యూయన్సీలకు పోయి పోలీసులు లేకుండా సర్వసామాన్యంగా తిరిగి ప్రజలందరితో సెపరేటు తెలంగాణా కాదు, సమైక్యంగా ఉండాలనే భావం తెచ్చే మహానాయకులు ఉన్నారా? ఇప్పుడు ఓటు యిచ్చినంతమాత్రాన లాభం లేదు. మొత్తానికి తెలంగాణాలో తెలంగాణావారికి జరిగిన అన్యాయాలు జరుగుతున్న హింసాకాండ దూరం చేయాలంటే మొత్తం మంది కలిసి కృషిచేయాలి. ఈ ప్రభుత్వం విఫలం అయిపోయింది. వారు ప్రజాస్వామ్యాన్ని గౌరవించి వెంటనే రాజీనామా చేసి రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటు చేయాలి. సమైక్యంగా ఉండాలా, విడిపోవాలా అనే ప్రశ్న తదనంతరం తేల్చుకోవాలి. మొత్తానికి ప్రశాంత వాతావరణం ఏర్పాటుచేసి ప్రజల అభిప్రాయం ప్రకారం కలిసి ఉండాలా లేక విడిపోవాలా అనే ప్రశ్న తదనంతరం తేల్చుకోవచ్చును. ప్రభుత్వం మాత్రం ఈ ప్రభుత్వం రాజీనామాచేసి ప్రజాసామ్యానికి విలువ కలిగించాలని నేను అధ్యక్షుల ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమయం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి(పత్తికొండ):—గవర్నరుగారి ప్రసంగంలో రాష్ట్రం లోని ప్రధాన సమస్యను పేర్కొనకపోవడం చాలా విచారించవలసిన విషయం. శాశ్వత క్షామానికి గురిఅయిన ప్రాంతం రాయలసీమ ప్రాంతంకు శాశ్వత క్షామ నివారణగురించి ప్రస్తావించకపోవడం విచారకరం. మొత్తం రాష్ట్రంలో చాలా తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతం రాయలసీమ. ఈ సంవత్సరం కూడా అక్కడ వర్షాభావంఉంది. తిండికి, పనులకు, పశుగ్రాసానికికూడా అక్కడ పడుతున్న బాధలు వర్ణించడానికి వీలు కాని దుస్థితి అక్కడ ఉంది. దాని గురించి తీసుకున్న చర్యల గురించి ఒక ముక్క కూడా లేకపోవడం చాలా ఆశ్చర్య పడవలసిన విషయం రాయలసీమ శాశ్వత క్షామ నివారణకు చర్య తీసుకోవలసి నదిగా యిక్కడ తెలంగాణాలో బ్రహ్మాండమైన ఆందోళన వచ్చిన సమయంలోనే రాయలసీమలో మనంకూడా యిప్పుడే ఆందోళన చేస్తే ప్రభుత్వం కదులుతుందని మహాసభలుచేసి విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపుకోవడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు అయినప్పటికి శాశ్వత కరువు నివారణకు ఏమీ ప్రయత్నం చేయకుండా ఎప్పటికప్పుడు 5 లేక 10 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఊరుకుంటున్నారు. అందుచేత బలమైన ఉద్యమం నిర్మిస్తే తప్ప ప్రభుత్వం మేలుకొనదనే అభిప్రాయం ప్రజలలో ఉన్నది. శాశ్వత కరువు నివారణకు ప్రయత్నం చేయకుండా డెవలప్‌మెంటు బోర్డు యిస్తామని చెబుతున్నారు. శాశ్వత కరువు నివారణ జరిగితే వెనుకబడినతనం తగ్గుతుంది. రాయలసీమ వెనుకబడినతనం, వర్షపాతం చాలా తక్కువఉన్న ప్రాంతం అనే విషయం ఈ శాసనసభద్వారా విజ్ఞప్తులద్వారా

ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. కేవలం డెవలప్మెంటు బోర్డు ఇస్తా మని మన ప్రభుత్వం చెప్పడం జరిగింది. డెవలప్మెంటు బోర్డుద్వారా జరిగేది ఏమీ లేదని దృఢమైన అభిప్రాయం. డెవలప్మెంటు బోర్డుద్వారా పారిశ్రామీ కరణ జరగదు. రాయలసీమకు వర్షం పడకపోవడం ప్రకృతిలోనే ఉంది. అక్కడ పారిశ్రామీకరణ జరగాలి. ఇప్పుడున్న చిన్న నదులకు వంకలకు ఆనకట్టలు కట్టాలి 20 సంవత్సరాలనుంచి శాంక్షను అయినవికూడా నిర్మాణం కొంతవరకు పూర్తయినవి కొన్ని మాత్రమే కొన్ని ప్రారంభించి నిలిపేశారు. కొన్ని నిర్మాణానికి పూనుకోకుండా జాప్యం చేయడం జరిగింది. అటువంటి ప్రాజెక్టులు, ఆనకట్టలు చెరువులు, కుంటలు పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

భూగర్భములో వున్న నీరు రిగ్స్ద్వారా వెలికితీసి, విద్యుచ్ఛక్తిని వినియోగించి రాయలసీమను బాగుపరచడానికి వీలున్నది. మద్రాసులో లేవా వెనుకబడ్డ ప్రాంతాలు అంటారు? బెంగాలులో లేవా అంటారు? కాని ఇటువంటి ఉద్యమాలు అక్కడ రాలేదు. డెవలప్మెంటు బోర్డుద్వారా కాదు. భారీ పరిశ్రమలను పెట్టండి. ఎరువుల ఫ్యాక్టరీని పెట్టండి. రాయలసీములో వున్న మినరల్ రిసోర్సెస్ను ఉపయోగించండి. 2, 3 సంవత్సరాలలోనే ప్రతి గ్రామము ఎలక్ట్రిఫై చేస్తామని మద్రాసు గవర్నమెంటు చెబుతూఉంటే ఇక్కడ రెమ్యూనరేషన్ అని పెట్టి తక్కువ గ్రామాలను ఎలక్ట్రిఫై చేశారు, అటువంటిది ఏమీ లేకుండా ప్రతి గ్రామానికి బావులు త్రవ్విస్తాము, బావుల నీరు పొలాలకు ఉపయోగించేటట్లుగా చేస్తామని, గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఇస్తాము అని ఒక ప్రణాళిక వేయాలిఅని మనవి చేస్తున్నాను. అక్కడ అభ్రకం దొరుకుతుంది. ఇనుమును జపానుకు ఎగుమతి చేస్తున్నారు. ముగ్గురాయి దొరుకుతుంది, రాయలసీమ ఖనిజ సంపదకు పేరెన్నికగన్నది. సమగ్రమైన సర్వే జరిపి తగిన పనులు వెంటనే ప్రారంభిస్తే అనేకమందికి నిరుద్యోగ సమస్య పోతుంది. రాష్ట్రములో వున్న అసమానత్వము పోతుంది కదా. తెలంగాణా వారిలో వెనుకబడ్డవారము అనే ఫీలింగ్ వున్నట్లుగానే రాయలసీమలో వున్నది. అది పోతుంది కదా అని మనవి చేస్తున్నాము. అసమానత్వము పోయినప్పుడే వేర్పాటు ధోరణి పోతుంది. ప్రభుత్వములో జరుగుతున్న దుబారాను తగ్గించి క్షామ నివారణ పథకాలను ఎందుకు తీసుకోకూడదు అనేది ఉన్నది, రాయలసీమ బోర్డును ఏర్పాటు చేసినా పాలకవర్గములో వున్న ఏ కొద్ది మందికో సలహాలిచ్చే అధికారము వుంటుంది. సామాన్య ప్రజలు అభివృద్ధికి వచ్చే మార్గము కన్పిస్తుందా? భారీ పరిశ్రమలను పెట్టండి, భూసంస్కరణలను తీసుకొనిరండి ఇది కమ్యూనిస్టులు చెప్పినమాట కాదు. ఇప్పుడు తెచ్చిన భూసంస్కరణల వలన ఒక్క ఎకరము భూమికూడ లభించలేదు. బంజరు

భూములు పేదవారికి దక్కలేదు. ప్రజా ఉద్యమము బలముతో కాన్తో, కూన్తో సంపాదించుకున్న బంజరు భూములను అమలులో పెట్టుకోలేని స్థితిలో ప్రజా ఉద్యమాలున్నవి. ప్రజలు చైతన్యవంతులై బంజరు భూములు తీసుకోడానికి ముందుకు వస్తారో అక్కడ అనేకమైన క్లిష్ట పరిస్థితులు ఉద్భవించే పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఈ కాంగ్రెసు పరిపాలనా విధానమువల్ల బంజరుభూములు పేదవారికి దొరకడము లేదు. దున్నేవారికే భూమి అనే సూత్రమును అమలుపరిస్తే ఆహారోత్పత్తి ఎక్కువ జరుగుతుంది. శాస్త్రీయ పద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తి అధికము చేసి ఆహార సమస్యను పరిష్కారము చేస్తామంటే కాదు అని మనవిచేస్తున్నాను. మూల సమస్యా పరిష్కారము కావాలి. ఇది ఏదో కమ్యూనిష్టులు చెబుతున్నారని పెడబొబ్బ పెట్టనక్కరలేదు. ఈ జిప్టులో భూ సంస్కరణలను చేశారు. బర్మాలో భూములను పంచారు. భూస్వాముల చేతులలో వున్న భూమిని తీసి పేదవారికి ఇచ్చినప్పుడే తెలంగాణాలో గాని, రాయలసీమలో గాని ఆంధ్రలో గాని ఎక్కడైనా గాని అసమానత్వము పోతుంది. సమైక్యతా భావము వస్తుంది. 4 కోట్ల తెలుగు ప్రజలు అన్నదమ్ములవలె వుండి రాష్ట్రములోని రిసోర్సెస్‌ని ఉపయోగించుకొని అభివృద్ధికి రావడానికి వీలు వుంటుంది. ఖర్చుపెట్టవలసిన రీతిలో ఖర్చుపెట్టకుండా పదవులు నిలబెట్టుకొందామనే ఆదుర్దాతో ప్రజల ధనాన్ని మంచి నీటిప్రాయంగా ఖర్చు పెట్టే పరిస్థితులలో రాష్ట్ర సమైక్యత నిలువదు. రాష్ట్ర సమైక్యత నిలవకపోవడానికి ప్రస్తుతము అనుసరించుచున్న పద్ధతులే అని జ్ఞాపకము చేస్తున్నాను. రాయలసీమబోర్డు ఆవసరము అటువుండనివ్వండి. అధికారాలు లేని బోర్డు వున్నా ఒక్కటే లేకపోయినా ఒక్కటే. అధికారాలు కొద్దిమంది చేతులలో వుండి ఆ డబ్బును ఖర్చుపెట్టుకొనే అధికారము వుంటుంది. దానివలన మూల సమస్యలు పరిష్కారము కావు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగము చేసుకోవాలి. విద్యుచ్ఛక్తిని 4 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అందచేస్తామని స్కీము తీసుకొన్నప్పుడే రాయలసీమలో క్షామము పోతుంది. 4 కోట్లో, 5 కోట్లో మట్టి రోడ్లకు ఖర్చు పెట్టి వర్షాలు వస్తే కొట్టుకొని పోయి వాటి స్వరూపముకూడ కన్పించని ప్రయోజనరహితమైన కార్యక్రమాలు మానుకొని, శాశ్వత ప్రయోజనకరమైన పనులు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగమును చదవడము జరిగింది. అందులో 8 పేజీలలోను 5 పేజీలలో తెలంగాణా పరిస్థితి గురించి వ్రాయడము జరిగింది. జనవరి 19 అగ్రిమెంటు, ప్రధానమంత్రి 8 పాయింట్స్ ప్లాను, ప్లానింగ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ అని ఏవో సూచించారు కాని ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంతత ఎట్లా ఏర్పాడాలి. ఆంధ్ర సమై

క్యత ఎట్లా ఏర్పడాలి అనే దానిలో కొంచెముకూడ సూచనలు చేయనందుకు విచారపడుతున్నాను. ప్రత్యేక తెలంగాణా నినాదము ఎట్లా వచ్చింది అని ఆలోచించినప్పుడు గవర్నమెంటు ఎంప్లాయిస్‌లో ఆంధ్ర ఉద్యోగుల సుపీరియారిటీ కాంప్లెక్స్‌వల్ల వచ్చిందని మనవిచేస్తున్నాను. ఉద్యోగుల నుంచి విద్యార్థులకు ప్రాకిపోయినది. వారు ఉద్యోగాలకు వచ్చేటప్పటికి ఇదే పరిస్థితి అనే భావాలు వచ్చినవి. సర్‌ప్లసెస్ విషయములో అయితేనేమి, సర్వీసెస్ విషయములో అయితే నేమి ప్రత్యేక తెలంగాణా అనే నినాదము బయలుదేరినది. ఈ నినాదాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు భాష ప్రతిపాదికగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే—తెలంగాణా అనేది కార్యరూపములోకి వస్తే భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతము వినాశము చేసే విషయము అవుతుంది అనే భయము వున్నది. ఆంధ్రప్రదేశ్ సమైక్యత చాల అవసరము అని తమ దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రము సమైక్యంగా లేకపోతే ఈ నినాదము విదర్భలో రావడానికి అవకాశము వుంది. యు. పి. లో 3 రాష్ట్రములు కావాలని అంటున్నారు. మైసూరులో పాత మైసూరు కావాలని అంటున్నారు. దీనివల్ల దేశమంతా ఛిన్నాభిన్నమైపోయే అవకాశము వున్నది. మన దేశములో ప్రజాస్వామ్యము వున్నది. ఇది పరీక్షా సమయము. ఇవాళ వున్న రాజకీయ పరిస్థితులను చూస్తే చాల అధ్వాన్నము గావున్నవి అని చెప్పకతప్పదు. ఇలాంటి పరిస్థితులలో సమైక్యత చాల అవసరము. ఆంధ్ర ప్రదేశ్ సమైక్యత చిన్నాభిన్నమైపోతే భారతదేశ ఐక్యత దెబ్బ తినే పరిస్థితి వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంత వాతావరణము ఏర్పడవలసిన అవసరము ఎంతో వున్నది. ఇక్కడ ప్రశాంతత వున్నదని అనుకొంటున్నాము. ప్రేక్షకులు గాలరీలో ఒక్కరు కూడ లేరు. సభ్యులు వస్తూవుంటే పోలీసువారు పాస్‌లు చూపించాలన్నప్పుడు, ఎక్కడ చూసినా పోలీసు వుండడము చూస్తున్నప్పుడు ఎక్కడ ప్రశాంతత వున్నది అని అన్పిస్తున్నది. నెలకు ఒక కోటి రూపాయలు దీనికి ఖర్చు పెడుతున్నట్లు వున్నది. ఇవన్నీ చూస్తే ప్రశాంతత లేదని చెప్పవలసివుంటుంది. ప్రశాంతత ఎప్పటివరకు లేకుండా వుంటుందో అంత వరకు రాష్ట్ర సమైక్యత కాపాడుతాము అంటే అది కేవలము పూర్తిగా పొరపాటు అని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంతత ఏర్పడాలి. అప్పుడే సమైక్యత కాపాడడానికి అవకాశము వుంటుంది. ఎలాంటి మార్గాలు అవలంబిస్తే ప్రశాంతత వస్తుందనేది ఆలోచించాలి. కేబినెట్ విస్తరణ జరిగింది. అయినప్పటికి ఎక్కడో ఆక్కడ బాంబులు పేలడము చూస్తున్నాము. మా ఖమ్మం జిల్లాలో 2 ఎలిమెంటరీ స్కూళ్లను తగులబెట్టారని పేపర్సులో చదివాము. కనుక ఈరోజు పరిస్థితి చూస్తే ఎలాంటి మార్గాలు అవలంబిస్తే బాగుంటుందో ఆలోచించాలి. దానికి కేబినెట్ ఎక్స్‌పాన్‌షన్ జరిగింది. అయినప్పటికి ఎక్కడో

ఒక బాంబు పడడం అల్లరులు జరగడం ఖమ్మం జిల్లాలోనే రెండు ఎలిమెంటరీ స్కూల్సు తగలపెట్టడం జరిగిందని పత్రికలలో చూస్తున్నాం. ఇక విద్యార్థులు బోరు బేక్ బాన్ ఆఫ్ ది కంట్రీ—వారి జీవితం ఒక సంవత్సరం నాశనం అయి పోయింది. రెండవ సంవత్సరంకూడ పోతోంది. స్టూడెంట్స్ కమ్యునిటీని అట్లాగ చూస్తే పరిస్థితి బాగుపడదు ఫ్లాన్ పరిస్థితి చూస్తే, మిగతా దేశాల పరిస్థితి చూస్తే స్టూడెంట్ కమ్యునిటీ విప్లవాన్ని తీసుకునిరావడానికి ఆస్కారమవుతుంది అనేది దేశ చరిత్రవలన తెలుస్తోంది. కనుక విద్యార్థులను ఆకర్షించడానికి ఉద్యోగస్థులను ఆకర్షించడానికి కృషి చేయాలి. తెలంగాణా నినాదం పోవాలంటే వయామిడియా పాలసీ అనేది రావాలి. అది ఒక రాడికల్ పాలసీగా ఉండి తెలంగాణా వారిని ఆకర్షించేదిగా ఉండాలి అన్నప్పుడు నేను ఒక సూచన చేస్తాను. ఇప్పటికయినా ఒక పార్టీ మీటింగును కాల్ ఫర్ చేసి తుర్ణంగా చర్చించి ఏమి చేయాలనేది ఆలోచించి చేయాలి. రెండవది డిటెన్యూస్ ను వదలి వారితో రాజీ మార్గంలో టాక్స్ ప్రారంభిస్తే కనీసం 1972 వరకయినా యీ అలజడి లేకుండా ఉంటుంది. స్టూడెంట్స్ చదువు దెబ్బతింది, ప్రొఫెషను దెబ్బతింది, గోడలపై అసహ్యంగా వ్రాతలు జరిగినాయి, ఎంతోమంది ఆంధ్రప్రజానీకం ఇక్కడనుంచి వెళ్లిపోయినారు. కనుక ప్రశాంత పరిస్థితి ఏర్పడకపోతే ఎంతో అన్యాయం మనం యీ దేశానికి చేసినవారమవుతాము కనుక టాక్స్ ప్రారంభించి వయామిడియా పాలసీకి వస్తే బాగుంటుంది. అంతేకాని కేబినెట్ ఎక్స్‌పాన్షను జరిగింది ప్రశాంతత ఏర్పడిందనుకుంటే అది కేవలం పొరపాటని అంటున్నాను. మూడవది తెలంగాణా రీజినల్ కమిటీకి ఎక్కువ పవర్స్ ఇవ్వాలి. ఇంక సర్‌ప్లస్ ఎమౌంట్స్ విషయం. భార్గవ కమిటీ ఉంది. ఇంత డిలే దీనికెందుకో అర్థం కావడంలేదు. ఇప్పటికయినా భార్గవా కమిటీ రిపోర్టు త్వరగా బయటపెట్టండి. వాంఛూ కమిటీ సర్వీసెస్ విషయంలోచెప్పింది త్వరగా ప్రవేశ పెట్టి ప్రశాంతపరిస్థితి వచ్చేట్లుచేయండి. అంతేగాని కేబినెట్ ఎక్స్‌పాన్షన్ ద్వారా ప్రశాంత పరిస్థితి వస్తుందనుకుంటే ఎలాగ? ఒక రోగికి జబ్బు ఏమిటో తెలుసుకుని దానికి నివారణ కనిపెట్టాలిగాని కాబినెట్ ఎక్స్‌పాన్షన్ ద్వారా ప్రశాంత పరిస్థితి వస్తుందనుకుంటే ఎట్లాగ? కేబినెట్ ఎక్స్‌పాన్షన్ చేసుకోవచ్చు, మేము విమర్శించడము లేదు. కాని ఇంకా ఇతర మార్గాలు చేపట్టాలి. ఏజిటేషను తగ్గలేదు. కారణం డిటెన్యూస్ జయిలులో ఉన్నారు. నెలకి ఒక కోటి రూపాయలు ఖర్చుచేస్తున్నారు ఇప్పుడు. 1972 వరకు ఒక నెలకు కోటి రూపాయలు ఖర్చుచేసి ప్రశాంతత ఏర్పరుస్తారా అని అడుగుతున్నాను. వయామిడియా పాలసీ రావాలి, అది రాడికల్‌గా ఉండాలి. తెలంగాణా ప్రజానీకానికి అనుకూలంగా ఉండాలి. అపుడే ప్రశాంతత

రావడానికి అవకాశముంది. ప్రసిడెంటు రూలు అంటున్నారు. ప్రసిడెంటు రూలు కేరళలో వచ్చింది, బెంగాలులో వచ్చింది కనుక ప్రసిడెంటు రూలు నివారణోపాయం కాదు. ఒక రాజకీయమార్పు రావాలి. తెలంగాణావారి మనస్సులో ఒక సైకలాజికల్ ఫీలింగు తెచ్చి మాకుకూడ ప్రభుత్వం వచ్చింద్, మా సమస్యలు చూస్తున్నారు అనే భావం వారిలో రావాలి ఈ రోజున పోర్టుఫోలియోస్ విషయం చూస్తే ఇంపార్టెంట్ పోర్టుఫోలియోస్ అన్నీకూడ ఆంధ్రులకే ఇచ్చారు గాని తెలంగాణావారికివ్వలేదు. తెలంగాణా ప్రజలలో సైకలాజికల్ ఫీలింగు లేకపోతే ప్రశాంతత రాదు, ప్రశాంతత రాకపోతే అలజడి చెలరేగక మానదు. తెలంగాణా డిమాండు ఆంధ్రులు ఇచ్చేది కాదు, బ్రహ్మానందరెడ్డి ఇచ్చేది కాదు. ఇది 1972 వరకు ఉండి ఎలక్షనులలో పోటీచేసి తెచ్చుకోవలసినదేగాని అలజడి చేస్తూంటె కొద్ది రోజులలో దేశపరిస్థితి ఏమవుతుందో జాగ్రత్తగా ఆలోచించాలి కనుక వయామిడియా పాలసీ కనిపెట్టండి.

రాజమల్లుగారు ఒకటి చెప్పారు. వారిని నేను అభినందిస్తున్నాను. Even at this junc ure if any miracle takes place, we are for unity. అందులో అర్థముంది. ఏవో మిరాకిల్స్ రావాలంటున్నారు. అది ఏమిటి ఒక సైకలాజికల్ ఛేంజ్ రావాలి అంటున్నారు. కనుక విద్యార్థులలో రాడికల్ మార్పు రావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం:— అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగం గురించి చెప్పాలంటె I can say- more or less it is tasteless and odourless. ఇంకొక విషయం. తెలంగాణావాదులు వారి సాధక బాధకాలు చెపుతూ వాక్ అవుట్ అయితే వారూ వాక్ అవుట్ అయినారా అనిపించి విచారం కలిగింది. గవర్నరుగారి ప్రసంగంలో జాకీర్ హుస్సేన్ గారిమరణసంతాపం ప్రవేశపెట్టినారు. దానిని గురించి ధన్యవాదాలర్పిస్తూ జాకీర్ గారి ఆత్మకు శాంతి కలిగించమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. తరువాత తెలంగాణా అండ్ నక్సలయిట్స్ అన్నారు. తెలంగాణా ఏజిటేషనుకు కారణం ఏమిటో మీకు తెలుసు. 1956 వ సంవత్సరం అగ్రిమెంటు ప్రకారం మొదటి సంవత్సరంలో సేఫ్ గార్డ్సు ఇంప్లిమెంటు చేస్తామని చెప్పి అయిదు సంవత్సరముల వరకు సేఫ్ గార్డ్సు పెట్టిన సంగతి అందరకూ తెలుసు. అధికార దాహానికి తెలంగాణా సభ్యులను వలలో వేసుకొనడానికి చూద్దాంలే చూద్దాంలే అని తెలంగాణా సభ్యులను మభ్యపరచి ఆ సేఫ్ గార్డ్సు అమలు చేయకుండా ఇంతవరకూ ప్రొలాంగ్ చేయడమే దానికి కారణం. పైగా నవంబరు డిశంబరు మాసాలలో శాసన సభలో ఆయ్యా సర్వీసెస్ లో ఉండేవారికి సక్రమమయిన పద్ధతిగాని, వారి సేఫ్ గార్డ్సుగాని అమలుచేయమని చెపితే అపుడు చూద్దాము అని చెపుతూ వచ్చారు. తరువాత విద్యార్థులలో అల్లరి ప్రారంభమయింది. గత డిశంబరు నుంచి ఇది ప్రారంభమయింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ మంత్రులుగాని, శాసనసభ్యులుగాని దానికి ప్రశాంత పరిస్థితి గురించి ఎవరూ ఆలోచించ లేదు. ఇక్కడున్న వారంతా సెపరేటిస్టులు కాదు, ఇంటిగ్రేషనిస్టులు ఉన్నారు, మంత్రులుగాని, సభ్యులుగాని, ఇంటిగ్రేషను గురించి ప్రయత్నించకపోవడమే దీనికి కారణం. రాజమల్లుగారన్నారు, ఇది లీడర్ లెస్ మూవ్ మెంటు అని, విద్యార్థిలోకంలోనే వచ్చిందని దానికి ఎవరూ భాజకత్వం

వాదులు కాదని తెలియచేశారు సంతోషం తరువాత రాజకీయవాదులు ఇందులో ఉన్నారని బయటపడింది. పి. డి. ఆక్టు క్రింద అరెస్టులు కూడ జరిగినాయి. లీడర్ లెస్ ముమెంటు అయితే ఎవరు ఎవరితో మాటాడాలనే సమస్యను ఎవరూ చూడలేదు. ఇప్పటికి తెలంగాణా ప్రజానీకానికి మాకు లీడరున్నట్లు చెప్పడానికి ఒకరూ లేరని మనవి చేస్తున్నాను. ఇపుడు యీ తెలంగాణాలో అయితేనేమి ఆంధ్ర ప్రజానీకంలో అయితేనేమి ఆరనిజ్యోతిలాగ తయారయింది. చాల భీభత్సంగా ఉంది. ఆంధ్ర కుటుంబాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కుటుంబాలను పంపించి అన్నమో రామచంద్రా అని హోటలు తిండిపైన ఇతరత్రా ఇబ్బందులు పడుతున్నారు పైగా లల్ పిరియడు ఉంది. సి.ఆర్.పి. యస్.ఎ.పి. ల వలన లల్ పిరియడు ఏర్పడితే దానివలన ఉద్యమం అణిగిందని అనుకుంటే బాగులేదు. ఇప్పుడు వి బి. రాజుగారు చెప్పారు. ఆంధ్ర శాసన సభ్యులు మాకు చేదోడువాదోడుగా ఉండి సహాకరిస్తే యీ ఉద్యమాన్ని ఒక మార్గానికి తెస్తామన్నారు. సంతోషం. ఆంధ్ర సభ్యుల తరఫున నేను హామీ ఇస్తున్నాను. మా శాయశక్తుల సాయపడతామని హామీ ఇస్తున్నాను. వి. బి. రాజుగారిని లీడర్ షిప్ తీసుకోమనండి. డిటెన్యూలను విడుదల చేయమని ప్రభుత్వానికి విన్నవిద్దాం, విద్యార్థులను పిలిపిద్దాం? ఒక రౌండు టేబిల్ కాన్ఫరెన్సు ఏర్పాటు చేయండి. అందరం యీ సమస్య పరిష్కారానికి వద్దాం తమకు తెలుసు అధ్యక్షా! జులై నెల ఆరవ తేదీన కూడ కాంగ్రెసు శాసన సభా పక్షంలో ఒకతీర్మానం చేశారు. జూలై నెల 6 వ తేదీ కాంగ్రెస్ శాసనసభా పక్షంలో కాంగ్రెస్ తీర్మానం కూడ చేసినది. తమకుతెలుసు. Normalcy prevail అయ్యేంతవరకు బ్రహ్మానందరెడ్డి గారిని continue చేస్తే normalcy prevail అయినతరువాత తెలంగాణావారికెవరికైనా ముఖ్యమంత్రి పదవినిస్తే బాగాఉంటుందని తీర్మానంచేశారు. కాని students ఉడుకురక్తం మేము ఏమి సాధించాము? ఏమి సాధించలేదే? ఇప్పుడు యింత schools కు పోతేమాత్రం మాకు అవమానంగా లేదా అని ఒకవర్గం అంటున్నది. యువకులలో ఉన్నటువంటి రభసఅది. దానికోసం give and take policy కావాలి. దానికోసం వారినిపిలిపించి, ఆచరణయోగ్యమైనమార్గాన్ని, చేపట్టి సాంప్రదాయాలను తగ్గించుకొనే దానికి వెంటనే పూనుకొని P.C.G. S. R. P. లను వెంటనే యిప్పటినుంచి రద్దు పరిస్తేతప్ప శాంతిభద్రత ఉన్నదని అనుకోవడం చాలా పొరపాటు. Surpluses విషయం. మిత్రులు రాజేశ్వర రావుగారు మాట్లాడారు. భార్గవా కమిటి ఇచ్చిన రిపోర్టు తెలంగాణ సభ్యులు ఎవరూ ఒప్పుకొనేదానికి తయారుగా లేరని వారు మనవిచేశారు. లలిత్ రిపోర్టు వచ్చినది. ఆ రిపోర్టుసరిలేదని తెలంగాణా రీజినల్ కమిటీ వారు అన్నారు. తరువాత ఇండియా ప్రభుత్వంవారు భార్గవా కమిటిని వేసినది ఆ రిపోర్టునుకూడ ఒప్పుకొనేందుకు తయారుగాలేరు అన్నారు. ఇదేమి చిత్రమో నాకు అర్థం కాలేదు. మనం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాము. రు. 5 కోట్లు, 10 కోట్లువారి ఎడల ఖర్చుపెట్టడంలో ఆక్షేపణలేదు. వారిడబ్బుమనం ఏమైనా తీసుకుంటే ఆ ప్రాంతం అభివృద్ధికి, regional imbalances పోయేదానికి అందరు సుముఖంగా ఉండి పనిచేయాలనే దానికి అందరముకూడ ఏకీభవిస్తున్నాము. ఆ రిపోర్

వెంటనే బైటపెట్టవలసిందిగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిందిగా నేను మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాలు ఎన్నోఉన్నాయి. ఆగస్టుమాసంలో ఉన్నాగాని త్రాగునీటికి కూడ నోచుకోనటువంటి ప్రదేశాలు ఎన్నోఉన్నాయి వాటి అభివృద్ధిని గురించి ఎక్కడా ఒక్కమాటకూడ గవర్నరు ప్రసంగంలో లేదు. అటువంటిప్రాంతాల అభివృద్ధికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో చివర "అందుచేత మహోన్నతమైన తెలుగు సంస్కృతికి వారసత్వ సంపదకు ఉమ్మడిగా వారసులైన గౌరవసభ్యులందరు రాష్ట్రమంతటా సుహృద్భావాలను తిరిగి నెలకొల్పబడడం తమ ప్రప్రథమ కర్తవ్యంగా భావించుకోవాలని కోరుతున్నాను" అన్నారు. ఈ ప్రథమ కర్తవ్యం మీదనే నేనుకూడా చెప్పకతప్పదు. ఈ విషయాన్ని ఈ శాసనసభలో యిలామాట్లాడి వెళ్ళిపోవడం కాకుండా శాసన సభ్యులందరమైనా, యువకులు అయితేనేమి, నాయకులు అయితేనేమి, మనమైనా ముందంజవేసి తప్పనిసరిగా ఈ సమస్యను వెంటనేపరిష్కారం చేసుకోక పోతే ఈ రాష్ట్రంలో సమైక్యత సాధించగలుగుతామనే అభిప్రాయం నాకులేదు. Expansion of Ministry గాని, లేక ఇంకొకటిగాని ఈ సమస్యను తీర్చజాలదు. ఈ సమావేశం ఉండేంతవరకు పొడిగించకుండా, 7, 8 రోజుల లోపలనే అందరము కూర్చుని ఈసమస్యను పరిష్కారం చేసుకొని శాంతి భద్రతలను కాపాడితేతప్ప మనకు భవిష్యత్ లేదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నమాట, తెలంగాణాలో ఉన్న ప్రజానీకం అందరికీ తెలుసు. కొందరు తెలంగాణావారు అన్నారు. ప్రత్యేక తెలంగాణావస్తే తప్ప మేము బాగుపడములని. ఇలాగే మద్రాసు ప్రభుత్వంలో ద్రవిడ మున్నేట్ర కజగం వాళ్ళు మనకు భారత ప్రభుత్వంతో సంబంధం అక్కరలేదు. ప్రత్యేకంగా మనం ద్రవిడనాడు ఏర్పాటు చేసుకుంటే తప్ప బ్రతకలేము అన్నారు. Elections అయినాయి. D. M. K. అక్కడవచ్చింది. వచ్చినతరువాత భారత ప్రభుత్వంతో సంప్రదింపులు తెంచుకుంటే బాగులేదు. మనంకూడ వారితో భాగస్వాములుగా కలిసిమెలిసి ఉంటేనే బాగుపడతామని వారుతీర్మానం చేశారు. ఈరోజున తెలంగాణావారు కూడ ఎవరో అవకాశవాదులు కొంతమంది ప్రత్యేక తెలంగాణ కావాలి అంటారు. ఇది స్టూడెంట్సుకాదు. Leaderless movement. మీ దృష్టికి ఒక చిన్నవిషయాన్ని తీసుకువస్తున్నాను. మొన్న సుమిత్రాదేవిగారిని కొట్టారని యిక్కడ చెప్పారు. ఆమె బాధ్యతగల శాసనసభ్యురాలు. 14 వ తేదీన యిక్కడ సమావేశం అయినతరువాత Old M. L. A. Quarters కు ఆమెకూడ ఆ బస్సులోనే ప్రయాణం చేశారు. అంతబాధ్యత కలిగినవ్యక్తి అంత నీచంగా ఆంధ్రులను దూషిస్తూ ఉన్నారు. అంతమంది శాసనసభ్యులు ఆ బస్సులో ఉంటే ఈ ఆంధ్రులకు సిగ్గులేదా. మానంలేదా అని రెచ్చకొట్టేమాటలు ఆమె మాట్లాడుతూఉంటే మిత్రులు, శాసనసభ్యులు మునుస్వామప్పగారు ఆమెను మందలించారు. అమ్మా, మీరుమాట్లాడేది న్యాయంకాదు. మీరు యిలా రేకెత్తించే మాటలు చెప్పవద్దండి, ఇలాంటి ఉద్వేగ పూరికమైన మాటలు చెప్పవద్దండి అని ఆమెను హెచ్చరిస్తే, ఆమెనోరుదగ్గర పెట్టుకోలేకపోతే మిత్రులు ఎవరోకొందరు, మునుస్వామప్ప గమ్మున ఉండుము అనిచెప్పారు. అలాంటి

ఆమె తప్పనిసరిగా 15 వ తేదీనాడు వివేకవర్ధని కాలేజీలో తప్పకుండా పిల్లలను రెచ్చగొట్టి ఉంటుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వంలో ఉన్నవారు అయితేనేమి, బాధ్యతకలిగిన మనమందరము దీనిని పరిశీలించి ఈ మార్గాన్ని వెనువెంటనే సరిదిద్దుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈఅవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

హౌసింగ్ మంత్రి (శ్రీ సి. రాజనరసింహా) :—నేను Houseలో లేనప్పుడు గౌరవ సభ్యుడు శివరావు షెట్‌కార్ ఏవో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడినారట. నేను ఉన్నప్పుడు మాట్లాడితే నేను చెప్పిఉండేనాడిని. నేను ఆదివారంనాడు నా నియోజక వర్గానికి వెళ్ళాను. నేను దోసపల్లి గ్రామానికి వెళ్ళాను. 2000 నుంచి 3000 ప్రజానీకం నాకు reception యిచ్చినారు.

శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారికోరిక ప్రకారం ఆమోదించి మాకు ఒకరోజు సాయంత్రం ఆ అవకాశం కల్పించండి.

శ్రీ సి. రాజనరసింహా:—Information తమరికి నేను చెబుతున్నాను. ఎందుకంటె అది expunge చేస్తే బాగుంటుంది.

An Hon. member :—Concerned member is not here.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా. ఒకసారి లెనిన్ చెప్పారు, అట్లాగే సుభాష్‌చంద్రబోస్‌కూడ చెప్పారు. మనలో జరుగుతున్నటువంటి పరిణామాలను ఆలోచించారంటే అది మనకు యిచ్చిన విద్య యొక్క పరిణామం అని చెప్పారు. స్వరాజ్యం వచ్చి 22 సంవత్సరాలు అయిన తర్వాత దేశంలో ఈ విధంగా యువజనంలోగాని, తక్కిన వాళ్ళలో గాని అసంతృప్తి వ్యక్తం అవుతున్నది అంటే దానికి కారణం—మన దురదృష్టకరమైన విద్యా విధానం అనుకోవాలి. అంతకన్న యింకేమి లేదు. విద్యా విధానం సరిగా ఉన్నట్లయితే సమాజ జీవితంలో ఈ ఒడిదుడుకులు వచ్చేవి కాదు. ఆనందానికి బదులు విషాదం వచ్చేది కాదు. సంస్థ ఆనందంలో ఒక భాగం అయిన భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం జరిగిందే గాని భాషా ప్రయుక్తంగా పరిపాలన జరగలేదు. స్వరాజ్యం కోరింది—అడుగువాడు బాగుపడతాడు అనుకుంటే, అడుగువాడు బాగుపడకపోగా పైవాడుదోచుకోవడం ఎక్కువగా అయింది. చివరికి మిగిలింది—అడుగుజనంలో అసంతృప్తి. యువకజనంలో ఆవేశం, ఉన్నతాధికారంలో ఉన్న వారికి అహంకారం, స్వార్థం. వీటి ఫలితమే ఈనాడు భారత దేశంలో కన్న ఎక్కువగా ఆంధ్ర ప్రదేశ్‌లో అనుభవిస్తున్నాము. రాజకీయాధికారంలో ఉన్న వారు దేశాన్ని మరచిపోయి తమ స్వార్థంకోసం ప్రయత్నం చేసినందువల్ల వారిలో వారికి భాగాలు కుదరక చేశారు. నిన్న వి. బి రాజుగారు అన్నారు. ఇవాళ పెద్దలు కూడ అన్నారు. అది ఎవరో చేసింది కాదు; అదే అనుకొంటే లాభంలేదని అన్నారు. నేను అదే అనుకొంటున్నాను. యువకులలో ఉన్న ఆవేశాన్ని కష్టాలను మనం గమనించకుండా మనలో మనం పోట్లాడుకొన్నప్పుడు వారు ముందుకు రావటం జరిగింది. వాళ్ళలో ఉన్న ఆవేశాన్ని మనం ప్రక్కదారిన పెట్టినందువల్ల యీ దురదృష్టం జరిగింది. ఇవాళ అనేకమంది అనేక ఆవేశాలతో మాట్లాడుతున్నారు.

అనేక మంది చిన్నవాటిని పెద్దవిగా చేసి మాట్లాడుతున్నారు. నేను దానిని గురించి జోక్యం చేసుకోవటంలేదు. ఇవాళ హృదయం వికలంఅయినది. పరిస్థితులు తలక్రిందులైనవి. ఎవరో చిన్న కారణంతోపోట్లాడుతున్న పరిస్థితిలో మనం కూడ ఆ ఆవేశంలో ఆ ప్రవాహంలో కొట్టుకుపోతే యీ దేశ పరిస్థితి, యీ ప్రజాస్వామ్యం ఏమవుతుందని ఆలోచించాలి. వ్యక్తిగతమైన హింసను ఎదుర్కొనటానికి ఆర్గనైజ్డ్ వయిలెన్స్ ఇవాళ ఉంది. ఆ ఆర్గనైజ్డ్ వయిలెన్స్ అన్నది పోలీసు. ఈ రెండింటి మధ్య మనం ఏమి చెప్పాలో అర్థంకాక అయోమయ పరిస్థితి వస్తున్నది. నిన్న విమలాదేవిగారు మాట్లాడుతూ చచ్చిపోయిన పిల్లల తల్లులు ఎంత బాధపడుతున్నారో మీరు చూశారా అని అన్నారు నేను కూడ అందుకు చాలా బాధపడుతున్నాను. వారికి యీ దురదృష్టం ఎందుకు వచ్చింది ?— అని మరింత దిగులుపడుతున్నాను. ఈ దురదృష్టసంఘటన యీ దేశంలో ఎందుకు వచ్చిందని అనుకొంటున్నాను వెనకనుండి రాళ్ళు వేసే వారు వేరు ; ఎదురుగా ఉండి చచ్చిపోయేవారు వేరు. ఇది దురదృష్టమైన విషయము. నవనవలాడే యువకులంతా తుపాకులకు ఎదురై పోతున్నారంటే— హృదయం ఉగ్గిపోతున్నది. మాకు కూడ కష్టంగా ఉంది. మనం పోలీసు రాజ్యంలో ఉండవలసిన దుస్థితి ఎందుకు వచ్చింది? నేను ఎవరి మీద నేరం వేయటంలేదు. భూకంపం వచ్చినట్లు—మానసికమైన కంపం ఒకటి వచ్చింది. దానిని సరిదిద్దుకోటానికి ప్రయత్నం చేయాలి. సమాజంలో రోగం ప్రబలినట్లు వచ్చింది. దానిని సర్దుకోటానికి ప్రయత్నం చేయాలి. కోపాలు వస్తాయి. దాంతో ప్రతీకారం వస్తుంది. విశ్వాసం పోయినట్లు అగుపడుతుంది. అయితే మనం అన్నింటిని సమన్వయం చేసుకొని పోకపోతే అసలు యీ ఆంధ్ర ప్రదేశ్ అనే సంసారం నడవదని మనవి చేస్తున్నాను. ఇపుడున్న పరిస్థితులలో పెద్దలతో ఎవరైనా సంప్రతింపులు చేయండి. వారితో ఒక అంగీకారానికి వస్తే మంచిది. యువకులు రేపు విద్యలో వృద్ధిలోకి రావలసినవారు, ఉద్యోగాలలోకి రావలసిన వారు—వారికి పాఠశాలలు లేకపోతే ఎట్లా ? ఒక సంవత్సరం ఎడ్యుకేషన్ లేకపోతే రేపు డిస్‌క్వాలిఫై అయిపోతారు. ఇది ఎవరికి ఉపయోగము ? నేను యువకులను ప్రార్థిస్తున్నాను. మీ భవిష్యత్తుకు అన్యాయం జరిగిందని మీరు చేస్తున్నారు. నేను కాదనటంలేదు కాని దానివల్ల మీకు ఇంతకన్నా అన్యాయం జరగబోతున్నది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఇది విచ్ఛిన్నం కావటానికి మాత్రం వీలులేదు. దానిలో ఉన్న చిక్కులు సరిదిద్దుకోవాలి. అవసరంవస్తే దానికి త్యాగాలు చేయవలసివస్తే చేయాలి. రాజుగారు చెప్పింది అర్థం కాలేదు. త్యాగం చేయమంటారు. అది స్పష్టంగా చెబితే అర్థమవుతుంది. ఆ త్యాగం ఏమిటో చెబితే అది మనకు చేతనౌతుందో కాదో తెలుస్తుంది. కొందరు గవర్నరు పరిపాలన కావాలంటున్నారు. మొన్న గవర్నరు ఉపన్యాసం విన్న తర్వాత గవర్నరు పరిపాలనవస్తే—మనకు ఎట్లాంటి పరిపాలన వస్తుందో అర్థం అయింది. ఉపన్యాసం చదవలేని గవర్నరును మనం ఇక్కడ పెట్టుకొని గవర్నరు పరిపాలన రావాలంటే—ఆయన పరిపాలన ఎట్లా ఉంటుందో ఆలోచించండి. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం పోయినవారుతప్ప, ఇంకెవరూ గవర్నరు పరిపాలన కోరరు. కావాలంటే అందరం కలిసి ఇపుడున్న మంత్రి

వర్గాన్ని దింపుదాము. అపోజిషన్‌వారంతా కలసి ఇంకో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయండి. గవర్నరు పరిపాలన అనే క్రొత్త సిద్ధాంతాన్ని ప్రజలలో పెట్టవద్దని చవాన్‌గారు ఒకసారి చెప్పారు. అంతవరకు సంతోషము. ప్రజాస్వామ్యం మీద ఆయనకు విశ్వాసం ఉంది. అందువల్ల పరిష్కార మార్గం ఏదో ఆలోచించాలి. రౌండ్‌టేబుల్ కాన్‌ఫరెన్స్ అన్నారు. మనం జనవరి 19 న అదే చేశాము. ఆ మరురోజు యీ విశ్వాసంలేని జనానికి మనం విశ్వాసం కలిగించలేము. అయితే మనపై ప్రజలకు విశ్వాసం లేదని వారు చెప్పిన దానిని నేను ఒప్పుకోవటంలేదు. మనపై ప్రజలకు విశ్వాసం లేకపోతే మేము ఇక్కడ కూర్చోలేము. ప్రజాస్వామ్య నిర్మాణంకోసం, ఆంధ్రసమైక్యతకోసం, ఆంధ్ర సంస్కృతి ఉన్నతి కోసం దేశ భాషాభివృద్ధికోసం మనం చేయవలసిన ప్రయత్నాలు చేయాలని కోరుతూ చాలా నెమ్మదిగా ఓర్పుగా, ఎన్ని కష్టాలువచ్చినా, ఎన్ని తిట్లుతిట్టినా ధీరత్వంతో సమైక్యత సాధించాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ మహ్మద్ రజబలీ :—అధ్యక్షా, ఈ తెలంగాణా సమస్యపై మా పార్టీకి ఉన్నటువంటి అభిప్రాయం మా పార్టీ నాయకులు చెప్పారు. తెలంగాణా సమస్య తెలంగాణాలోనే దశావతారంగా మారి, చివరకు ఇది ఏ రూపం ధరించనున్నదో చెప్పటానికి వీల్లేకుండా ఉన్నది. తెలంగాణాలో ఆంధ్రదేశ సమైక్యతకోసం ఒక అడుగు కూడ వెనక్కుపోనటువంటి మేము—మా మార్క్సిస్టు పార్టీ మొదటి నుండి యీ నాటి వరకు స్థిరంగా నిలబడిన పార్టీ. అయితే దీనికి అనేకమైన ఆటంకాలు, అంతరాయాలు కలుగుతున్నాయి. కాంగ్రెస్‌లో అంతఃకలహాలుగా మారిన యీ తగాదాలు చివరకు ఏ పరిణామానికి రానున్నదో, అపుడు మేము మా ఉనికి మా స్థిరత్వాన్ని ఎట్లా నిలబెట్టుకోవాలనే విషయం మేము ఆలోచిస్తూనే ఉన్నాము. కాంగ్రెస్ యీ నాడు క్రింద నుండి పై వరకు ముక్కచెక్కలై ఉన్న పరిస్థితి ఉంది. మొట్టమొదట తెలంగాణా సేఫ్‌గార్డ్స్‌కు సంబంధించి—ఖమ్మం జిల్లాలో రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్ష పొందినపుడు నేను ఖమ్మం కాన్‌స్టిట్యూయన్సీ సభ్యుడుగా ఆయనను అభినందించడానికి వెళ్లి—నీవైనా మన తెలంగాణా సేఫ్‌గార్డ్స్ విషయంలో నీవు తెలంగాణా ప్రజలు కళ్లు తెరిపించటానికి పూనుకొన్నావు, నీవు నడిపే పోరాటానికి మా అండదండలు ఉంటాయి అని చెప్పాము. అయితే అది ఇప్పటికి అనేక అవతారాలు మారి దశావతారములకు రానున్న సందర్భంలో—దీనిలో చాలా మంది అండర్ హేండ్ చేస్తున్నారు. అధికారంలో లేనటువంటి తెలంగాణా నాయకులు ఒక నాటకం నడిపిస్తున్నారు. ఇది చివరకు పదవుల పంపకం కోసం తయారవుతున్న మూవ్‌మెంట్‌గా ఎండ్ అవుతున్నది. ఆ పార్టీ అంతరంగిక కలహాలలో మా ప్రమేయం లేకుండా మేము ఉండటానికి స్థిరంగా యీ విషయం మీద మేము ఉన్నాము. తుఫాన్ పీడిత ప్రాంతం మాకు కూడ ఉంది. కొందరు గవర్నమెంట్ సహాయ చర్యలు తీసుకొన్నందుకు అభినందించినా—జిల్లాలలో జరుగుతున్న కార్యక్రమాలలో చాలా అవకతవకలు ఉన్నవి. ఇండ్లు చెడిపోయిన యజమానులకు నగదు గ్రాంటు ఇచ్చిన 50 రు. లు వాస్తవంగా వరద బాధితులుగా ఉన్నవారికి చెందలేదు. ఆ విషయంలో రెవిన్యూ అధికారులు ఇచ్చిన లిస్టు ఆధారపడే డబ్బు మంజూరు చేయటానికి

తీసుకొన్న కార్యక్రమం—చాలా చెడు ఆచారంగా ఉంది. ఈ డబ్బు తహశీల్‌దార్ మొదలుకొని అనేక మంది కాజేశారు. వాస్తవమైన బాధితులకు యీ డబ్బు చెందలేదని నా అభిప్రాయము. ఈ విషయంలో గవర్నమెంట్‌కు ఎన్ని సార్లు చెప్పుకొన్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నగదు గ్రాంటు సక్రమంగా చెందాలి. హరిజనుల ఇండ్ల స్థలంకోసం, హరిజనుల భూమి పంపకం విషయంలో కాంగ్రెస్ ఒక రకమైన పద్ధతి అలవాటు పెట్టుకొని—100 కి 85 మంది ప్రజలను దూరం చేసుకోటానికి తానంతట తానే ఒక గొడ్డలి తయారు చేసుకొని తన తలకాయను గొడ్డలి క్రింద పెట్టటానికి కాంగ్రెస్ తయారైనది. నాలుగు జనరల్ ఎన్నికలు జరిగినప్పటికి—నూటికి 80 మంది ప్రజలను నిర్లక్ష్యం చేయటం జరిగింది. హరిజనుల ఇండ్లస్థలాల పంపకం విషయంలో సత్వరంగా జరగాలి. నిరుద్యోగం విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేసింది అయితే నిరుద్యోగుల సమస్య విషయంలోకూడ చాలవరకు neglect చేశారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఎంత అలక్ష్యం చేశారో, ఎన్ని ఫ్యాక్టరీలలో అలక్ష్యం చేశారో. ఈ పదవుల పంపకంలో చేసిన విషయాలన్ని చూసినట్లయితే మన గమనంలో ఉంటుంది. రాజుగారు ఒకరకమైన speech యిక్కడ చేశారు. పత్రికలు కూడ పెద్ద పతాక శీర్షికలు యిచ్చిన సంగతి మనం అందరము చూస్తున్నాము. నిన్న రాజుగారు యిచ్చినటువంటి శోభ అంతా చూసినట్లయితే ఆయనకు Deputy Chief Mininster పదవి, Chief Minister పదవి లభించినట్లయితే ఆయన ఈ విషయాలన్ని నిన్న ప్రస్తావించే వాడుకాదు. జనవరి 19 accord లో కూడ ప్రత్యక్షంగా participate చేసినటువంటి మేము చూశాము. ఆ నాడు ఆయనగారి వైఖరి ఏమిటి? గౌతులచ్చన్నగారు చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగారిపై కొన్ని jokes విసిరాడు. అయ్యా, నీ విస్తరాకు ఏదో తొందరగా విసరరాదా, తినేవాళ్ళు ఎవరైనా ఉంటే తింటారు అని వారు చెప్పినాకూడ ఆవేళ ఈ తెలంగాణ ministers అంతా మౌనం వహించి హాయిగా కూర్చున్నారు. ఒక దశలో కొంతమంది leaders బైటికి వచ్చారు. ఒకదశలో మరి కొంత మంది leaders బైటికి వచ్చారు. యివ్వాళ ఒక దశలో Ministers బైటకు వచ్చారు. ఒకదశలో పదవులకోసం వ్యామోహపడుతున్నటువంటి కొందరు బైటికి వచ్చారు ఇవ్వాళ చాలమంది కాంగ్రెసు మిత్రులు తెలంగాణాను కాంక్షిస్తున్నవారు చెప్పినది ఏమిటి? యివ్వాళ ఏమైనాగాని radical change తెలంగాణలో రావాలని అంటున్నారు. అంటేదాని అర్థం ఏమిటి? ఎంత సేపటికి పదవుల చుట్టూ గిరి గీసుకొని తిరుగుతున్నారు తప్ప అంతకన్న మించిన విషయం ఎక్కడా నాకు కన్పించడంలేదు. సమైక్యతకు ఆ రకంగా దోహదం కలిగిస్తుందనే analysis ఏదైతే ఉన్నదో దానిని, కమ్యూనిస్టు పార్టి, మార్క్సిస్ట్ పార్టి సభ్యుడుగా నేను ఖేదిస్తున్నాను. ఎప్పుడైనా దేశంలో సమైక్యత రావాలంటే-మూలసిద్ధాంతాలపైన పరిష్కారం కావాలి. అది వ్యవసాయ రీత్యా లేక కార్మికులను ఉద్ధరించే సమస్యలు పారిశ్రామికంగా, యింకా ప్రాజెక్టు కట్టడం వల్లనే సమైక్యతను కాపాడి దేశంలో 88 వంతులు ఉన్న పేద ప్రజానీకానికి ఆర్థిక సమానత్వాన్ని తీసుకురావడానికి ప్రయత్నం జరిగినప్పుడే సమైక్యతో లేదా అందరి మనుగడకు దోహదం కలిగించే ప్రభుత్వంగానో ఉంటుంది. కాని యిదేదో

కొద్దిమంది వాళ్ళ పంపకానికి అధికారంయొక్క పంపకానికి జరిగే కార్యక్రమంగా తీసుకొన్నట్లయితే సమైక్యత కాపాడబడదు. రాజుగారు చాల గొప్ప గొప్ప రాజకీయ పాఠాలు మన అందరికీ చెప్పారు వారు ఈ పోలీసు ఎందుకు అన్నారు. Just before police action జరిగిన movement ను అణచడానికి పోలీసు వీలులేదు అని చెపితే అర్థం ఉండేది. అప్పుడు police action ఎందుకు జరగాల్సిన అవసరం ఏర్పడింది. Police action జరిగిన తరువాత appreciate చేయడానికి ముందుకు వచ్చినది రాజుగారు కాదా! మనం అంతా తెలంగాణ ప్రాంతంలో లేమా? ఎందుకు యిట్లాంటి analysis చేసేది? ఇట్లాంటి analysis చేసినందువల్ల ప్రయోజనంలేదు. సిద్ధాంతాలను మనం ఎటు త్రిప్పితే అటు తిరుగుతూ ఉంటాయి అనుకోవడం పొరపాటు. సిద్ధాంతాలు తమ స్థానంలోనే అవి ఉంటాయి. సిద్ధాంతాలు ఎప్పుడూ మారవు. ఈ పోలీసుతో ఎందుకని కార్యక్రమాలు నడిపించాలి అంటే మనం చేస్తున్నటువంటి దుండగాలు, దుర్మార్గాలు. ఉదాహరణకు, ఏడవ నెల 6వ తేదీన సెమైక్యతా సదస్సు ఖమ్మం మెట్ లో జరిపాము. ఆ నాడు ఆ సదస్సుకు 6, 7 వేల మంది హాజరైనారు. మహాకవి (శ్రీ)(శ్రీ) మొదలైన నాయకులు హాజరైనారు. దానిలో ఒక ఉపన్యాసకుడిగా, ఆ నియోజకవర్గ M.L.A. గా నేనుకూడ ఉన్నాను. సదస్సు సమావేశకార్యకర్తలలో నేనుకూడ ఒకడిని. అయితే ఆ నాడు జరిగింది ఏమిటి? ప్రజా సమితి నాయకులు తల్లంపాడు అనే గ్రామం బస్ స్టాండ్ కు వచ్చిన తరువాత ముత్తాపురం గ్రామంలో ఉన్న సహకార సంఘ ప్రెసిడెంటు పెద్దిరెడ్డి సత్యనారాయణగారిని కూర్చోబెట్టి ఎక్కడికిరా నీవు వెళ్ళేది, సమైక్యతా సదస్సా నీకు కావలసింది సమైక్యతా సదస్సు నీకు కావాలంటే యిదిగో నీకు చూపిస్తాము అని అదిమిపెట్టి హింసించి ఒక మీసం గొరిగారు, ఒకవైపు తలకాయ గొరిగారు. కనుబొమ్మ గొరిగారు. ఈ రకంగా గొరిగి పోరా అని అన్నారు. ఇలాంటి విషయాలన్నీ వీరు ఎందుకు చేయాలి? అదేకాదు. ఖమ్మం పట్టణంలో ప్రజాసమితి పేరుకు మాత్రం ఉన్నది. కమ్యూనిస్టు పార్టి బలంగా ఉన్నది. 81 యిళ్లు ఆంధ్ర migrated families అమాయకమైన వారు, డాక్టర్లు, లాయర్లు ఉన్నారు. ప్రజాహితకార్యక్రమాలలో పాల్గొంటున్నవారు అనేకమంది ఉన్నారు. వాళ్ళయిళ్ళు దోచుకోడానికి list work out చేసి దుండగాలు చేయడానికి ప్రయత్నంచేసిన సందర్భంలో మార్క్సిస్ట్ పార్టి అక్కడ ఎదిరించిందని నేను సగర్వంగా చెపుతున్నాను. 6వ తారీఖున దుకాణాలు బంద్ చేయడానికి కమ్యూనిస్టు పార్టి సానుభూతిపరులైన వారి హోటల్స్‌ను మూయించడానికి అక్కడ ప్రజాసమితి నాయకులుగా ఉన్నవారు రాళ్ళు వేయించారు, గ్లాసులు పగలగొట్టారు. దుకాణాలను నాశనం చేయడానికి ప్రయత్నంచేశారు. మేము అక్కడికి వెళ్ళి యివ్వాళ ఈ దుకాణం మూసివేయించినట్లయితే రేపు నీ ప్రజాసమితి బోర్డు మునేట్లో ఉంటుందని గట్టిగా చెప్పాము. ఇట్లాంటి ప్రతి ఘటన మేము చేయవలసివచ్చినది. దీనిమీద మాకు political motives అంటగట్టారు. బ్రహ్మానందరెడ్డిగారు లక్ష రూపాయలు యిచ్చారని. ఇట్లాంటి వారిని చాల మందిని చూశాము. నాకు ఉన్న 48 పళ్ళలో మేము బూర్గుల రామకృష్ణరావుగారిని చూశాము. అంతకుముందు వెల్లోడి గవర్నమెంటును చూశాము. అంతకుముందు ఖాసిమ్ రజ్విగారి

హాయామ్‌లో లాయఖలీగారి గవర్నమెంటును కూడా చూశాము. ఆనాడు జైళ్ళలో ఉన్న వాళ్ళమే. దానితరువాత జైళ్లలో ఉన్న వాళ్ళమే నేను 4½ సంవత్సరాలు జైలులో ఉన్నాను. అందరి పరిపాలనలను మేము చవిచూశాము. నేను ఒక ముస్లిమ్‌గా తెలంగాణ ప్రాంతంలో నైజామ్ నవాబ్ పీరియడ్‌లో 18 crimes నా మీద పెట్టినప్పుడు చాలమంది నీవు తురకవాడివి కాదు అనినా కూడ చలించకుండా నేను నమ్మిన పద్ధతిలో నేను నమ్మిన సిద్ధాంతానికి న్యాయం కలిగించడానికి నేను రంగంలో ఉన్నాను. ఇవ్వాళ కూడ ఎవరికోసమో చేయాలనే టటువంటిది కాదు. చాలమంది అమరవీరులు, తెలుగుజాతిని ఏకంచేయడానికి తెలుగు ప్రజలను, ఏకం చేయడానికి నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆ struggle లో పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములుగారు ఆత్మబలిదానం చేశారు. 1938 లోనే మా నాయకులైన సుందరయ్యగారు విశాలాంధ్రలో ప్రజారాజ్యం స్థాపించడం గురించి booklet form లో ప్రచురించారు. ఆ విషయాలన్నీ చదివి వినిపించాను. మేము ఆ రకమైన పద్ధతులలో ఒక సిద్ధాంతంరీత్యా, ఒక నమ్మకం రీత్యా conventional గానే మేము proceed అవుతున్నాము తప్ప ఎవరియొక్క అభిమానం కోసం మేము అహుతి కావలసిన అవసరం లేదు. మా future ను మేము బాగా అర్థం చేసుకుంటున్నాము. మా ఉనికిని బాగా అర్థం చేసుకొన్న తరువాతనే మేము ఈ కార్యక్రమానికి ఉపక్రమించి ఆంధ్రదేశ సమైక్యత విధానాన్ని బలపరచి దేశంలో జరుగుతున్న అరాచకానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ మొనగాడు పాత్రగా ఉండాలనేది మా ఉద్దేశ్యం. రాజుగారు నన్ను కూడ అడిగారు. రీజనల్ కమిటీలో మనయొక్క పాత్ర ఏమిటి? అని. రాజుగారితో నేను చెప్పాను. అయ్యా. ఇది సిద్ధాంత అభిప్రాయ బేధం మీకు మాకు. వారివి, వీరివి తీర్మానాలను బలపరచడాని మేము తోకలం కాదు. ప్రత్యామ్నాయంగా మా నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఒక తీర్మానం పెట్టాడు. అది పునాది మార్పు అని మేము అనుకుంటున్నాము. అది రావాలంటే కాంగ్రెసు ప్రభుత్వం సమూలంగా పోవాలి. అది పోవడానికి ఆసన్నమైనదని మేము అనుకుంటున్నాము. మీరు కాదనవచ్చు. అది కనుచూపు మేరలో లేదని మా మిత్రులు అంటే మా నుంచి విడిపోయిన మిత్రులు అంటున్నారు. రైట్ పార్టీ వారు కూడ అది లేదని అంటున్నారు. అది ఉన్నదని మా అభిప్రాయం. ఇవాళ కాంగ్రెసులో ఉన్న సంక్షోభం, కాంగ్రెసులో కాంగ్రెసులో ఉన్న వైరుధ్యాలు. దేశంలో ఒక పెద్ద radical change అనతి ఉన్న వ్యవహారం అంతా చూస్తే కాలంలో రానున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. దేశ సమైక్యతను ఎట్టి పరిస్థితులలోను కాపాడాలి. అది బ్రహ్మానందరెడ్డిగారు ఉండడం ఊడిపోతే మళ్ళీ రాజుగారు వస్తే నాలుగు కాళ్ళ చంగనమే యిది. అయితే యిది రాజుగారికి ఉంటుందా, యింకో వ్యక్తికి ఉంటుందా, నరసింగరావుగారికి ఉంటుందా అనే విషయం జోలికి నేను పోలేనుగాని తెలంగాణా వ్యక్తి ఎవరో ఒకరు ఉండి ఈ రాజ్యాన్ని పరిపాలించి మళ్ళీ యిదే setup క్రింద ఉండి ఈ దేశాన్ని బాగు చేస్తారు అనే మాటలన్నీ పట్టి బూటకంగానే ఉంటాయి తప్ప రెండవది ఏమిలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:— అధ్యక్షా! మన గవర్నరుగారి ప్రసంగం సాంప్రదాయ రీత్యా వచ్చే ప్రసంగమేనని మనందరికీ తెలుసు. అయితే గవర్నరుగారు యిట్లా అన్నారు; గవర్నరుగారు అట్లా అన్నారు అనే మాటలు మనం చెప్పుకోవలసి వచ్చినప్పుడు— యిది మంత్రివర్గంవారు తయారు జేసిన నమూనా, దీనిని గవర్నరు గారిచేత చదివిస్తారు; అంతేగాని యిది గవర్నరుగారి నుండి స్వయంగా వచ్చినటు వంటిది కాదు అనే సంగతి నేను చెప్పవలసిన పనిలేదు. అందువల్ల అట్లా సాంప్రదాయరీత్యా వచ్చిన యీ ప్రసంగముపై ఎవరు ఏమి మాట్లాడినా మనకు పోయింది ఏమీలేదు అనే భావం వుండబట్టే మంత్రివర్గం నుండి ఎవరో ఒకరు నామకహా కూర్చోవడం తప్ప వారింకేమీ యింటరెస్టు చూపించడంలేదు. గవర్నరుగారి ప్రసంగముపై సభ్యులు ఏమి అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు అనే విషయానికి కాని, వారు ఏమి అభిప్రాయాలు వెలిబుచ్చినా ప్రమాదమేమీ లేదనే దృష్టితోనే యీ మంత్రివర్గం ఆలోచిస్తున్నట్లుగా మనకు అర్థం అవుతుంది. మీరు గంటకొట్టినప్పటికీ కూడా ఒక్క అధికార పక్షపు కాంగ్రెసు మెంబరు కూడా లోపలకు రావడానికి యిష్టపడలేదు. వారు అక్కడ నోట్లు లెక్కించుకుంటూ వున్నారేమో నాకు తెలియదు. అధికార పక్షపు యీ ధోరణికి మొట్టమొదట నా అసంతృప్తిని తెలియజేస్తున్నాను.

రెండవది— మనతోటి శాసన సభ్యులు 14 మందిని యీనాడు జైలులో వుంచి మన శాసన సభా సాంప్రదాయాన్ని నడిపిస్తున్నారు. శాసన సభ్యులను జైల్లో పెట్టే హక్కు ప్రభుత్వానికి లేదని కాదు; శాసన సభ్యులనే కాదు, తప్పు చేసినవారు ఎవరైనప్పటికి, రాష్ట్రపతి అయినప్పటికి, క్రిమినల్ నేరం చేస్తే శిక్షార్హుడు కావలసిందే. అయితే శాసన సభపై ప్రభుత్వానికి ఎందుకు నమ్మకం లేదనేది నా ప్రశ్న. వారు చేసిన తప్పు ఏమిటి? వారు శాసన సభా కార్యక్రమాలలో పాల్గొంటే వారి అభిప్రాయాలను యీ వేదికపై వ్యక్తం చేస్తే వచ్చే ప్రమాదమేమిటి? అదేమిటో నాకు తెలియడం లేదు. ఏదయినా అంటే కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టు అంటారు, అధ్యక్షా! తమకు తెలుసు, సుప్రీం కోర్టులో లాండ్ రెవిన్యూ తగాదాపై మేము వ్యాజ్యం వేసి అప్పీలు అడ్మిట్ అయిన తరువాత ఏ పాయింట్స్‌పై అప్పీల్ అడ్మిట్ అయిందో, ఆ పాయింట్స్‌ను అమెండ్ చేస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు నేను కంటెంప్ట్ ఆఫ్ కోర్టు అంటే యిది చెల్లుతుందని, శాసన సభకు, కోర్టుయొక్క వ్యవహారానికి సంబంధం లేదని తమరు రూలింగ్ యిచ్చారు. అందువల్ల యిప్పుడు ఏదో కోర్టులో వుందనే నెపం చెప్పకుండా తోటి శాసనసభ్యులు చేసిన దుర్మార్గం ఏమిటో, వారు ఎటువంటి దుర్మార్గులో చెప్పవచ్చును గదా. ఆ విషయము మేము తెలుసుకోవాలి గదా. వారు చేసిన దుర్మార్గం ఏమిటో చెప్పరు. వారిని బందిఖానాలో పెట్టి అసెంబ్లీ సమావేశమయిన ఆరు మాసాల తరువాత యిప్పుడు సమావేశమవుతున్నాము. యీ లోపల కాబినెట్‌ను వెడల్పు చేశారు; ఇది విస్తృతపరచడం కాదు, వెడల్పుగా పెరగడం. ఈ వెడల్పుకు ఎవరిని నేను ఎవరిని అభినందించాలి? అని అనుకుంటే— అధ్యక్షా! 'ప్రత్యేక తెలంగాణా ఉద్యమం' ఏది సాధించినా, సాధించకపోయినప్పటికి, ఇరవై తొమ్మిది మైనస్ ఒకటి, ఇరవై ఎనిమిదిమంది మంత్రివర్గాన్ని మాత్రం మన

ఆంధ్రప్రదేశ్‌కు ప్రసాదించినదని చెప్పాలి. ఇందులో ఒక విషయానికి ముఖ్యమంత్రిగారిని అభినందించాలి మంత్రి ఎవరయినాసరే అవడానికి అవకాశమున్నదని, సంపూర్ణవిశ్వాసం కలిగించి, నేను అవాలనే కోరిక కలిగినవాడికి, అయితే అయ్యాను, లేకపోతే లేదని భావం కలిగించినందుకు ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అభినందించాలి. ఇంకొక్కవిషయం కూడా చెప్పాలి. 28 కి మంత్రివర్గ విస్తరణ చేశారు; ఇంకా ఐదారుగురిని చేస్తామని పెండింగులో పెట్టారు; సుమారు 12 మంది కాంగ్రెసు పార్టీలో మహిళామణులు. సభ్యులుగా వుంటే మంత్రివర్గంలో అందులో ఒక్కరే అర్హులు, మిగతావారు అర్హులుకాదు అన్నట్లుగా చేశారు. మరొక యిద్దరు ముగ్గురిని తీసుకుంటే— యింతమంది మగవాళ్లను తీసుకుని, ఒక్కరినే ఆడవారిని తీసుకోవడం చూస్తే బ్రహ్మానందరెడ్డిగారికి ఆడవారిపై ద్వేషమేమైనా వున్నదేమోననిపిస్తుంది. మొత్తంమీద వారి మంత్రివర్గం విస్తరణలో ఆడవారికి తగిన ప్రాతినిధ్యం యివ్వలేదనిమాత్రం నేను చెప్పవలసి వున్నది. తమరిని మొన్ననే యీ మంత్రులను మాకు ఎరుకపరచండి అంటే—ఎరుక పరచడానికి ముఖ్యమంత్రిగారే తెలుసుకోవడానికి కొంత టైము పడుతుందేమో; ఎరుకపరచడం కష్టమేమోనని తమరు సెలవిచ్చారు. అంతలో ముఖ్యమంత్రిగారులేచి 'లచ్చన్నగారు డిన్నర్ యిస్తే నాకు అభ్యంతరంలేదు, వారిని పరిచయం చేస్తాను.' అన్నారు. డిన్నర్‌పార్టీకేమిగాని, నేను డిన్నర్ యిస్తే — 'యీ ముఖ్యమంత్రి వుండకూడదు; రాజీనామా యివ్వాలి' అని అందరికంటే ముందుగా కేకవేసింది నేను కాబట్టి, ఆయన చేసిన దానికి డిన్నర్ యిస్తే, ఆయన చేసినదానిని ఒప్పుకున్నట్లుగా అవుతుందని భయపడుతున్నాను. అందువల్ల నేను డిన్నర్ యివ్వకుండానే, ఆయన డిన్నర్‌కు వెళ్లి అయినా వారిని పరిచయం చేసుకుందామని ఆలోచిస్తున్నాను. ఆ రోజున సభలో నేను ఒప్పుకున్నాను కాబట్టి, 'అప్పుడు ఒప్పుకున్నది, ఎందుకు చేయలేదు?' అని మీరు అడుగుతారేమోననే ఉద్దేశంతో నేనీ మాట చెప్పవలసివచ్చింది.

మిష్టర్ స్పీకర్ :—మీకు ఆక్షేపణ లేకపోతే నేను ఏర్పాటుచేస్తాను.

శ్రీ జి. లచ్చన్న :—మంత్రివర్గంలో ఎవరిపోర్టిఫోలియో ఏమిటో తెలుసుకోవడం కష్టంగా వున్నది; కంరతాపట్టితే తప్ప తెలియదు. అందువల్ల ఆ అవకాశం తమరు కల్పిస్తే చాలా సంతోషిస్తాము.

అధ్యక్షా, రాష్ట్రంలోని సమస్యలపైన గవర్నరుగారిచేత సందేశం యిప్పించేటప్పుడు దానికి ప్రత్యేకమైన గౌరవ ప్రతిపత్తి వుండేట్లు శ్రద్ధ తీసుకోవలసి వుంటుంది. ఊరికే, జరిగిన సంగతులను ముక్తసరిగా, నాలుగుమాటలు వ్రాయించి- ఆయనచేత చదివించడానికి పిలిపించారు. కాని, తెలంగాణా ప్రజాసమితి ప్రొటెస్ట్ చేస్తే నాకుమాత్రం ప్రొటెస్ట్‌చేయడం చాతకాదా అన్నట్లు ఆయనకూడా ప్రొటెస్టు చేశారు, చదవకుండా. ఇందులో ఎక్కడా, ఏ సమస్యకు సంబంధించి సొల్యూషన్ లేదు. తెలంగాణా ఉద్యమం యిల్లా వచ్చింది, నక్సలైట్ ఉద్యమం అట్లా వచ్చింది? సైక్లోన్ అట్లా వచ్చింది అనేమాట చెప్పారే గానీ, దీనిని యీ విధంగా సాధిస్తాం, యీ విధంగా పరిష్కరిస్తామనే మాట ఏమీలేదు. ఇటువంటి ఉదాసీన భావంతో గవర్నరు ప్రసంగం తయారుజేసే పద్ధతిని మంత్రివర్గం యికనుండి అయినా మార్చుకోనవలసి వుంటుంది. ఈ

విషయంలో యికముందయినా జాగ్రత్త పడవలసి వుంటుందని నేను మనవి జేస్తున్నాను.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని ముందుగా తమదృష్టికి తీసుకు రావలసి వున్నది. 1962 లో ఎన్నికలు అయిన వెంటనే, ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డిగారు యీ బాక్‌వర్డ్ క్లాసెస్ జాబితాను రద్దుచేశారు. ఇప్పటికి ఏడు సంవత్సరాలు అయింది. ఇదిగో. బాక్‌వర్డ్ క్లాసెస్‌ను అందల మెక్కిస్తాం; స్వర్గంలోకి పంపిస్తాం, చంద్రమండలానికి పంపిస్తాం అనే శ్రీరంగ నీతులే మాకు మిగిలినవితప్ప యింతవరకూ వారి అతీగతీ ఎవరూ కనుక్కోలేదు. దానికి మహామంత్రంగా ఒక కమిషన్ వేశాము అన్నారు. ఈ కమిషన్ అడ్రెస్ ఏమిటో కనుక్కోడానికి పోలీసు డిపార్టుమెంటుకు కంప్లెయింట్ యివ్వాలేమో. ఎక్కడ వున్నది యీ కమీషన్? ఇది బ్రతికివుందో, చచ్చిందో మాకు తెలియదు. ఒక ఏడాదిలో స్వర్గలోకం పంపిస్తామని స్టేట్‌మెంట్ యిచ్చారు శాసనసభలో — యీ కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు. ఇప్పుడు మూడవసంవత్సరం నడుస్తున్నది. దానికి అతీగతీ లేదు. అధ్యక్షా, తమకు తెలిసిన విషయమే — యీనాడు తెలంగాణా ఉద్యమానికి, తెలంగాణాలో వున్నటువంటి పేదరికాన్ని, అవివేకత్వాన్ని, అనాగరికతను దృష్టిలో పెట్టుకుని, యీనాడు దుర్వినియోగం చేస్తున్నారనే భావంతోనే యింత ఆందోళన వచ్చింది. బాక్‌వర్డ్ క్లాసెస్‌వారికి ఆ బుద్ధి పుట్టదు, ఫర్వాలేదు అనే ధీమా వుండబట్టే యీ కపటనాటకం సాగుతున్నదని చెప్పవలసి వుంటుంది. నిజానికి. నీతి నిజాయితీగల సానుభూతే గనుక వారికి వున్నట్లయితే ఏ మార్గం అవలంబిస్తే యీ సమస్య పరిష్కారం కాదు? ఈ తెలంగాణా ఉద్యమాన్ని గురించి శ్రీరంగనీతులు చెప్పగలరుగాని, ఒక సమస్య మనముందు వున్నప్పుడు దానిని నిజాయితీతో పరిష్కరించడానికి మాత్రం పూనుకోవడంలేదు. దీనిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, యిది విషమరూపం దాల్చకముందే సరిదిద్దుకోవడం అవసరం; విషమరూపం దాల్చిన తరువాత ఎవరో దుర్మార్గులు వచ్చి ఏదో చేశారని కబుర్లు చెప్పడంవలన లాభంలేదు. దీనిని గురించి తగిన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నదని మనవి జేస్తున్నాను.

ఎడ్యుకేషన్ గురించి చెప్పాలి. ఎక్స్‌పెరిమెంట్‌తోనే మన బ్రతుకు అయిపోతున్నది. జూనియర్ కాలేజెస్ జాబితా చూస్తే యింతవరకు ఓపెనింగ్ లేదు ఆంధ్రదేశంలో. తెలంగాణాలో చదువులు ఏవిధంగా వున్నాయో అందరికీ తెలిసినదే. ఒక ఏడాది అయిపోయింది. అక్టోబర్‌లో ప్రారంభమైన స్ట్రయిక్ ఆగష్టు అంతానికి కూడా దిక్కూ మొక్కూ లేని స్థితిలోనే వున్నది. ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో మన ప్రభుత్వం నడుస్తుదని నేను ప్రత్యేకంగా మనవి జేయవలసిన అవసరం లేదు. నాలుగైదు చిన్నవిషయాలు నేను మనవిచేసి, ఆ తరువాత నాకు ఎంత టైము వున్నదో, దాని ప్రకారం అసలు సమస్యలకు వస్తాను. క్లాస్-4 ఎంప్లాయీస్‌కు యిచ్చే డి.ఎ. లో సగం డిపాజిట్ చేయమంటున్నారు, సగమే వారికి యిస్తున్నారు. డి.ఎ అనేది జీవనవ్యయం పెరగడం వలన, ఆ పెరుగుదలకు తట్టుకొనడానికిగాను యివ్వడం జరుగుతుంది. అందులో సగం బిగవట్టి. ప్రావిడెంటుఫండు గ్రాట్యుయిటీలో కలుపుతారనుకోండి, అతని కొరకే గదా, చివరికి అతనికే యిచ్చేది గదా అనవచ్చు — కాని డి.ఎ ఎందుకు

పెంచారో దానికి అనుగుణంగామాత్రం యిది చేయడంలేదని చెప్పవలసివున్నది. దైనందిన జీవితంలో వారికి వచ్చే జీతమే వారికి సరిపోయే పరిస్థితి లేనప్పుడు పెంచిన డి ఎ లో సగం బిగపట్టడం వలన వారికి చేస్తున్నామన్న సహాయం వారికి అందకుండా పోతున్నదని చెబుతున్నాను. అందువల్ల, యీ డి. ఎ. మినహాయింపు మంచిదికాదని నా సలహా. రెండవది, మొన్న పెంచిన డి. ఎ. పంచాయతీరాజ్ వారికిగాని, మునిసిపల్ ఉద్యోగులకు గాని వర్తించేటట్లుగా ఆ జి. ఓ. లో లేదు. ఇది పొరపాటున మరచిపోవడమా లేక కావాలని దురుద్దేశంతో చేసిన పనా? వారికి ఆ హక్కు లేదన్నట్లయితే ఎందుకు లేదో, ఆ పరిస్థితి ఏమిటో ముఖ్యమంత్రిగారే చెప్పవలసివుంటుంది. తప్పకుండా వారికికూడా వర్తించేటట్లు చేయాలి. ఇప్పుడే నాకు ఒక టెలిగ్రాం వచ్చింది. మనకు స్వరాజ్యం వచ్చినప్పటినుంచీ మా కళింగపట్టణానికి—ఊరు కొట్టుకుపోవడానికి స్వాతంత్ర్యం వచ్చింది. వంశధార నది ఆ ఊరిమీద పడిపోతుంటే అక్కడకు వచ్చిన మంత్రులు ఎంత చక్కని ఊరు, ఎంత చక్కని ఊరు, పోయింది అని మొసలికన్నీరు విడిచిపెట్టడంతప్ప దాని అతీ గతీ చూచినవారు లేరు. ఇప్పుడు వున్న వూరుకూడా కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. టెలిగ్రాము యీ విధంగావుంది. "Vamsadhara River eroding rapidly near Kalingapatam, Srikakulam district — residents effected — people terrified — telegram sent to District Collector — no response — pray immediate action."

Mr. Speaker :—I will call upon the concerned Minister to make a Statement. If you give a call attention notice on that....

శ్రీ జి లచ్చన్న :—థాంక్స్, సర్. వంశధార, కళింగపట్నం సంగతి అది. ఇక, ప్రొహిబిషను గురించి ఎందుకు దాగుడుమూతలాడుతున్నారో తెలియదు. ఇది గాంధిగారి సెంటెనరీ సంవత్సరం కాబట్టి అక్టోబరు రెండు అయిపోయిన తరువాత దీనిసంగతి చూస్తామనో, గాంధిగారి సెంటినరీ సంవత్సరంలో తిపికల్లు అనే పేరుతోవున్న పుల్లకల్లుతోనూ, దొంగసారాతోనూ వారి ఆత్మ అభిషేకం చేయాలని ఉద్దేశమో నాకు తెలియదు. ఇదంతా కపటనాటకం. భేషజం. ఉన్న యదార్థ పరిస్థితులను ఒప్పుకోడానికి చేతకాని దౌర్భాగ్యపు గవర్నమెంటు మనకు దాపురించింది. చేసే పని సకాలంలో సక్రమంగా, ధైర్యంగా చేయలేని గవర్నమెంటు అయింది. ఒకప్రక్క మాట్లాడితే డబ్బు లేదు అంటారు. ఎక్కువమంది మెంబర్సు ప్రొహిబిషను తీసేయాలంటున్నారని ముఖ్యమంత్రిగారు పార్టీలో శాసనసభ్యులతో చెప్పినట్లుగా పత్రికలలో చదివాము. కాని, తీసేయడానికి ఎందుకు జంకుతున్నారో అర్థం కావడంలేదు. వెంటనే తగినచర్య తీసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. బస్ రూట్స్ గురించి చాలాకాలంనుంచీ ఆందోళన వున్నది. డబ్బు గురించి సలహాలు చెప్పడంలేదు అంటారు. ఏ బస్ రూటులో ఎక్కడ ఎన్నిబస్సులు వుంటే ప్రజల సౌకర్యానికి సరిపోతుందో నిర్ణయించవచ్చు. ఆ రూట్స్ పబ్లిక్ ఆక్షను వేస్తే ఎక్కువడబ్బు వస్తుందికదా. రూట్సు శాంక్షను చేయడములో ఫేవరిటిజం, నెపొటిజం అని నిందలు పడవలసిన అవసరం వుండదుకదా. న్యాయంగా చేసినప్పటికీ కూడా మంత్రిగారు టెలిఫోనుచేసి చేయించారనే అపనిందలకు గవర్న

మెంటు ఎందుకు గురికావాలి ? కాబట్టి ఎన్నిబస్సులు వేస్తే సరిపోతుందో, అవి అక్షను వేయించితే అదనంగా అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. సైక్లోను విషయం వుంది. ప్రకృతిరీత్యా, దైవికంగా ఎటువంటి ఆపదవచ్చినా రాష్ట్ర ప్రభుత్వాలు యీనాడు కేంద్రప్రభుత్వ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసిన దౌర్భాగ్య స్థితి ఏర్పడింది. ప్రతి చిన్న విషయానికీ కూడ—ఒక రిలీఫ్ లోను యివ్వాలంటే సెంట్రలు గవర్నమెంటు టీమ్ రావాలి, వారు సర్వే చేయాలి, సెంట్రలు గవర్నమెంటు యిస్తేనే మేము చేయగలుగుతాము లేకపోతే లేదనే దౌర్భాగ్య స్థితిలోనే యీ రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ఇది చాలా శోచనీయమైన పరిస్థితి. రాష్ట్రాలు స్వయంపోషకంగా వుండి, తమ తమ రాష్ట్రాలలో వచ్చిన ప్రమాద పరిస్థితులను తట్టుకోడానికి, స్వయంశక్తితో ఎదుర్కోడానికి వీలయిన ఆర్థిక శక్తిని సమకూర్చుకోడానికి ఒక కొత్త విధానాన్ని అనుసరించాలి. కేంద్రప్రభుత్వం రాష్ట్రాలలోవున్న ఆర్థిక స్తోమతనంతటినీ పిండుకొని, స్పూన్ ఫీడింగువలె వారి దయాధర్మంగా ఊరికే యిచ్చినట్లు 2 కోట్లు యిచ్చాము, 3 కోట్లు యిచ్చాము అని చెప్పుకోవడం జరుగుతోంది. 3 కోట్ల రూపాయలు మనకు యిచ్చినందుకు కేంద్రప్రభుత్వాన్ని అభినందించాలి అని గవర్నరుగారు అంటే కేంద్ర ప్రభుత్వం వారి తాతగారిసొమ్ము యిచ్చినట్లా ? 30 కోట్లు తీసుకు వెళ్ళి మూడుకోట్ల రూపాయలు యిస్తే వారు దానం చేసినట్లుగా చెప్పుకోవలసిన దౌర్భాగ్యం మనకు ఎందుకుండాలి ? రాష్ట్రప్రభుత్వాలు తమకు వుండే ఆర్థిక స్తోమతను పెంచుకోడానికి, కేంద్రప్రభుత్వం పూర్తిగా మోనాపలైజ్ చేసిన వనర్లను తగ్గించవలసిన అవసరం వుంది. రాష్ట్రప్రభుత్వాలకు కొన్ని అధికారాలు ఎక్కువ జేయవలసిన అవసరం వుంది. ఇప్పటికే చాలా కాలాతీతమైంది. దీనిని గురించి యీ ప్రభుత్వం ఇకముందైనా ఎక్కువ శ్రద్ధతీసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. సైక్లోను రిలీఫ్ విషయంలో చెప్పినది ఒకటి, జరుగుతున్నది వేరొకటిగా వుంది. గత అక్టోబరులో వచ్చిన సైక్లోనులో మెట్టభూముల రైతులకు 200 నుంచి 500 రూపాయలవలకు లోన్సు యిప్పించారు. ఆ ప్రక్కనేవున్న మాగాణి భూముల రైతులకు పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తులు ఇస్తాయి, రెవిన్యూవారికి వాక్యంలేదు అన్నారు. పంచాయతిసమితులలోకి వెళ్లింది పంచదారలా కరిగిపోతున్నదని అందరికీ తెలిసినవిషయమేకదా. పంచు తినడమే కాని పంచాయితీరాజ్యం ప్రజలకు పనికిరానిదనేది ఎస్టాబ్లిష్ అయిపోయింది. దీనికి ఆర్గ్యుమెంటు అక్కరలేదు. ఇది చిన్నవిషయాలలోనే అవలంబిస్తున్న ముతాతత్వం, పాతికబుద్ధిఅని స్పష్టంగా తెలుస్తోంది అని మనవిచేస్తున్నాను. బ్యాంకుల జాతీయకరణగురించి ఒక్కమాట మనవిచేయాలి. మూడుప్రణాళికలు పూర్తి అయినాయి. నాలుగవప్రణాళికాకాలంలో రెండేళ్ళు పూర్తయి మూడవ ఏడునడుస్తున్నది. గత మూడుప్రణాళికలక్రిందా 22 వేలకోట్ల రూపాయలు ఖర్చుఅయినది. ఈ 22 వేలకోట్ల రూపాయలలో 22 దమ్మిడీలఫలితంకూడా రిక్షావారికి దొరకలేదనే సంగతి అధికారంలోవున్నవారంతా ఒప్పుకుంటూనే వున్నారు. బ్యాంకులు జాతీయకరణ పేదలగురించి చేశామంటున్నారు. ఈ 14 బ్యాంకుల జాతీయకరణంలో—షేరుక్యాపిటల్ 85 కోట్లుఉన్నదో,

125కోట్లు వున్నదో నాకు సరిగాగుర్తు లేదు కాని రెండువేలకోట్ల చిల్లర ఫిక్సెడు డిపాజిట్సు అంటున్నారు, ఫిక్సెడు డిపాజిట్సును యీ ప్రభుత్వము స్వాధీనం చేసుకొని ఖర్చుపెట్టే అవకాశం ఎంతవుంటుందో నాకు తెలియదు. లీగల్‌గా తరువాత చూచుకోవాలి. ఈ 35–125 కోట్ల షేరు కాపిటలులోనూ ఏఒక్క పేదవారికైనా ఏవిధంగా ప్రతిఫలం అందుతుందో భగవంతుడే చెప్పాలి. గౌతులచ్చన్న అధికారంములోవుంటే గౌతులచ్చన్న జిందాబాద్ అనేవారికి 20 లక్షలో 30 లక్షలో లోనులు యివ్వండి అని చెప్పవచ్చుగాని, మీడియం ప్రాజెక్టులు, మైనరుప్రాజెక్టులు. మేజరు ప్రాజెక్టులు అని పంచాయితీరాజ్యంలో ప్లానులు తయారుచేసుకున్నట్లుగా—కంటికి కనబడకుండా కాగితాలమీద తయారుచేసుకునే ప్లానులమాదిరిగా —ఇప్పటివరకు యీ 44 బ్యాంకులను 20 మందో, 20 మందో కోటీశ్వరులు కంట్రోలు చేసుకుంటూవుంటే ఇప్పుడు ఇందిరమ్మ భజనపరులు 200 మంది పంచుకుతినాలి గాని నిజంగా పేదవారికి, రిజూవారికి దక్కుతుందా అనేది చరిత్రే ఋజువుచేసి చూపుతుంది, విశాలమైన ఆర్థికవిధానంమీద కుస్తీపట్టుతున్నామని చెప్పుకుంటున్నారు. ఇందిరమ్మగారు నెహ్రూగారిబిడ్డ నెహ్రూగారిదగ్గర నేర్చుకున్న పాఠాలు ఆమెకుతెలుసు ఈ బ్యాంకుల జాతీయకరణవల్ల పేదలకు మేలుకలుగుతుంది అనుకుంటే నిస్పృహ, నిరాశ, ఆశాభంగం తప్ప మరొకటి వుండదని యీసభద్వారా ప్రత్యేకంగా మీదవారికి మనవిచేస్తున్నాను. ఇదంతా రాజకీయ కపటనాటకము, కృత్రిమమైనను, కుట్ర, ముఠాతత్వాలనే పోరాటముతెచ్చి పేదలగురించి యీపనులు చేశాము అంటే యీ 22 సం. లలో చేసినపనులలో ఇది ఎన్నోవంతు అవుతుందో నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. కమ్యూనిస్టు దురంతాలగురించి మనవి చేస్తున్నాను. ఈనాడు మనరాష్ట్రంలో ఇప్పటికప్పుడే 28 కూనీలుజరిగాయి. సుమారుగా 49 దోపిడీలు జరిగాయి, ఇదంతా నేను శ్రీకాకుళంజిల్లా మాట మనవిచేస్తున్నాను. ఖమ్మంజిల్లా. వరంగల్లు, తూర్పుగోదావరిజిల్లాలోను, ముఖ్యమంత్రిగారి తాలూకాఅయిన గురుజాలలోను, దివితాలూకాలోను జరిగిన సంఘటనలుకాక శ్రీకాకుళంజిల్లాలో జరిగినవాటిసంఖ్యమాత్రమే నేను చెబుతున్నాను. ఈపరిస్థితులు ఎందుకు వచ్చాయి ? ఏవిధంగా గవర్నమెంటు అందుకుంటుంది ? చిన్నప్పుడు ప్రాథమికపాఠశాలలో కథలో చెప్పినట్లు కొడుకు చిన్న చిన్న దొంగతనాలు తోటకూర, ముల్లక్కాడలు దొంగతనం చేసితెస్తుంటే సంతోషపడి కూరవండిపెట్టినతల్లికి అతను దోపిడీలు, దొంగతనాలు, చేసినప్పుడు జైలులో పెడుతోంటే కంటినీరు వచ్చిందట. ప్రభుత్వం యీ దౌర్జన్యకాండ ప్రారంభదశనుంచీ—మూడేండ్లనుంచీ వస్తున్న మహోజర్లను నిర్లక్ష్యంచేసింది. ఇది వట్టనట్లుగా విడిచిపెట్టారు. స్టాండింగుక్రాప్పు కోసేస్తున్నా, ఏమిచేస్తున్నా స్థానిక పోలీసులకుగాని, జిల్లా అధికారులకుగాని, ప్రభుత్వానికిగాని పట్టనట్లు ఎవారివారి ముఠాతగాదాలలో లీనమైపోయారేగాని ఇందులో వున్న రాజకీయ అంతరార్థం, రాజకీయకుట్ర, మంచీ చెడూ ఆలోచించడానికిపూనుకోకపోవడంవల్ల యీ ప్రమాదం వచ్చింది. ఇప్పుడు పోలీసును నిందించి లాభంలేదని మనవిచేస్తున్నాను. అధికారములోవున్నవారు ఉష్ట్రపక్షిలా ఇసుకలో బుర్రపెట్టి కూర్చున్నందువల్ల వచ్చిన ప్రమాదపరిస్థితి యిది. ఈనాడు

కమ్యూనిస్టులు—అగ్రవాదులో, ఆగ్రవాదులో యీదుర్మార్గం చేశారు, వారు దుర్మార్గులు అనికాదు. కమ్యూనిస్టుథీరిని అర్థంచేసుకోగలిగితే ఎన్నికలద్వారా కమ్యూనిజము స్థాపిస్తామనే కమ్యూనిస్టు ఎవరైనా అనుకుంటే ఆయనను కమ్యూనిస్టుగా అంగీకరించడానికి నేను తయారుగాలేను. ఆ థియరీ, వారి సిద్ధాంతం వేరు. ఆ పని చేయకపోతే తప్పు. చేసారను కోవడం తెలివి తక్కువ. కమ్యూనిజం స్థాపించుకోడానికి అంతకు తప్ప మరొక మార్గం లేదు. అది నగ్న సత్యం. ఐతే కమ్యూనిస్టులు చేస్తున్న దౌర్జన్య కాండకు అమాయకులైన ప్రజలు ఎందుకు లోబడుతున్నారనే జ్ఞానం ప్రభుత్వానికి లేదు. ఎందుకు లోబడుతున్నారు? 22 సంవత్సరాలుగా మనం ఏమీ వారికి చేయలేదు. వారి అతీగతీ చూడలేదు. ఎప్పటికైనా దారి దొరుకుతుందని మన వెంబడి వడ్డారు కాని వారికి నిస్పృహ మిగిలింది. ఈ దుర్మార్గులను నమ్ముకుంటే లాభం లేదు అని నిరాశతో నిరుద్యోగులు, ఆకలి మంటలతో అలమటించే వారందరు కమ్యూనిస్టు దౌర్జన్యకాండకు లోబడుతున్నారు. ఇది ఎందుకు చెబుతున్నానంటే శాంతిని కాపాడడం ఒక్క తుపాకితో మాత్రమే కాదు. తుపాకివల్ల రాజ్యం సాధించగలమని వారి సిద్ధాంతం అంటోంది. కమ్యూనిస్టులలోని తేడాలు చెప్ప డానికి పాండిత్యం నాకు చాలదు వారు ముగ్గురు మూడు కార్యక్రమాలు పెట్టు కున్నారని మాత్రం చెప్పగలను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అచ్చన్నగారు తమ అభిప్రాయాలు చెప్పుకోవచ్చును. కాని కమ్యూనిజం గురించి ఏ నాడో అనుకునే అర్థం కంటిన్యూ చేస్తే లాభం లేదు. మా కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా ప్రకటించింది—ప్రజా స్వామ్య పద్ధతులలో ప్రజా ఉద్యమం ద్వారా దేశంలో మార్పులు తీసుకురావచ్చు నని. తుపాకులతో కాని మార్పులురావని ఎవరి గురించి చెబుతున్నారో స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీ బిహెచ్. నరసింహారెడ్డి :—అచ్చన్నగారు అధికారంలో ఉన్న పార్టీ చేస్తున్న దౌర్జన్యం, దుర్మార్గం సెలవీయకుండా కమ్యూనిస్టులు తుపాకులతో మార్పులు తేవాలనుకుంటున్నారని చెప్పడం విచారకరం. భూస్వాములు దౌర్జన్యం జరుపుతూ ప్రజాస్వామ్యాన్ని మంట కలిపిన నాడు ఎదురు తుపాకులతో జవాబు చెప్పవలసి వస్తుంది. అది ప్రజల హక్కు.

శ్రీ సి. వి. కె. రావు :—నా మాట ఒకటి వినండి. కమ్యూనిజం గురించి మాట్లాడవద్దు. కొంత లిటరేచరు ఇస్తాను. అది చదివిన తరువాత వారు అపోహలను విడరు కాబట్టి సారాంశం మాతో చర్చించిన తరువాత మాట్లాడ వచ్చును.

శ్రీ బిహెచ్. నరసింహారెడ్డి :—ప్రతిపక్ష నాయకులకు అధికార పక్షం ప్రయోగించే తుపాకులు, చేస్తున్న దౌర్జన్యం కనబడకపోవడం ఆశ్చర్యం.

శ్రీ టి. అచ్చన్న :—నాకు ఏ పాఠాలు చెప్పినా దేవుడు ఇచ్చిన తెలివి ప్రకారం, బుద్ధిప్రకారం చెప్పగలను కాని సి. వి. కె. రావు అర్థం చేసుకున్నట్లు

లచ్చన్న ఎట్లా అర్థం చేసుకొగలడు? రోజూ రాత్రిపూట ఒక గంట రావాలంటే వారి రూముకు వెడతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎప్పటినుంచి, ఏ తారీఖునుంచి వెడతారు?

శ్రీ జి. లచ్చన్న :—ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనుకున్నది చెబుతున్నాను. ఈ దురంతాలు, హత్యలు, దోపిడిలు లేకుండా లా అండ్ ఆర్డరు మెయిన్‌టెయిన్ చేయాలనేది నిజమే. ఏ సిద్ధాంతానికి చెందిన వారైనా, నరసింహారెడ్డిగారైనా ఒప్పుకుంటారని నా నమ్మకం. లా అండ్ ఆర్డరు నడిపించడానికి పోలీసు బలం అవసరమే. దానితో బాటు న్యాయమైన ధర్మమైన ప్రజాస్వామ్య తత్వంలో విశ్వాసం పునరుద్ధరించేట్లు అవసరమైన చర్యలు తీసుకోకపోతే ప్రయోజనం లేదు. రెండు సంవత్సరాల క్రితం నక్సలబరీలో ప్రారంభమైన అల్లరులు అణచివేయగలిగారు కాని మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు మచ్చుకైనా లేకుండా మాయమైపోయిన సంగతి తమకు తెలియనిది కాదు.

శ్రీ జి. శివయ్య :—కాంగ్రెసు ఓడిపోవడం మంచిది కాదా మీ దృష్టిలో.

శ్రీ జి. లచ్చన్న :—శ్రీకాకుళం జిల్లాలో అనేక రాజకీయ సిద్ధాంతాలతో వాదనలతో సంఘర్షణలతో ప్రచారాలు జరుగుతున్నప్పటికి కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం శ్రీకాకుళం జిల్లానుంచి ఈ నాటివరకు రాలేదని తమకు తెలుసు. ఇటువంటి శ్రీకాకుళం జిల్లాలో ఇన్ని హత్యలు, దోపిడీలు జరగడానికి సామాన్య పేద ప్రజల మద్దతు వచ్చిందంటే ప్రభుత్వం తెలివి తేటలుంటే గుర్తించుకోవాలి. ప్రజల మనస్సును వీటినుంచి మళ్ళించడానికి కనీసమైన అవసరాలు తీర్చడానికి కార్యక్రమాన్ని చేపట్టాలి. పోలీసులవల్ల, తాత్కాలికంగా దౌర్జన్యం అరికట్టగలమే కాని దాని ప్రతిఫలం చెల్లించుకోవలసిన గతి ప్రభుత్వానికి పడుతుందని మనవి చేస్తున్నాను. దీనికి తగిన రిలీఫ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకోవాలి. బస్తరు ఏజెన్సీనుంచి ఆంధ్ర సరిహద్దులలోని సముద్రతీరం వరకు సుమారు 16, 17 వేల చదరపు మైళ్ళ వరకు ఉన్న అటవీ ప్రాంతంలో ఈ ఉద్యమానికి పునాదులు వేసుకుని స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఉద్యమం నడుపుతున్నారు. సముద్రంవైపు జీడి తోటలున్నాయి. ప్రధాన మంత్రికి కూడా చెప్పాను. రిలీఫ్ ప్రోగ్రాం లేనిది పోలీసు చర్యవల్లనే శాంతి సాధించగలమని అనుకుంటే పొరపాటు అవుతుంది. తెలంగాణా ఉద్యమం గురించి కూడా కొంచెం చెప్పడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. నిన్న తెలంగాణా ఉద్యమం గురించి మాట్లాడుతూ పెద్దలు వి. బి. రాజుగారు ఒక మాట అన్నారు. తెలంగాణా ఉద్యమం పుట్టిన తరువాత రాయలసీమ ఉద్యమం పుట్టింది, అంతవరకు ఏమైనది అన్నారు. అది స్థూలంగా చూస్తే కరక్టే. 12 సంవత్సరాలుగా సేఫ్‌గార్డ్సు దిగమ్రింగిన తరువాత తెలంగాణా పెద్దలు స్థభించివున్న సంగతి వాస్తవంకాదా. ఇంతవరకు వారు స్తంభనగానే ఉన్నారు. రాయలసీమ ఎందుకు మేలుకోవాలి అనడం సరియైనది కాదు. మేము ఆందోళన చేస్తే మీరు ఎందుకుచేయాలనేమాట పెద్దలు రాజుగారు చెప్పడం సభ్యతగా లేదు. రాయలసీమగురించి ముఖ్యమంత్రిగారు మరల ఒక ప్లాను ప్రకారం ఒక ప్రతిపాదన తెచ్చారు. ఒక డెవలప్‌మెంట్ బోర్డు వేస్తా

మన్నారు. ఇదివరకు వేసిన కమిటీలున్నాయి. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం ఒక బాడీ ఏర్పాటుచేశారు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రి అయిన తరువాత రాజ్యాంగచక్రం ఆయనచేతికి వచ్చినతరువాత 1954 బడ్జెటు ఉపన్యాసంలో మాకు డెవలప్ మెంట్ బోర్డు అక్కరలేదు అన్నారు. రాయలసీమవారు సెకండ్ గ్రేడు సిటిజన్లు కారనే నమ్మకంతో డెవలప్ మెంటు బోర్డును రద్దుచేశారు. ఇందులో తప్పు ఉంటే తమరు దిద్దవచ్చును. ఇప్పుడు కోరవలసిన అవసరం ఎందుకు కలిగింది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రి అయిన తరువాతనే పోయింది. అంటే 1953 లోనే పోయింది.

శ్రీ జి. లచ్చన్న :—1954 ఫిబ్రవరిలో పోయింది అనుకుంటాను. తమ్ము తాము రక్షించుకోగలమనే రాయలసీమ నాయకుల మాటలు వృథా అయినందు వల్లనే మరల అడుగవలసిన పరిస్థితి వచ్చింది. మంత్రిమండలిలో ఉన్నాము కాబట్టి ఫరవాలేదని తెలంగాణానాయకులుకూడా అనుకున్నారు. చట్టబద్ధమైన రీజినియల్ కమిటీని ఏర్పాటుచేసుకున్నారు. 12 సంవత్సరాల తరువాత హామీలన్నీ వృథా అయినట్లు గ్రహించారు. అటువంటి నిస్పృహతోనే తెలంగాణా ఉద్యమం బైలుదేరినప్పుడు రాయలసీమలోకూడా అటువంటి ఉద్యమం రావడం సహజం. అందులో ఆశ్చర్యంలేదు. దీనికి పరిష్కారమార్గం ఏమిటి అనేది చూడాలి. ప్రత్యేక తెలంగాణా కావాలా అక్కరలేదా అనే విషయమై మా పార్టీ అభిప్రాయాలు తమకు తెలుసును. వెనుకబడిన ప్రాంతాన్ని బాగుచేయాలంటే నాలుగవ ప్రణాళికలో ఏదో చేస్తున్నామనడంవల్ల ప్రయోజనం లేదు. నాలుగవ ప్రణాళిక రెండు సంవత్సరాలైనది. మూడవ సంవత్సరం ప్రారంభమైనది. దీనిని మనం బ్రతికి ఉండగా చూడగలమా అనే అనుమానం ఉంది నాకు. అందుచేత చెప్పడానికి వీలులేని ప్లానుమీద ఆధారపడేదానికంటె యీ ఏడాది మీరు బ్యాక్ వార్డ్ ఏరియాస్ అని, క్రానిక్ ఫ్యామిన్ ఏరియాస్ అని వర్గీకరణచేయాలి. ప్రతి జిల్లాలోను బ్యాక్ వార్డు ఏరియాస్ ఉన్నాయి. గుంటూరుజిల్లాలో వినుకొండ బ్యాక్ వార్డ్ కాదని ఎవరు చెప్పగలరు ? ఏ ఒక్క బ్యాక్ వార్డ్ ఏరియాకు అది తగ్గిపోదు. అన్ని వెనుకబడిన తాలూకాలతో సమంగా పోటీకి నిలబడగలదు వినుకొండ. ఏరియా విస్తీర్ణంలో తేడా ఉండవచ్చుగాని బ్యాక్ వార్డ్ ఏరియా ప్రతి జిల్లాలోనూ ఉంది. కాబట్టి క్రానిక్ బ్యాక్ వార్డ్ ఏరియా సైక్లోన్ ఏరియాస్ అని వర్గీకరణ చేసి ఏ ప్రాంతాలను ఏవిధముగా అభివృద్ధిచేయాలి. దానికి ఎంతెంత సొమ్ము కేటాయిస్తారో చెప్పాలి. డబ్బులేక శ్రీరంగనీతులుచెబితే ఏమిలాభం ? కమిటీ వేస్తే నాబోటివాడు మెంబరు అయితే టి. ఏ.లు దొరుకుతాయి. అంతకంటె చేయగలిగింది ఏముంది ? రీజియనల్ కమిటీలాంటి స్టాట్యుటరీ కమిటీకి ఎగ్జిక్యూటివ్ పవర్సు లేవు. ఎగ్జిక్యూటివ్ పవర్సు లేని ఆ కమిటీకి ఏగతి పట్టిందో రేపు రాయలసీమ డెవలప్ మెంటు బోర్డుకుకూడా అదే గతి పట్టబోతున్నదని మనవిచేస్తున్నాను. దానివల్ల వచ్చే లాభం ఏమీ లేదు. ప్రభుత్వానికి ఎంత నిజాయితీ ఉందో 28 వ తేదీన ప్రవేశపెట్టబోయే బడ్జెటు ప్రతిపాదనలలో బయటపడుతుంది. ఏ జిల్లాల బ్యాక్ వార్డ్ ఏరియా డెవలప్ మెంటుగురించి డబ్బు కేటాయించాలో వాటికి కేటాయించి

మైనరు యిరిగేషను, మేజరు యిరిగేషను, వెంటనే ఫలితం యివ్వగలిగిన కార్యక్రమాలు తీసుకుంటే ఉపయోగంకాని యీ విధమైన కబుర్లు చెప్పినందువల్ల కాదని మనవిచేస్తున్నాను ప్రత్యేక తెలంగాణా గురించి యిదివరకే మనవి చేశాను. రాజకీయ ఉద్దేశ్యముతో ప్రతిపక్షాలు బ్రహ్మానందరెడ్డిగారిని ఎలాగో ఒకలాగ బయటికి పంపించాలని చేశారంటున్నారు. రాజకీయ దృష్టితో చేసి ఉంటే అగ్గి ఆరకుండా 1972 వరకు రెచ్చగొట్టడానికి మేము ప్రయత్నం చేయాలి, 1972 వరకు యీ అగ్ని రాజుతూ ఉంచాలి, రాజకీయ ఉద్దేశ్యం ఉంటే. విడదీయడం వెంటనే విడదీస్తే తమకు తెలుసును. ఆంధ్రలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ ఉంది. తెలంగాణాలో కూడా కాంగ్రెసు పార్టీకి మెజారిటీ ఉంది. విడిపడితే రెండుప్రాంతాలలోనూ బలహీనం అవుతాం. అటువంటి తెలివితక్కువ పని ఎందుకు చేస్తారని అడుగవచ్చు. ప్రజాస్వామ్యం మంట కలిసే సందర్భం వచ్చింది కాబట్టి, ఒకే మాతృభాష కలిగిన ఆంధ్రప్రదేశ్ 1956 లో ఏర్పడక పూర్వపు చరిత్ర కాకతీయులనాటి చరిత్ర, నైజాంనాటి చరిత్ర, శ్రీకాళం నైజాం జాగీరుగా ఉండే రోజులలో ఒకే రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాలుండి మధ్య కొన్ని వందల సంవత్సరాలు విడి మళ్లీ కలిసిఉన్నారు. అటువంటివారు ఒకే మాతృ భాషకు సంబంధించినవారు ఒకరినొకరు ద్రోహులుగా చూసి శత్రువులుగా చూసి, రజాకార్ కాలంలో జరిగిన సంఘటనలకంటె పాకిస్థాన్ హిందూస్థాన్ మధ్య జరిగిన సంఘటనలకంటె విపరీతంగా మానవ ప్రకృతి విజృంభించిన సందర్భంలో రెండు కుటుంబాలుగా ఉండడం శ్రేయస్కరమని చెప్పవలసి వచ్చింది. కాని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు. స్వతంత్రపార్టీ ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చినది. ఆంధ్రులు ఆంధ్రప్రాంతంలో ఎందుకు మీరు ఆంధ్ర ప్రదేశ్‌ను విడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు అని మమ్ములను ప్రశ్నించి, విమర్శించే పరిస్థితికి తలఒగ్గి ధైర్యముతో ఎదుర్కొంటూ చెప్పామంటే అది రాజకీయ స్వార్థం అని ఎవరైనా అంటే అది రాజకీయ సంకుచిత స్వభావంతో చెప్పిన మాట అవుతుంది తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ విడిపడితే తల్లి కడుపు చీల్చుకున్నట్లు అవుతుందని అంటున్నారు. ఇప్పుడు మదరాసు, పాండుచేరి లేవా. పాండుచేరి తమిళనాడు నడిబొడ్డు కాదా? పాండుచేరి వేరే రాష్ట్రంగా ఉంటే నాకు అభ్యంతరం లేదని కామరాజ్ స్టేటుమెంటు యివ్వలేదా? లేదని ఎవరయినా చెప్పగలరా? దానివల్ల తమిళనాడు ఐక్య ప్రతిపత్తి పోయిందని ఎవరైనా అనగలరా? హిందీ భాషకు చెందిన 6 రాష్ట్రాలు ఉండగా లేనిది యిక్కడ రెండు రాష్ట్రాలు వస్తే ప్రమాదం ఏమిటి? ఒకే భాషకు చెందిన రాష్ట్రం రెండు ముక్కలు అయితే మాతృ గర్భం పగులగొట్టినట్లవుతుందనడం ఆ రకమైన వ్యాఖ్యానాలు అర్థం లేనివి, ఆవేశంతో కూడినవని మనవిచేస్తున్నాను. 5 సంవత్సరాల తరువాతనయినా మా తెలంగాణాకు ద్రోహం చేశారని ఆరోపణ చేయకుండా ఉంటారని చెప్పగలరా, గ్యారంటీ వ్రాసి యివ్వగలరా? హామీ యివ్వగలరా? మనసులు మంచిగా ఉన్నప్పుడు విడిపడడమే మంచిది. తమకు తెలుసును. ఆంధ్రులువచ్చి దోచుకున్నారా? మరికొన్ని మాటలు చెప్పారు. వి. బి. రాజు గారు మంత్రివర్గం వదిలిన తరువాత చిన్న మనసు అయిందేమో. మంత్రి

వర్గంలో ఉన్నప్పుడు విశాల భావాలు, మంత్రివర్గం వదిలిన తరువాత సంకుచిత భావాలు వచ్చినవేమో అనుకుంటాను రమ్మీ కడినవారు. జిన్ త్రాగిన వారు అని ఆంధ్రులను అనడం, ఆంధ్రులంటే వారికున్న దృష్టి అదా? బసవరాజుగారు ఎక్కడనుంచి వచ్చారు. ఆంధ్ర ఉద్యోగులవల్ల యిదంతా వచ్చిందన్నారు. డాక్టరు మూర్తిగారు ఎక్కడనుంచి వచ్చారు? తూర్పు గోదావరినుంచి గుంటూరుజిల్లానుంచివచ్చి పెత్తనాలు చేస్తూండేవారివల్లనే ఈ ప్రమాదంవచ్చిందని నేను అనుకుంటున్నాను. వారు అక్కడనుంచి వచ్చి పెత్తనాలు చేసినందువల్ల ఈ ప్రమాదం వచ్చిందేమో తెలియదు. ఆంధ్రులు ఆంధ్ర సమస్య అంటున్నారు. బ్రహ్మానందరెడ్డిగారి స్వయం కృతాపరాధంవల్లనే వచ్చింది. తెలంగాణా ఎన్. జీ. ఓలను ఆంధ్ర ఎన్. జీ. ఓలతో చేర్చకుండా చేరనీయకుండా, మీకు ఏమీ ఫరవాలేదు. కావలసిన డబ్బు యిస్తాం, మదుపు యిస్తామని ప్రోత్సహించి వేరుగా పెట్టి వారిచేత ప్రచారం సాగించిన ఫలితంగా వచ్చిన ప్రమాదం కాదని ఎవరైనా చెప్పగలరా? తెలంగాణా ఎన్. జి. ఓలకు మదుపు ఎవరు యిచ్చారు? ప్రత్యేకంగా ఎందుకు ఉండాలని పూర్వపు చరిత్రకు, ఉద్యమ పునాది, పూర్వ భారతం వ్రాయడానికి డబ్బులు యివ్వలేదా? మదుపు పెట్టలేదా? విద్యార్థుల దగ్గరకు వెళ్ళి, మీరు ఎం. ఏలు పాసయినప్పటికి, పి. హెచ్ డీలు పాసయినప్పటికి మీకు బంట్రోతు ఉద్యోగం కూడా దొరకదని ఎన్. జి. ఓలు ప్రచారం చేస్తూంటే భలే బాగా చేస్తున్నారని మదుపు పెట్టి ప్రోత్సహించలేదా, బ్రహ్మానందరెడ్డిగారు? ఎవరివల్ల వచ్చింది? ఎక్కడ ఉంది కీలకం? అదేమీ అర్థం చేసుకోకుండా స్వతంత్ర పార్టీని విమర్శిస్తే ఏమీ ప్రయోజనం? మా పార్టీ అభిప్రాయాలు తెలుసుకోవాలంటే నేను నవంబరు 26వ తేదీన యిచ్చిన ఉపన్యాసం చదివి వినిపించుతాను. తెలంగాణా రక్షణలను గురించి నేను ఎక్కువగా ప్రసంగించ దలచుకోలేదు. ఇది ప్రమాదకరమైన పరిస్థితికి వచ్చినది. తెలంగాణావారికి అన్యాయము జరగ లేదని ఎవరైనా అనుకొంటే అది పొరపాటు. పెద్దమనుష్యుల ఒప్పందము సక్రమముగా అమలు జరుగలేదు రక్షణలు సరిగా అసలు జరగకపోవడానికి అమాయకులైన ఆంధ్రప్రజలు కారకులు కారు. ఆంధ్రప్రజలు తెలంగాణాలో బాధించబడ్డము చాల శోచనీయ విషయము. తప్పు ఒకరిది. శిక్ష ఒకరు అనుభవించవలసి వస్తున్నది, తుఫాను, డ్రౌట్ కండిషన్స్ ఎంత సీరియస్ అని గమనించామో వాటికంటె తెలంగాణా సమస్య పదిరెట్లు ప్రమాదకరమైనదని మనవిచేస్తున్నాను. ఇంటిగ్రేషన్ గురించి సిద్ధాంతాలు, సూత్రాలు, చెబుతుంటే నే రోజులు గడచిపోయినవి. లోపాలు జరిగినచోట సరిదిద్దుకోవడము గురించి ఒక పద్ధతికి రావాలి. ముఖ్యమంత్రిగారికి తీరికలేకపోతే ఒకరిద్దరు మంత్రులయినా ఏర్పాటుచేసి ఒక సమన్వయ విధానమును తీసుకొని ఈ సమావేశము ముగియక ముందే ఒక డిక్లరేషన్ చేయడము జరగాలని మనవిచేశాను. అది జరగనినాడు చాల ప్రమాదాలు వస్తాయి. ప్రమాదాలు ఏమైనా జరిగితే ముఖ్యమంత్రిగారు దానికి కారకులు అవుతారు అనేది నవంబరు 26న మనవిచేసుకొన్నాను. తెలంగాణా విడిపోవాలని ఆతృతపడినది స్వతంత్రపార్టీ అని అనుకొంటే పొరపాటు. తరువాత జనవరి 19న జరిగిన ఆల్ పార్టీ మీటింగులో నన్ను మాటాడాలని అన్నారు. "నేను ముద్దాయిని కాను, ఫిర్యాదిని కాను. నేను

మాట్లాడవలసిన అవసరము లేదు. ఫిర్యాదుదారులు ఎవరో, ముద్దాయిలు ఎవరో, వారు మాట్లాడిన తరువాత నేను మాట్లాడుతాను" అని ముఖ్యమంత్రి గారికి చెప్పి ఆఖరున ఒక్కటే చెప్పాను. ఆంధ్రప్రదేశ్ ఐక్యత నిలబడాలని సదుద్దేశ్యము వుంటే ముఖ్యమంత్రిని రాజీనామా పెట్టాలని, జనవరి 18 వ తేదీన ముఖ్యమంత్రి ఇంట్లో అందరు మంత్రులు సుమారు 50 మంది సభ్యులు వుండగా చెప్పి వున్నాను. విడిపోవాలని మేము మొదటనుంచి కోరలేదు. రాజీనామా పెట్టండి సద్దుమణిగిపోతుంది అని చెప్పాను. వారికి ఇష్టము వచ్చినవారిని ఏర్పాటుచేయమని చెప్పాను,

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అయితే లచ్చన్నగారు మార్చిలో తెచ్చిన అవిశ్వాస తీర్మానమును ఎందుకు బలపరచలేదు ?

శ్రీ జి. లచ్చన్న :—అది చర్చకు వస్తే తీర్మానము పెట్టినవారమే మిగిలి పోతాము అని కాంగ్రెసు వారందరు ఏకమై ఎదిరించే దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని బలపరచలేదు. అది వారికి తెలియదా ? మరొకసారి ఎందుకు చెప్పించాలి ? ఈ ప్రశ్న అడిగినందువలన మరొకసారి చెప్పే అవకాశము కలిగి నందుకు సంతోషిస్తున్నాను. రాజీనామా పెట్టి సమైక్యత నిలబెట్టుకోవాలని జనవరి 18వ తేదీన చెప్పాను. ఇప్పుడు రాజీనామా పెట్టినా ప్రత్యేక తెలంగాణా 1972 కి వచ్చితీరుతుంది. ఎవ్వరూ ఆపలేరు అని నా విశ్వాసము. ఎవరో తన్ని తీసుకొనే పరిస్థితికి ఎందుకు అవకాశము ఇవ్వాలి. ఈ రోజున పెద్ద మనుష్యులుగా కాసువారి కుటుంబము వున్నది. వారి కుటుంబాలలో కాపురాలు కాలేదా ? బ్రహ్మానందరెడ్డిగారు, వెంగళరెడ్డిగారు కాపురాలు కాలేదా ? అంతమాత్రాన వారు శత్రువులా ? వారు ఒకరిని ఒకరు దోచు కోన్నారా ? గోవా రాష్ట్రముగా మనగలుగుతున్నది. 20 సంవత్సరాలు రక్త పాతాలు చేసి, పీడించి, చివరకు నాగాలాండుకు సబ్—స్టేటు స్టేటస్ ఇవ్వక తప్ప లేదు. ఇంత రక్తపాతము ఎందుకు జరగాలి ? ఆనాడే దానిని ఒప్పుకొంటే ఈ రక్తపాతము జరిగివుండేదా ? దూరదృష్టితో వ్యవహారము చేయాలి. విశాలభావముతో వ్యవహారము చేయాలి. ఈనాడు ఆంధ్రులగతి ఏమిటి ? ఎన్ని దుర్మార్గాలు జరిగినవి ? ఎన్ని అరాచకాలు జరిగినవి ? అందరికి రిలీఫ్ ఇచ్చామని చెప్పారు. In these cases Government have not sanctioned relief to the victims as well as to the families of deceased. ఎంతమందికి ఇచ్చారు అనేది ఒక స్టేటుమెంటు టేబుల్ పైన పెట్టమనండి. తెలుస్తుంది ఎవ్వరికి ఇచ్చినది. శ్రీరంగనీతులు చెబితే సరిపోతుందా ? నిజముగా అందరికి యిచ్చివున్నట్లయితే స్టేటుమెంటు టేబుల్ పైన పెట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుచున్నాను. ప్రధానమంత్రిని తీసుకొనివచ్చారు. అష్టసూత్ర ప్రణాళికను నడిపించారు. ఇది ఏమిటి ? మన రాష్ట్ర వ్యవహారములో జోక్యము చేసుకోడానికి ప్రధానమంత్రికి ఏమి అధికారము వుంది ? ఎక్కడ నుంచో జ్యూరిస్ట్ కమిటీయట, ఎక్కడనుంచో ఎక్స్‌పర్ట్ కమిటీయట. తెలంగాణా సర్‌ప్లసెస్ ఎంత అనేది ఆంధ్రప్రదేశ్ నిర్ణయిస్తుందా ? ఎవరో వచ్చి నిర్ణయిస్తారా ? ఇక్కడ ఆ లెక్కలు పెట్టాలి. దీనిది ఆ వాక్కు. ఆ ప్లాను అమలును చూడవలసినది మనము. అష్టసూత్ర ప్రోగ్రామ్ వల్ల ఏమి

జరిగినదో చెప్పగలరా? కంటెంప్ట్ ఆఫ్ వ్యవహారము నడిపారు. సుప్రీమ్‌కోర్టు ఉన్నత న్యాయస్థానము. 5 గురు జడ్జీలు ఈ రక్షణలు ఇల్లీగల్ అంటే ఈ రక్షణలకు రాజ్యాంగపు రక్షణలు ఇస్తామని ప్రధానమంత్రిగారంటే ప్రధాన మంత్రికి సుప్రీమ్‌కోర్టుపైన గౌరవము, విశ్వాసము వున్నదనుకోవాలా? ఇది ఎవరిని మోసగించడానికి అని అడుగుతున్నాను. కపటనాటకము జరిగినది. తప్పు ఎవరిది? రక్షణలను అమలుపెట్టకపోవడము తప్పు కాంగ్రెసుపార్టీదా? ఆంధ్రప్రజలదా? తెలంగాణా ప్రజలదా? కాంగ్రెసుపార్టీ గత 20 సంవత్సరాల నుంచి రాజ్యము ఏలుతున్నది. ఇక్కడ గత 13 సం లనుంచి వారి యిష్టము వచ్చినట్లు దుర్వినియోగము చేసినది. ఏదైన పెద్ద మొత్తము ఒక హెడ్ నుంచి ఇంకొక హెడ్‌కు మారినప్పుడు ప్రతిపక్షము అభ్యంతరము చెబుతున్న సంగతి తమకు తెలిసినదే. అధికారపక్షములో వున్న ఆంధ్ర, తెలంగాణా మంత్రులు లాలూచీపడి చేసిన దుర్మార్గాలకు ఆంధ్రజాతిపైన అఘాయిత్యాలకు దారి తీసినది. అది సహించడానికి వీలులేదు. గౌరవముగా విడిపోదాము. విడిపోయినందువలన క్షేమము వున్నది. భవిష్యత్తు వుంది. ఈ 13 సంవత్సరాలకాలములోను కిల్లీకొట్టువాడు, షోడాషాపువాడు అక్కడ తమ ఆస్తులను అమ్ముకొనివచ్చి ఇక్కడ పెట్టుబడిపెట్టుకొని వుంటున్నారు. ఆంధ్రదేశములో ఎక్కడైనా డెవలప్‌మెంటు వున్నదా? శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పబ్లిక్ సెక్టార్ లో గాని, ప్రైవేటు సెక్టారులోగాని జరిగిన డెవలప్‌మెంటు చూపించండి. ఆంధ్రజాతి ఎంతో నష్టపోయినది. వారికి వున్న మమకారముతో అంతా హైదరాబాదు వచ్చారు. ఇక్కడ ఇళ్లు కట్టుకొని హైదరాబాదు అభివృద్ధికి కారకులైనారు, కాని దోచుకోడానికి ఆంధ్రులు కారకులైనారనే ప్రచారమునకు ఆస్కారము ఇచ్చినది బ్రహ్మానందరెడ్డిగారు ఆడుతున్న కుటిల రాజనీతివల్లనే తప్ప మరొకటికాదని మనవిచేస్తున్నాను. రాజీనామా ఇస్తున్నానని నాటకము ఎందుకు ఆడారు? సిగ్గు వుండవద్దా? ప్రజలు ఏమి అనుకొంటారో అని వుండవద్దా? పదవ అధికారాలు వస్తూ వుంటాయి, పోతూ వుంటాయి. రాజీనామా యిస్తున్నట్లు చెప్పి మరల పార్టీలో కేన్‌వాస్ చేసుకొని రీ యెలక్టు అయినారు. అక్కడ ఇందిరాగాంధి-నిజలింగప్ప గారి నాటకము. అలాగే ఇక్కడ వీరు నాటకము ఆడారు. 4 కోట్ల తెలుగు ప్రజల ప్రాణాలతో, మానాలతో ఎందుకు చెలగాటం ఆటశారు? అందువల్ల న్యాయము కాదు. వెంటనే రాజీనామా ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. స్నేహముగా విడిపోవడానికి కార్యక్రమము ఏర్పాటుచేసుకొనడము మంచిదని మనవిచేస్తున్నాను.

The House then adjourned till Half-past-Eight of the clock on Thursday, the 21st August, 1969.